ENTERED

57410
to
57411

Entered

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

జూన్ 20, 2010



కృత్రిమ అందాలు ఆనందాలు

హ్యాపీ బర్త్‌డే

(2010 జూన్ 20 నుంచి 2010 జూన్ 26 వరకు)

కె. మనస్విని
2సం॥, జూన్-23
పల్లవి-మోహన్
పెద్దతుంబళం-కర్నూలు

పి. శిరీష
2సం॥, జూన్-2008
రాజ్యలక్ష్మి-ప్రతాప్
ఏలూరు-ప॥గో

రాహుల్- సుభాషిణి
3సం॥, జూన్-23
శ్రీదేవి-గిప్సన్
గోనెగండ్ల-కర్నూలు

ఎన్. రాజేశ్వరి
2సం॥, జూన్-21
రజని-మురళి
గజ్వేల్-మెదక్

శ్రావిక
1సం॥, జూన్-2009
గీత-రవి
యాచారం-రంగారెడ్డి

కె. భావన
7సం॥, జూన్-2003
సువర్ణ-నర్సింహ
మోత్కుర్-నల్లగొండ

జి. శివకుమార్‌గౌడ్
2సం॥, జూన్-2008
రాణి-భాస్కర్‌గౌడ్
అప్పాయిపల్లి-మ॥నగర్

ఇ. శ్రీరామ్ పవన్‌సాయి
7సం॥, జూన్-2003
శ్యామలాజ్యోతి-శ్రీనివాసరావు
శివపురం-ప॥గో

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email-
venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

గ్యాంగ్‌లీడర్

అప్పిచ్చువాడు, వైద్యుడు
నెప్పుడు నెడతెగక పారు నేరును, ద్విజుడున్,
జొప్పడిన యూరనుండుము
చొప్పడకున్నట్టి యూరు సొరకుము...

అని చెప్తుంది సుమతీ శతకం. అవును మరి. జనపథానికి ఓ వైద్యుడు కావాలి. పేరుకు మాత్రమే వైద్యుడైతే సరిపోదు. అతడు తగిన శిక్షణ పొందిన వాడయి వుండాలి. కాని మన ఖర్మ అందుకు భిన్నంగా వుంది. విద్య ప్రయివేటీకరణ వైద్యరంగాన్నీ వదల్లేదు. ఇక్కడ కూడా గ్యాంగ్‌లీడర్లూ, మురామేస్త్రీలూ బయల్దేరారు.

ఈ మధ్య గంగాధర్ అనే గ్యాంగ్‌లీడర్ ఉదంతం పత్రికలకెక్కింది. కాకపోతే ఇతగాడు బొత్తిగా చదువుసంధ్యలు లేని మురా మేస్త్రి కాదు. ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రస్తుతం పిజి చదువుతున్నాడు. 'సమాజ సేవ' చేయాలన్న యావ ఈ కుర్రాడికి కూసింత ఎక్కువ. వైద్య విద్య చదువుకునే వారు, ప్రైవేటు వైద్య కళాశాలల నిర్వాహకులు కష్టాల్లో వుంటే గ్యాంగ్‌లీడర్ గంగాధర్ అస్సలు తట్టుకోలేడు. బొత్తిగా జాలి గుండె కావడంతో విలవిలలాడిపోతాడు. ప్రయివేట్ కాలేజీలలో తనిఖీలు జరిగినప్పుడు అవసరమైన వైద్య నిపుణులను సరఫరా చేయడంలో ఇతగాడు దిట్ట. అయితే వీరికి రోజుకు 'ఇంత' అని ఇచ్చేసే యాజమాన్యం దగ్గర తన 'కమిషన్' తను తీసుకుంటాడు. ఎలా సాధిస్తాడో ఏమోగానీ ఎంబీబీఎస్ విద్యార్థులకు పరీక్షా పత్రాలు కూడా అందిస్తాడట. ఇంక పీజీలో సీట్ కావాలన్నా, కోరుకున్న ర్యాంక్ వచ్చేలా చేయాలన్నా ...గ్యాంగ్ లీడర్‌ను ప్రార్థిస్తే చాలు. పనయ్యాక అడిగినంత ప్రసాదాన్ని లకారాల్లో ఇవ్వాలట.

సరిగ్గా ఆరేళ్ల కిందట బాక్సాఫీస్ బద్దలు కొట్టిన 'శంకర్‌దాదా ఎంబిబిఎస్' చిత్రం మీకు గుర్తుండే వుంటుంది! దీని మాతృక 'మున్నాభాయ్ ఎంబిబిఎస్'. పాపం అందులో హీరోది కూడా జాలిగుండె. 'సేవా దృక్పథం' పాళ్లు ఎక్కువ. దందాలు తీర్చడం, బలవంతంగా దోచుకోవడం అతని నిత్యకృత్యాలు. అనుకోని పరిస్థితుల్లో అతగాడు డాక్టరు కావాల్సి వస్తుంది. అందుకోసం ఎంబీబీఎస్ సీటు కూడా సంపాదిస్తాడు. అప్పట్లో అదంతా చూసి ఇదెలా సాధ్యం? అనుకున్నా...ఇవాళ కళ్లముందు గ్యాంగ్‌లీడర్ గంగాధర్ లీలలు చూశాక నిజమే సుమీ అనిపించక మానదు. విద్యను ప్రయివేటీకరిస్తే ఈ విధంగా ముందుకు పోతామని అప్పుడే ఊహించిన ఆ చిత్ర మాతృక దర్శక నిర్మాతలు రాజ్‌కుమార్ హిరాణి, విధు వినోద్ చోప్రాకు జేజేలు పలకాల్సిందే.

★

ఈ సంచికలో....

టపా	...	2
నవ్వుల్ పువ్వుల్	...	3
కవిత్వమ్	...	6
రుచి	...	7
తెలుసుకుందామా	...	8
క్రైమ్‌కథ	...	11
విజ్ఞాన వీచిక	...	12
చిన్నకథ	...	13
అట్టమీది కథ	...	14
కొత్తపుస్తకాలు	...	17
కథ	...	18
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

'కమ్యూనిస్టు ప్రణాళి'కే కవితను నడిపింది!

వికాసం ... 10

సారీ చెప్పేయ్...

చూద్దామా ... 20

చరిత్రకు సాక్షి హోమిచిన్ సిటీ



అగ్నిపర్వతాల గురించి తెలుసుకున్నాం

కవర్ స్టోరీ 'అగ్నినేత్రం అల్లకల్లోలం' విజ్ఞానదాయకంగా వుంది. అగ్నిపర్వతాల గురించి, లావాల గురించి అనేక విషయాలు తెలియజేసినందుకు ధన్యవాదాలు. ఇటీవల ఐస్లాండ్‌లోనూ, గ్వాటెమాలోనూ భయానక వాతావరణం సృష్టించిన అగ్నిపర్వతాలు చర్చనీయాంశమయ్యాయి. 'భౌతికశాస్త్రం నుండి భౌతిక వాదం వైపు' ద్వారా సాంబిరెడ్డి గారు స్ఫూర్తిలో తెలియజేసిన అంశాలు మమ్మల్ని చైతన్యపరిచాయి.

టి. శ్రీరామ్మూర్తి,
గాజువాక, విశాఖ.

ఆలోచింపచేసిన 'శారద'

జూన్ 6 సంచికలో ప్రతి అంశం పరమానంద భరితం. ప్రజాశక్తి ఆదివారం అనుబంధం మొత్తం సంతోషమయం. విజ్ఞానాత్మకం. ముఖ్యంగా ఈవారం నవ్వుల్ పువ్వుల్ విరబూసిన అందచందాల దివ్వెలు అని మా అభిప్రాయం. కవిత్వంలో ఈ వారం ప్రచురితమైన బొమ్మలాట, అమ్మో దవాఖానా! ప్రస్తుత పరిస్థితికి అద్దం పట్టేట్టుగా వున్నాయి. సువాసనల సాంబ్రాణి చరిత్ర, విశేషాల గురించి ఎన్నో ఆసక్తికర విషయాలు తెలిపినందుకు మరీ మరీ ధన్యవాదాలు. ఈ వారం రుచిలో కారంపొడుల గురించి ఇవ్వడం బాగుంది. భీమాళి అనే ఊరు మామిడితాండ్ర రుచికి పెట్టింది పేరు. ఈవారం కథ శారద ఆలోచింపచేసేదిగా వుంది. లిఖిత పత్రిక, శ్రీకాళహస్తి వ్యాసాలు చదవాలనిపించేలా వున్నాయి.

టి.వి.డి.ఎన్ సీతారామారావు,
విజయవాడ.

సుడోకు ఇవ్వొచ్చుగా!

ఎలాగైతేనేం. మనం కూడా మాటల కోట ఇవ్వడం బాగుంది. అందులో ఇంకా సుడోకు కూడా ఇస్తే బాగుంటుంది. అట్టమీది కథ 'అగ్నినేత్రం.. ...అల్లకల్లోలం', శారద కథ బాగున్నాయి. సీరియల్ ఆసక్తిగా సాగుతోంది. 'మనలో మాట' లో చెప్పినట్లు నిజంగా కొంతమంది పిల్లలకు ఈ శెలవులు శెలవుల్లా కాక యమ బిజీగా ఆ కోర్సులు, ఈకోర్సులు అంటూ ఊపిరాడకుండా గడిచిపోయాయి. వీటికన్నా స్కూళ్లు వున్న రోజులే నయమేమో అని పిల్లలకు అనిపించడంలో తప్పేమీ లేదేమో! అమీన సమీక్ష బాగుంది.

కె. వాసుదేవరావు, వనపర్తి.

లిఖిత పత్రికానుభవం

సాంబ్రాణి అంటే ఇప్పటి పిల్లలకు తెలియక పోవచ్చు కానీ కొన్ని సంవత్సరాల క్రితం సాంబ్రాణి లేని ఇల్లు వుండేది కాదు. చిన్న పిల్లలు ఉన్న ఇంట్లో తప్పకుండా ఈ సాంబ్రాణిని వేస్తారు. ఇల్లంతా మంచి వాసనతో నిండిపోయేది. లిఖిత పత్రికలలో వాసిరెడ్డి సత్యనారాయణ గారి స్వానుభవాలని అందరితో పంచుకోవడం బాగుంది. మాటల కోట, సీరియల్ బాగున్నాయి.

పి. సంపత్ కుమార్, చీరాల.

గమ్మత్తైన రీల్ బొమ్మలు

జూన్ 6వ తేదీ స్నేహ సంచిక అట్టమీదికథగా 'అగ్నినేత్రం... అల్లకల్లోలం...' ఆలోచనాత్మకంగా ఉంది. 'బాలనేస్తాలు'లో ఏనుగమ్మ ఏనుగంటూ ఏనుగుల గురించి ముఖ్య సంగతులను ఉదహరించడం చాలా బాగుంది. 'రీల్ బొమ్మలు' మినీ స్కెచ్ ఆలోచన... గమ్మత్తుగా వుంది. 'నవ్వుల్ పువ్వుల్' ఆహ్లాదకరంగా చెణుకులను అందిస్తున్నాయి. 'సువాసనల సాంబ్రాణి' విశేషాలతో పాటు, ఉపయోగించుకునే సమయంలో గైకొనాల్సిన జాగ్రత్తలనూ ప్రస్తుతించడం గమనార్హం. 'భీమాళి' మామిడితాండ్ర గురించి కూలంకషంగా మాకందించిన గుడివాడ పైడిరాజుగారికి మా ధన్యవాదాలు. 'చూద్దామా' ద్వారా.. శ్రీకాళహస్తి ఆలయశోభ తిలకించగలిగాం.... తెలుసుకోగలిగాం. జూజా మాయాజాలాన్ని, దవాఖానా ప్రత్యక్ష నరకాన్ని 'కవిత'ల ద్వారా ఈవారం అందుకుని వాస్త వ పరిస్థితులను గమనంలోకి తెచ్చుకోగలిగాం. వియత్నాం గెరిల్లా చాలా ఆసక్తికరంగా కొనసాగుతోంది. 'మనలో మాట' ఈ విద్య కొనే రోజులలో సెలవుల కన్నా పాఠశాల పనిదినాలే మేలనిపించే దుస్థితి నెలకొనడం శోచనీయం. పిల్లలే దైవ రూపాలైతే.. వేరే కోవెలెందుకు?

నేమాన సుభాష్‌చంద్రబోస్,
శ్రీకాకుళం.

పూరిస్తాం..పేరేస్తారా!

సువాసనల సాంబ్రాణి కథ బాగుంది. భీమాళి తాండ్ర పాకం మా నెల్లూరికి కూడా రావాలి. అగ్ని పర్వతాల కథనం చాలా బాగుంది. శ్రీకాళహస్తి ప్రాశస్త్యం పెరిగింది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఈక్షేత్రం దేశంలోనే పెద్దదిగా వెలుగొందిన ఈ దేవాలయానికి నేడు ఈ స్థితి రావడం విచారించాల్సిందే. అక్కడి శిల్పశైలికి తప్పక భక్తులు దర్శించాల్సిందే. మాటలకోట బాగుంది. పూర్తిచేసి పంపినవారి పేర్లను కూడా ప్రకటిస్తే బాగుంటుంది.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

సాంబ్రాణిని గుర్తుచేసింది

జూన్ మొదటివారంలో వచ్చిన స్నేహలో వచ్చిన అట్టమీది కథ అగ్నిపర్వతాల గురించి వివరంగా చెప్పారు. వాటి వల్ల లాభాలు కూడా వున్నాయా అనిపించింది. కానీ ఆ లాభాలు రావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో. సాంబ్రాణి వల్ల జరిగే ఉపయోగాల గురించి కొద్ది మాత్రంగా తెలుసు. కానీ దాన్ని ఉపయోగించడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా చక్కగా తెలియజేశారు.

పి. సుబ్బారావు, తార్నాక.

తాండ్ర రుచి చూయించారు

ఈవారం స్నేహలోని శారద అనువాద కథ బాగుంది. లిఖిత పత్రికల గురించి ఒక వ్యాసం చదివి దాని ద్వారా మరొకరు లిఖిత పత్రికలతో ఉన్న తమ సొంత అనుభవాలను, అనుబంధాలను పంచుకోవడం, దాన్ని ప్రచురించడం, శ్రీకాళహస్తి సంఘటన జరిగిన వెంటనే దానిమీద ఒక వ్యాసం రావడం బాగుంది. మామిడి తాండ్ర గురించి చక్కగా వివరించారు. అగ్నిపర్వతాల గురించి కవర్‌స్టోరీ ద్వారా చక్కగా తెలియజేశారు. మాటలకోట బావుంటోంది.

ఎన్.విశాలాక్షి, విజయవాడ.

★

నవ్వుల్ - పువ్వుల్

కుక్క కరుస్తుందా?

(సుబ్బారావు పక్కన ఒక కుక్క వుంటుంది)
మధు: ఏవండీ! మీ కుక్క కరుస్తుందా?
సుబ్బారావు: కరవదండీ.
(మధు కుక్కను ముద్దు చేయబోతే అతని చేతి మీద కరుస్తుంది)
మధు: ఏవండీ... ఇందాక కరవదన్నారు. మరి కరిచిందే!
సుబ్బారావు: అది మా కుక్క కాదు.

తెల్ల వెంట్రుకలు

కూతురు: అమ్మా! నీ వెంట్రుకల్లో సగం తెల్లగా వున్నాయేంటి?
తల్లి: అదా... నువ్వు నా మాట వినకుండా ఏడ్చినప్పుడు, నాకు కోపం తెప్పించినప్పుడు ఒక్కో వెంట్రుక తెల్లబడిపోయిందమ్మా.
కూతురు: అవునా! మరి అమ్మమ్మ జుట్టు అంత తెల్లగా వున్నాయంటే... కారణం నువ్వేనా!

వారం తర్వాత

(ఓ పిల్లవాడు పొలం వెళతాడు)
పిల్లవాడు: చిటారుకొమ్మనుండే ఆ జాంపండు ఎంత?
రైతు: రూపాయి
పిల్లవాడు: కింద కొమ్మనుండే ఆ పచ్చి జామకాయ ఎంత?
రైతు: పావలా.
(పిల్లవాడు గబాల్న రైతు చేతులో పావలా వుంచి వెళ్లబోతాడు)
రైతు: ఏంటి కాయ తీసుకెళ్లట్లేదు.
పిల్లవాడు: నేను వారం తర్వాత వచ్చి తీసుకుంటాలే. అప్పటికి పండుద్దికదా.

పాపాయిలా

(ఇద్దరు వృద్ధులు మాట్లాడుకుంటారు)
మొదటి వ్యక్తి: ఏరా! ఇప్పుడు నాకు సరిగ్గా 83 ఏళ్లు. ప్రతి అవయవంలోనూ ఏదో ఒక సమస్య. అన్నీ నొప్పులే. నీకెలా వుందేంటి?
రెండవ వ్యక్తి: నేను ఇప్పుడే పుట్టిన పాయిలా వున్నాను. పళ్లు లేవు. కాళు లేవు. వెంట్రుకలు లేవు. పైగా ఇప్పుడే ప్యాంటు తడుపుకున్నట్టున్నాను.

వినపడలా

(సునీల్ వాళ్ల నాన్న ఆఫీసుకు ఫోన్ చేస్తాడు)
సునీల్: మాధవరావుగారికి ఇస్తారండీ!
(రిసెప్షనిస్టు శంకర్ ఫోన్ మాధవరావుకి కలుపుతాడు)
సునీల్: నాన్నా... నాకు 2 వేల రూపాయలు కావాలి.
మాధవరావు: హలో...ఏంటీ...వినిపించట్లా.
సునీల్: నాన్నా...వినిపిస్తోందా? నాకు అర్జంటుగా రెండు వేల రూపాయలు కావాలి.
పంపు.
మాధవరావు:
ఏంట్రా...వినిపించట్లా...

శంకర్ ఆ ఫోన్ కట్ చేసి మాధవరావుతో...
సార్! మీ అబ్బాయికి 2 వేల రూపాయలు కావాలంట. నాకు చక్కగా వినపడింది.
మాధవరావు: అయితే నువ్వే ఆ డబ్బు పంపించేయ్.

30 రోజులు

శశాంక్: ఏంట్రా సతీష్ చాలా దిగులుగా వున్నావు?
సతీష్: ఆ... మా ఆవిడతో చిన్న గొడవరా
శశాంక్: ఏం జరిగిందేంటి?
సతీష్: తనకు నాకు గొడవైంది. 30 రోజులు మాట్లాడనంది.
శశాంక్: మంచిదేగా.
సతీష్: కాకపోతే ఇవాళ్టితో ఆ గడువు పూర్తవుతుంది. అదే నా దిగులు.

వంద రూపాయలు

(ఒసారి ఓ శాస్త్రవేత్త, ఒక రైతు కలిసి రైల్లో ప్రయాణం చేస్తుంటారు)
శాస్త్రవేత్త: మనిద్దరం ఒక గేమ్ ఆడదాం. అందులో నువ్వడిగిన ప్రశ్నకు నేను సరైన సమాధానం ఇవ్వలేకపోతే నేను నీకు వంద రూపాయలిస్తా. అదే నేనడిగిన ప్రశ్నకు నువ్వు సరైన సమాధానం ఇవ్వలేకపోతే నువ్వు పది రూపాయలివ్వాలి. సరేనా. ముందు నువ్వే అడుగు.
రైతు: మూడు కాళ్ల జీవి ఏది?

శాస్త్రవేత్త: **(ఎంత ఆలోచించినా తెలీదు. చివరికి రైలు దిగేప్పుడు)** ఇదిగో నేను చెప్పలేనుగానీ వంద రూపాయలు తీసుకో.
(రైతు అందులోంచి పది రూపాయలు తీసి శాస్త్రవేత్తకిస్తాడు)
శాస్త్రవేత్త: ఎందుకివి?
రైతు: ఎందుకంటే ఆ ప్రశ్నకు జవాబు నాకూ తెలీదు కాబట్టి.



కె. శివారెడ్డి,
కేంద్ర సాహిత్య అకాడమీ
అవార్డు గ్రహీత

నా కవితను నడిపించింది 'కమ్యూనిస్టు ప్రణాళిక'కే!

నాకు స్ఫూర్తి నిచ్చిన పుస్తకం అంటే దేశ విదేశాలకు చెందిన ఏ కవితా సంపుటినో చెబుతానని చాలా మంది అనుకుంటారు. కాని నా కవిత్వానికి కరదీపిక 'కమ్యూనిస్టు ప్రణాళిక'. నాకు నచ్చిన, కవిగా నన్ను ముందుకు నడిపిన అతి గొప్ప 'కవితా సంపుటం' మార్క్స్, ఎంగెల్సుల 'కమ్యూనిస్టు ప్రణాళిక'. అది లేకపోతే శివారెడ్డి లేడు. అతని కవిత్వం లేదు.ఆ కవిత్వానికి వూపిరిలూదిన సామాజిక అవగాహనా స్పష్టత లేదు. ఎన్ని పస్తకాలు చదివినా అందులో వున్నంత శక్తివంతమైన కవితా ధోరణి, భాషా పటిమ, భావనా బలం నాకెక్కడా కనిపించలేదు. అది చదవక ముందు మనిషిని వేరు, చదివిన తర్వాత వేరు. అందుకే చర్చలలో గాని ఇంటర్వ్యూలలో గాని ప్రేరణ నిచ్చిన పుస్తకం చెప్పమంటే ముందు దీని గురించే చెబుతాను. అవతలి వారు ఆశ్చర్య పోవడమూ జరుగుతుంటుంది. కాని వాస్తవం వాస్తవమే.

కవిత్వం విషయంలో నాది విచిత్రమైన అనుభవం. సాధారణంగా తొలి దశలో ఎవరైనా ఇతర కవుల ప్రభావానికి గురై కవిత్వం రాస్తుంటారు. నా విషయంలో జీవన నేపథ్యమే కవిగా మార్చింది. తెనాలి దగ్గర కారుమూరివారి పాలెం మా వూరు. అయిదేళ్లప్పుడే అమ్మ చనిపోయింది. ఆమెను బాగు చేయించడానికి మా నాన్న చాలా అప్పులు కూడా చేశాడు. చాలా కుటుంబాల లాగే మాకూ కనిపించని అప్పు వారసత్వంగా వచ్చింది. అమ్మ లేదని మా నాన్న మమ్మల్ను గారాం చేయకుండా అన్ని పనులూ చేయించాడు. తల్లి లేనిలోటు అలా నాకు తెలిసింది. దారిద్ర్యం కారణంగా చిన్నతనానే ఒక విధమైన తిరుగుబాటు మనస్తత్వం వంటపట్టింది. అదే నా కవిత్వానికి పునాది అయింది. అన్ని పనులు చేయడం వల్ల ఆ జీవితానుభవం నా కవిత్వానికి తొలి పునాది అయింది. మా దు:ఖాన్ని వెల్లడించడానికి కవిత్వం నాకు తోడైంది.

అలా నేను ఏడవ తరగతిలో పద్యాలు రాయడం మొదలెట్టాను. జాస్తి శ్రీరాములు గారని మా మాష్టారు చందస్సు నేర్పించాడు. ఏదో ఒకటి రాస్తుండేవాణ్ని. దాదాపు అవన్నీ అమ్మ గురించే! తెనాలిలో బిఎ సెకండ్ ఇయర్‌లో కొండూరి వీర రాఘవాచార్యులు నా సాహిత్య పరిజ్ఞానం పెరగడానికి సహాయపడ్డారు. సోదరుడు వెంకట రామిరెడ్డి దగ్గర మంచి గ్రంథాలయం వుండటంతో నవలలు కథలు కవిత్వాలు చదివే అవకాశం లభించింది. శరత్, ఠాగూరు, ప్రేమ్‌చంద్ తదితరుల రచనల పరిచయం కలిగింది. మా రూమ్ దగ్గర బయలుదేరితే ఎలా రాయాలా అని మననం చేసుకుంటూ వుండేవాణ్ని. అలా సాధన చేశాను. అలా క్రమంగా పద్య దశ దాటి వచనంలోకి వచ్చాను. ఏవో కవితలు రాస్తుండేవాణ్ని. ప్రగతి శీల భావాలను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న దశ అది. ఆ దశలోనే 1966లో హైదరాబాదు వచ్చాను.అప్పటికి అది విభిన్న ప్రకంపనాల కేంద్రంగా వుంది. దిగంబర కవిత్వం మూడో సంపుటం వెలువడింది. నేను కావాలనే హైదరాబాదు వచ్చాను.ఆ సాహిత్య వాతావరణం నా అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆశించాను. ఆ లక్ష్యం సిద్ధించింది కూడా. అయితే ఆ సాధనకూ సాక్షాత్కారానికి బాట వేసిన పుస్తకం మాత్రం 'కమ్యూనిస్టు ప్రణాళిక'.

అప్పుడే దిగంబర కవిత్వ దశ ముగిసి విరసం ఏర్పడింది. నేను విరసంతో పెరిగిన వాణ్నే గాని దానిలో సభ్యుణ్ని కాదు. సహేతుక దూరం పాటిస్తూనే వచ్చాను. దేశంలో రకరకాల కమ్యూనిస్టు సిద్ధాంతాలు, విబేధాలు ఎవరు ఏమిటి తెలిసేది కాదు. నాకు తెలిసిన వారిలో ఎవరూ ఒక పట్టాన చెప్పరు. తేలిగ్గా దేశంలో విప్లవం వచ్చేస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. కాని సరైన మార్గం ఏమిటి, ఎలా రాయాలి సమాజాన్ని ఎలా చూస్తే కవితా మార్గం సుగమము, నిశితమూ అవుతుందని నాకు బోధపడేది కాదు. పల్లెటూరి నుంచి వచ్చిన వాణ్ని గనక పరిమితులుంటాయి. అందరితో స్నేహంగా వుంటున్నా కవితా మార్గదర్శకులనదగిన వారెవరూ దొరకలేదు. కవిత్వ చర్చ కోసం వెళితే ఏదేదో మాట్లాడి పంపించేవాళ్లు. వున్న మాట చెప్పాలంటే తమ దగ్గర వున్న పుస్తకాలు చూస్తానన్నా చేతికిచ్చేవారు కాదు. అసలు అట్టకనిపించకుండా పైన మరో అట్ట వేసి భద్రంగా దాచుకునే వారు. సరే రాజకీయంగానూ దేశంలో సైద్ధాంతిక సంఘర్షణ జరుగుతూనే వుంది. ఇలాంటి పరిస్థితిలో

నాకు జీవితం గురించి సమాజ అవగాహన నేర్పిన తొలి గురువులు మా మాలకొండయ్య, మంగలి రాఘవులు, మాల కొండమ్మ, చాకలి ముసలయ్య అని చెబుతాను. ఆ శ్రమైక జీవన సౌందర్యానికి సైద్ధాంతిక భాష్యం ప్రణాళికలో దొరికింది. ఆ ప్రభావంతో మరింతగా ప్రామాణిక రచయితలను చదవడం, కొత్తగా వచ్చే విదేశీ సాహిత్యాన్ని అధ్యయనం చేయడం కొనసాగించాను. మనం విదేశీ సాహిత్యం చదవకపోతే కొత్త టెక్నిక్స్ తెలియవు. ఒక విధంగా అది మనను మనం రీఛార్జి చేసుకోవడానికి దోహదకారి అవుతుంది. దాన్ని మన నిర్దిష్ట పరిస్థితులకు ఎలా అన్వయించుకోవాలన్నది 'కమ్యూనిస్టు ప్రణాళిక' చెబుతుంది.



నాకు అర్థమైందేమంటే నా బాధలు నేను పడాలని, నా బాటలు నేను వేసుకోవాలని. నేనే మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాలు చదువుదామని నిర్ణయించుకున్నాను. ఒక రోజు విశాలాంధ్ర బుక్ స్టాలుకు వెళ్లి మార్క్సిస్టు గ్రంథాలు తీసుకున్నాను. చాలా తీసుకుని చదివాను గాని వాటిలో అన్నింటికన్నా నాపై ప్రగాఢ ముద్ర వేసింది ప్రణాళికే. ఒక్కసారిగా అది నన్ను కుదిపేసింది. అందులో వున్న ప్రతి వాక్యం కవితామయంగానూ కనువిప్పుగానూ అనిపించింది. నన్ను వేధించే అనేక సమస్యలకు, సందేహాలకు సమాధానం లభించింది. తర్వాత కాలంలో నా కవితా సృజన మారడానికి పునాది పడింది. దాన్ని చదవగానే నాకు ఏదో అమేయమైన శక్తి వచ్చినట్టయింది. నేను అన్వేషిస్తున్న అనర్ఘ రత్నమేదో దొరికినట్టయింది.

'కమ్యూనిస్టు ప్రణాళిక'లో గొప్పతనం ఏమంటే అది వున్న సమాజ పరిస్థితులను అత్యంత నిశితంగా విమర్శించింది. ప్రపంచ కార్మికులారా ఏకం కండు అన్న నినాదంలోనే పీడిత ప్రజల ఐక్యతా శంఖారావం వినిపిస్తుంది. అక్కడి నుంచి మొదలు పెడితే అందులో ప్రధానంగా సమాజ చరిత్రను ఎలా చూడాలన్న శాస్త్రీయ అవగాహన లభిస్తుంది. ఆ పైన వర్గదృష్టి. సమాజంలో దోచుకునేవారు దోచుకోబడేవారి మధ్య నిరంతర ఘర్షణను చెప్పి దాన్ని అంతమొందించాలని పిలుపునిస్తుంది. జీవితంలో ఏ రంగంలో వున్న వారికైనా అన్వయించే నిత్య సత్యాలు అందులో వున్నాయి. నిప్పు రవ్వలూ వున్నాయి.

'కమ్యూనిస్టు ప్రణాళిక'లోని విషయాలను ఏ దేశానికైనా ఏ కాలానికైనా అన్వయించుకోవచ్చు. ఏ రంగంలో వున్నా ఆ వెలుగులో కృషి చేయొచ్చు. మొదట సాధారణ సూత్రాలను చెప్పిన తర్వాత అప్పుడున్న పరిస్థితులలో మిత్రులనూ శత్రువులనూ ఎలా గుర్తించాలో కూడా ప్రణాళిక చెబుతుంది. రాజకీయ పార్టీల పట్ల వివిధ తరగతుల ప్రజల పట్ల ఎలా వ్యవహరించాలో ఎలా కలుపుకొని రావాలో ఎరుకపరుస్తుంది. మొదటి భాగంలో వలె వీటిని శాశ్వత సార్వజనిక సత్యాలుగా చూడనవసరం లేదని, ఎప్పటి పరిస్థితులను అప్పుడు అధ్యయనం చేసి నిర్దిష్టంగా మార్చుకోవచ్చని చెప్పింది. అందుకే అదొక పిడివాదం కాదు, జడ వాదం కాదు. కార్యాచరణకు మార్గదర్శి అని అర్థమైంది. అవన్నీ చదివాక నాలో అస్పష్టత దూదిపింజలా ఎగిరిపోయింది. నాకు తెలిసిన, నేను కలిసిన ఎందరో చెప్పలేని సంగతులు, సత్యాలు కమ్యూనిస్టు పితామహుల మూల గ్రంథం నుంచే నేను నేరుగా తెలుసుకోవడం ఒక గొప్ప అనుభవంగా మిగుల్చుకున్నాను. అప్పటి నుంచి ఎప్పుడు నా గురించి చెప్పినా ఈ మాట తప్పక చెబుతుంటాను.

కమ్యూనిస్టు ప్రణాళిక చదివిన తర్వాత శత్రువర్గాలు కమ్యూనిస్టులపై ఎలాంటి దుష్ప్రచారాలు చేస్తారో రాజ్యానికి సంబంధించిన వివిధ శక్తులు ఎలాంటి పాత్ర పోషిస్తాయో తేటతెల్లమైంది. కమ్యూనిస్టులు కుటుంబాలను ధ్వంసం చేస్తారని, స్త్రీలను జాతీయం చేస్తారని అప్పటికే నీచ ప్రచారాలు సాగినట్టు ప్రణాళిక చెప్పింది. ఆ విధంగా శత్రు ప్రచారాల నిజరూపం తేటతెల్లమైంది. నా కవిత్వం ఎవరి కోసం ఎలా రాయాలో బోధపడింది. తర్వాత మార్క్సిస్టు సాహిత్యం ఇంకా ఎక్కువగా చదువుతూ రాజకీయాలు తెలుసుకుంటూ కవితా యాత్ర సాగించాను. 1975లో ఎమర్జన్సీ రోజులలో అసుపత్రి గీతం, చర్య అనే కవితా సంపుటలు వచ్చాయి. అప్పట్లో అది వెలువడటమే పెద్ద విశేషమైంది. అప్పటికింకా జైళ్లలో వున్న భూమయ్య కిష్టాగౌడ్‌లకు అంకితం చేశాను. తర్వాత వారిని వురి తీశారు.

సాహిత్యం ఎప్పుడైనా తటస్థులను సానుభూతిపరులుగా చేయాలి. సానుభూతి చూపే వాణ్ని సభ్యుడుగా పెంచాలి. ఇలా చేయాల్సిన క్రమంలో మనం ఎక్కడో దెబ్బతిన్నాం. ఒక జడత్వానికి రిజిడిటీకి గురయ్యామని అనిపించింది. దాన్ని అధిగమించాలంటే మార్గం సమిష్టిగా సృజనను చర్చించడమే. అందుకే హైదరాబాద్ ద్వారకా హోటల్‌లో నెలవారి సమావేశాల పద్ధతి ప్రవేశపెట్టాము. నేను హైదరాబాదు వచ్చిన కొత్తలో కవితాన్వేషణ దశలో ఏదైతే సమస్య నెదుర్కొన్నానో అది నా తర్వాతి వారికి లేకుండా ఎంతో కొంత సహాయం చేయాలని అనుకున్నాను. ఆ క్రమంలో కొందరు యువ కవులు నవ కవులు తయారయ్యారు కూడా. ఇది నిరంతరం కొనసాగవలసిన ప్రక్రియ. నేను ఈ అవసరాన్ని గుర్తించడానికి కారణం ప్రణాళికే. ముందే చెప్పినట్టు ప్రణాళిక ఎవరు ఏ రంగంలో ఎలా పనిచేయాలో ఏ పని చేయాలో చెప్పింది. సాహిత్యం ఒక విశాల పాత్ర నిర్వహించాలని దాన్ని బట్టి నేను అర్థం చేసుకున్నాను.

నాకు జీవితం గురించి సమాజ అవగాహన నేర్పిన తొలి గురువులు మా మాలకొండయ్య, మంగలి రాఘవులు, మాల కొండమ్మ, చాకలి ముసలయ్య అని చెబుతాను. ఆ శ్రమైక జీవన సౌందర్యానికి సైద్ధాంతిక భాష్యం ప్రణాళికలో దొరికింది. ఆ ప్రభావంతో మరింతగా ప్రామాణిక రచయితలను చదవడం, కొత్తగా వచ్చే విదేశీ సాహిత్యాన్ని అధ్యయనం చేయడం కొనసాగించాను. మనం విదేశీ సాహిత్యం చదవకపోతే కొత్త టెక్నిక్స్ తెలియవు. ఒక విధంగా అది మనను మనం రీఛార్జి చేసుకోవడానికి దోహదకారి అవుతుంది. దాన్ని మన నిర్దిష్ట పరిస్థితులకు ఎలా అన్వయించుకోవాలన్నది 'కమ్యూనిస్టు ప్రణాళిక' చెబుతుంది. ఎందుకంటే అది నిత్యనూతనమైంది. ఎవరు ఎక్కడ ఎప్పుడు చదివినా నూతన చైతన్యం ఇచ్చే శక్తి ఇంధనం అది. సైద్ధాంతిక ఆయుధం అది. నేను ఇప్పటి వరకు చదివిన దానిలో అంతకన్నా గొప్ప కవితను గాని, రచనను గాని చెప్పలేకపోతున్నాను. ఎంతటి క్లిష్టపరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టడానికి కావలసిన మందుగుండు సామగ్రి అందులోనే మనకు దొరుకుతుంది. దీనికి బతికించే గుణం వుంది. మనకు అమేయ శక్తిని ఇస్తుంది.

★

'కమ్యూనిస్టు ప్రణాళిక'లోని విషయాలను ఏ దేశానికైనా ఏ కాలానికైనా అన్వయించుకోవచ్చు. ఏ రంగంలో వున్నా ఆ వెలుగులో కృషి చేయొచ్చు. మొదట సాధారణ సూత్రాలను చెప్పిన తర్వాత అప్పుడున్న పరిస్థితులలో మిత్రులనూ శత్రువులనూ ఎలా గుర్తించాలో కూడా ప్రణాళిక చెబుతుంది. రాజకీయ పార్టీల పట్ల వివిధ తరగతుల ప్రజల పట్ల ఎలా వ్యవహరించాలో ఎలా కలుపుకొని రావాలో ఎరుకపరుస్తుంది. మొదటి భాగంలో వలె వీటిని శాశ్వత సార్వజనిక సత్యాలుగా చూడనవసరం లేదని, ఎప్పటి పరిస్థితులను అప్పుడు అధ్యయనం చేసి నిర్దిష్టంగా మార్చుకోవచ్చని చెప్పింది. అందుకే అదొక పిడివాదం కాదు, జడ వాదం కాదు. కార్యాచరణకు మార్గదర్శి అని అర్థమైంది. అవన్నీ చదివాక నాలో అస్పష్టత దూదిపింజలా ఎగిరిపోయింది. నాకు తెలిసిన, నేను కలిసిన ఎందరో చెప్పలేని సంగతులు, సత్యాలు కమ్యూనిస్టు పితామహుల మూల గ్రంథం నుంచే నేను నేరుగా తెలుసుకోవడం ఒక గొప్ప అనుభవంగా మిగుల్చుకున్నాను. అప్పటి నుంచి ఎప్పుడు నా గురించి చెప్పినా ఈ మాట తప్పక చెబుతుంటాను.



కవిత్వమ్

ఆలనా!? పాలనా!?

స్వర్ణయుగాన్ని
గుర్తుకుతెస్తుందట
నేటి నాయకుల పాలన
అవునవును
స్వర్ణాంధ్ర అంబరాన్ని
తాకి చుక్కలను
చుంబిస్తోందిగా మరి!
హు! ఈ కవియుగంలో
స్వర్ణయుగమా?
ఇది అవినీతియుగం!
అబద్ధాలయుగం!
స్వార్థపూరిత యుగం!
తుపాకుల యుగం
లిక్కర్ ఏరులై
పారే యుగం!
అణుయుగం!
అంధకార యుగం!
పాలన నానాటికీ
తీసికట్టు మిడతంబొట్టు!
గాడిదనో కంచరగాడిదనో
దగ్గరకు తీసి సాకకుంటే
రజకులకు రోజులెల్లవ్!
వారు కాకున్న.... వీరు!
అందరూ అందరే!
అందాలాలెక్కాక ప్రజల
డొక్క చించి డోలు కట్టకమానరు!
ఎవరెవరు ఎంతెంత
వెనకేసుకోగలిగామన్నది పాయింటు!
అందరూ శ్రీవైష్ణవులే!
మడికట్టుకున్నట్లు సొల్లు!
ప్రాపకం పదవీవ్యామోహం
ఈరెంటికొరకే పాకులాట!!

- ఎస్. వివేకానంద

రెక్కలు

అక్షరానికి
ఆడమ్
లక్షణానికి
ఈవ్
కలం ఇంకా
ప్రసవిస్తూనే వుంది
✳న్యాయం నాణేనికి
బొమ్మా బొరుసు
బాధితుడి లాయరు
ముద్దాయి లాయరు
సాక్షిని
టాస్‌గా వేశారు
✳ప్రజాస్వామ్యపు పక్షి
పార్టీ పంజరంలో
జీవిస్తోంది
ప్రజలేమో
అడవిలో అనాథలా!
✳మానవ సంబంధాలను
వడపోశాను
స్వార్థపరుల్ని
వెలివేశాను
ఇప్పుడు నిశ్శబ్దం
నాకు ఆప్తుడు
✳దుశ్శాసనుడిలా
శిశిరం
వివస్త్రగా
వనదేవత
వసంతం
శ్రీకృష్ణ కృప
✳రేపు
తిరిగి పొందలేని
అందమైన గతం
ఈ రోజు
మధురస్మృతులకు
శ్రీకారం
✳ఈ సాహిత్యం
ఏనాడో నన్ను
సామాజిక స్పృహకు
అమ్మేసింది
ఇప్పుడు
కలానికి బానిసను
✳మనసుకు
గాయం చేసి
ముందుకు
పరుగెత్తిందా కాలం
అక్కడ మందుతో
తయారుగా వుందా
✳బాల్యంలో
బడికి వెళ్లని
రోజులు
మళ్లీ కావాలి
ఆనాడు క్లాస్‌లో
ఏం జరిగిందో?
✳పాత బంగళాలో
అదే దెయ్యం
కోర్టు బంగళాలో
అనుమానపు దెయ్యం
న్యాయం జరుగుతుందా?

- సోమిశెట్టి వేణుగోపాల్



దోస ఆవకాయ

కావలసిన వస్తువులు

దోసకాయలు - పావుకిలో
ఆవాలు - చారెడు
కారం - ఆవ పిండంత
ఉప్పు - ఆవపిండికన్నా కొంచెం ఎక్కువ
నూనె - చిన్న గిన్నెడు

తయారుచేసే పద్ధతి

దోసకాయలు చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. పెచ్చుతీయక్కరలేదు. ఆవాలు మెత్తగా వుండ చేసుకుని ఆవపిండి, కారం, ఉప్పు, దోసకాయ ముక్కలు కలిపి నూనె కాగబెట్టి కలుపుకోవాలి. ఇది అప్పటికప్పుడు వేసుకోవడానికి బాగుంటుంది.





దోసకాయ ముక్కల పచ్చడి

కావలసిన పదార్థాలు

దోసకాయ - 1, పచ్చిమిర్చి - 4
చింతపండు - కొంచెం నీళ్లలో నానబెట్టింది
నూనె - కొంచెం, ఉప్పు - తగినంత
ఆవాలు - కొంచెం
ఎండుమిర్చి - 2
ఇంగువ - కొంచెం
వెల్లుల్లి - 2 రెబ్బలు
జీర - కొంచెం

తయారు చేసే విధానం

దోసకాయల్ని చెక్కుతీసి శుభ్రంగా నీళ్లల్లో కడగాలి. లోపలి గింజలు ఎక్కువ లేకుండా కొంచెంగా వుంచి చిన్న ముక్కలుగా తరుక్కోవాలి. పచ్చిమిర్చి, వెల్లుల్లి, జీర, ఉప్పు వేసి మిక్సీలో గానీ, రోట్లోగానీ మెత్తగా నూరాలి. దాంతోపాటు చింతపండు కూడా నూరి ఆపైన దోసకాయ ముక్కల్ని వేసి కచ్చా పచ్చాగా నూరుకోవాలి. మిక్సీలో అయితే మెత్తగా నూరిన మిశ్రమంలో దోసకాయ ముక్కలు వేసి ఒక్క తిప్పు తిప్పి ఆపేయాలి. స్టవ్ మీద బాండీ వుంచి నూనె పోసి కాగనివ్వాలి. ఇంగువ, ఎండుమిర్చి, ఆవాలు, జీరతో పోపు సిద్ధం చేసి నూరి వుంచుకున్న దోసముక్కలు పచ్చడిలో కలపాలి. నెయ్యితో వేడి వేడి అన్నంలోకి చాలా రుచిగా వుంటుంది.

ఆహ్వానం

మీ ప్రాంతాలలో మీరు మాత్రమే చేసుకునే సంప్రదాయ వంటకాలను, నూతన వంటకాలను ఆహ్వానిస్తున్నాం. రాసి పంపగలరు. తగిన పారితోషికం వుంటుంది.

మా చిరునామా

స్నేహ, ప్రజాశక్తి,
మోటూరు హనుమంతరావు భవన్,
21/1,
ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాద్.

దోసకాయ చట్నీ

(ఉడికించింది)

కావలసిన పదార్థాలు

దోసకాయలు - 2
పచ్చిమిర్చి - 4
చింతపండు - ఒక నిమ్మచెక్కంత
కరివేపాకు - 2 రెమ్మలు
తాలింపు గింజలు - 1 స్పూన్
నూనె - తగినంత
పసుపు - చిటికెడు
ఉప్పు - తగినంత
ఇంగువ - కొంచెం (ఇష్టమైతేనే)

తయారుచేసే విధానం

ముందుగా ఒక మోస్తరు దోసకాయల్ని శుభ్రం చేసి చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. మిర్చి, చింతపండు కలిపి కొంచెం నీళ్ల పోసి పొయ్యిమీద పెట్టాలి. నీళ్ల మరీ ఎక్కువ కాకుండా తక్కువ కాకుండా చూసుకోవాలి. ముక్కలు మెత్తబడ్డాక రోట్లోకానీ మిక్సీలో గానీ వేసి మరీ కాటుకలా కాకుండా కచ్చాపచ్చాగా నూరుకోవాలి. స్టవ్‌మీద బాండీవుంచి, నూనెపోసి కాగాక తాలింపు గింజలు, ఎండుమిర్చి ఇంగువతో దోసకాయ చట్నీ పోపు పెట్టుకోవాలి. ఇది అన్నంలోకి, చపాతీల్లోకి కూడా బాగుంటుంది.



దోసకాయ ఎండుమిరపకాయల పచ్చడి

కావలసిన పదార్థాలు

దోసకాయ - 1 , చింతపండు - కొద్దిగా
ఎండుమిర్చి - 6, ఆవాలు - కొంచెం
జీర - కొంచెం, పసుపు - చిటికెడు
ఉప్పు - తగినంత, వెల్లుల్లి - 2 రెబ్బలు
నూనె - కొంచెం, కరివేపాకు - 2 రెమ్మలు

తయారు చేసే విధానం

దోసకాయని చెక్కుతీసి నీళ్లలో శుభ్రంగా కడిగి సన్నగా ముక్కలు తరుక్కోవాలి. స్టవ్ మీద బాండీ వుంచి నూనె పోసి, ఎండుమిర్చి బాగా వేయించి తీసేయాలి. నూనెలో ఆవాలు, జీర, పసుపు వేసి సిద్ధం చేసుకోవాలి. వేయించిన ఎండుమిర్చి, ఉప్పు, పసుపు వేసి మెత్తగా నూరాలి. ఆ మిశ్రమంలో దోసకాయ ముక్కలు వేసి మరీ మెత్తగా కాకుండా నూరి సిద్ధం చేసిన పోపులో కలుపుకోవాలి.

తెలుసుకుందామా...



ప్రపంచంలోకెల్లా ఎత్తైన శిఖరం ఎవరెస్ట్. ఆ పర్వతపాదం దగ్గర నిలబడి తలెత్తి చూసినా పర్వతశిఖరం కంటికి కనిపించదు. అలాంటి అత్యున్నత శిఖరాగ్రాన నిలబడి ప్రపంచాన్ని చూడాలని...ఆ మంచుమేడమీద రెండు చేతులూ చాచి పెద్దగా అరవాలని...జయకేతనాన్ని ఎగురేయాలని ఎందరు ఎన్ని కలలు కన్నారో! కాకపోతే కలలు కన్నంత సులభంకాదు వాటిని సాకారం చేసుకోవడం. అది కొందరికే సాధ్యం. ఆ కొందరే సాహసాలు చేస్తూ దుర్లభం అనుకున్న క్లిష్ట కార్యాలను సులభం చేస్తూ చరిత్రలు సృష్టిస్తుంటారు. ఇటీవల ఎవరెస్ట్ శిఖరం చివరిదాకా వెళ్లిన అర్జున్ గురించి, పర్వతారోహణ గురించి తెల్సుకుందాం...

పర్వతారోహణ సాహసం... సరదా...

కాకులు దూరని కారడవులలోకి, చీమలు దూరని చిట్టడవుల్లోకి మనిషి చొచ్చుకుని వెళ్లి వనాల రహస్యాలను కనుక్కుంటున్నాడు. అంతరిక్షంలో విహరిస్తున్నాడు. అజేయంగా నిలబడ్డ పర్వతాలను కూడా లెక్కచేయకుండా వాటిని ఎక్కి శిఖరాలపై తన జండా పాతి వస్తున్నాడు. అలాంటి హిమాలయ పర్వతాలలో 8848 మీటర్ల ఎత్తులో వుంది ఎవరెస్టు శిఖరం. ప్రపంచంలోకెల్లా ఎత్తయిన ఈ శిఖరాన్ని అధిరోహించాలని ఎంతోకాలంగా ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి. అయినా 1953వ సంవత్సరం వరకు మానవుడు ఈ విషయంలో విజయాన్ని సాధించలేకపోయాడు. కాని చారిత్రాత్మకమైన ఆ సంవత్సరంలో ఎవరెస్టు కూడా మానవ సాహసానికి తలవంచక తప్పలేదు.

నేపాల్‌కు చెందిన టెన్సింగ్‌నార్కే, న్యూజిలాండ్‌కు చెందిన సర్ ఎడ్మండ్ హిల్లరీ మొదటిసారిగా ఎవరెస్టును అధిరోహించి మనుషులు సాధించలేనిది లేదని రుజువు చేశారు. అప్పట్నుంచీ ఎవరెస్టు శిఖరాన్ని దేశదేశాలకు చెందిన అనేక బృందాలవారు అధిరోహిస్తూనే వున్నారు. అయితే ఒకసారి ఎక్కిన శిఖరాన్ని మళ్లీ ఎక్కడం గొప్పేమీ కాదు కాబట్టి ఈ బృందాలవారు మరికొన్ని కొత్త సాహసాలను ప్రదర్శిస్తున్నారు.

ఎంత అందమైనదో... అంత క్రూరమైనది...

నిజానికి హిమాలయాలు దుర్గమమైన పర్వతాలు. ఎవరెస్టు తర్వాత చెప్పుకోదగిన ఎత్తైన కె2 శిఖరం కారకోరం పర్వతాలలో వుంది. ప్రపంచంలోని పర్వతారోహకులందరూ ఈ రెండు శిఖరాలను అధిరోహించాలనే వుత్సాహపడుతూ వుంటారు. కొంతమంది మధ్యలోనే అలసిపోయి వెనుతిరిగిపోతూ వుంటారు. ప్రతికూల వాతావరణం వల్ల, వ్యాధులకు గురై లేక ఇతర ప్రమాదాలకు లోనై ఈ శిఖరారోహణకు ప్రయత్నించే పర్వతారోహకులలో ప్రతి ఇరవైమందిలోనూ ఒకరు ప్రాణాలను కోల్పోతూనే వున్నారు. కె2 శిఖరారోహణ ప్రయత్నంలో అసువులు కోల్పోయేవారు మరీ ఎక్కువ. ఆ కారణంగానే ఈ శిఖరాన్ని "శావేజ్ మౌంటెన్" లేదా "క్రూర పర్వతం" అని పిలుస్తూ వుండడం కూడా కద్దు.

కిక్కే కిక్కు

ఈ రోజుల్లో పర్వతారోహణ కూడా ఒక విధమైన సాహసక్రీడే. అది ఎక్కిన వారు పొందే కిక్కు అంతా ఇంతా కాదు. అందుకే ఎప్పటికప్పుడు పర్వతారోహకుల సంఖ్య కూడా బాగా పెరిగిపోతోంది. వీరికోసం ప్రత్యేకమైన క్లబ్బులు, శిక్షణాలయాలు వెలిశాయి. మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లలో పర్వతారోహణలోని కిటుకులను, మెళకువలను నేర్పిస్తారు. కొండలను సులువుగా ఎలా ఎక్కాలో, అనుకోని అవాంతరాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో, దిగేటప్పుడు ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలో ఆ వైనాలన్నీ నేర్పుతారు. అంతేకాదు కొండల్ని ఎక్కాలన్న ఉబలాటంతో పుల్లయ్య వేమవరం వెళ్లినట్టు వెళితే కుదరదు. అందుకు అవసరమయ్యే పరికరాలను తోడుతీసుకెళ్లాలి. అనువైన దుస్తులు, బూట్లు వుండాలి. వాతావరణ ప్రభావంవల్ల కలిగే అనారోగ్యాలను తట్టుకుని నిలబడటానికి అనువైన మందులను వెంట వుంచుకోవాలి. అన్నింటినీ మించి గుండె దిటవు అలవర్చుకోవాలి. ఇన్నీ వుంటేకానీ పర్వతారోహణ సాధ్యపడదు.

పర్వతారోహణకు తలపడేవాళ్లకు ముఖ్యంగా వుండాల్సింది ఒంటికి అతుక్కుని బిగుతుగా వున్న దుస్తులు, బూట్లు, గట్టి తాడు, మంచుగడ్డలను ఛేదించడానికి ఉపయోగపడే గొడ్డలీ, కళ్లజోడు వగైరాలు. అంతేకాక ఇంకా ఎత్తులకు వెళ్లాలనుకునేవారు ఆక్సిజన్ సిలిండర్‌ను కూడా తమవెంట తీసుకెళ్లాల్సి వుంటుంది. తలకు హెల్మెట్‌లాంటి శిరస్త్రాణాన్ని ధరించడం కూడా తప్పదు.

ఎలాంటి బట్టలు వేసుకోవాలి?

పర్వతారోహకులకు పాంట్లు, షర్టులు, కోట్లు వంటివే అనువుగా వుంటాయి. మహిళలకైనాసరే. అంతేకానీ ఏ పంచెలు కట్టుకునో, చీరలు సింగారించుకునో కొండెక్కాలంటే కుదరదు. అనవసరమైన ఇబ్బందులు ఎదురౌతాయి. కాబట్టి పర్వతారోహకులు ఎప్పుడూ వొంటికి సరిగా అమరివుండి, శరీరాన్ని ఫ్రీగా కదిలించడానికి అడ్డురాని దుస్తులనే ధరించాలి. ఆ దుస్తులు వాటర్ ప్రూఫ్‌వి అయివుండడం కూడా అవసరం. ఆ తర్వాత ముఖ్యంగా వుండాల్సినవి అనువైన బూట్లు.

కొండలుకానీ, పర్వతాలు కానీ ఎక్కేటప్పుడు దిట్టమైన మంచిరకం బూట్లు వుండడం ఎంతో అవసరం. ఈ బూట్లు నిటారుగా వున్న కొండలపై ఎక్కేటప్పుడు వంగకూడదు. ఒంటికి అతుక్కుని సౌకర్యంగా వుండే దుస్తులు, దిట్టమైన బూట్లు పర్వతారోహకునికి ఎంతో అవసరం. కొన్ని ప్రత్యేక తరహా పర్వతాలను అధిరోహించడానికి అనువైన అడుగుభాగంలో రబ్బరు సోల్సున్న బూట్లు కూడా వుంటాయి. కొండలమీద ఎక్కుతున్నప్పుడు ఈ రబ్బరుసోల్సు రాతికి అతుక్కుని పర్వతారోహణాన్ని కొంతవరకు సులభతరం చేస్తాయి. ఆ కారణంగానే వీటిని "మ్యాజిక్ బూట్లు" అని వ్యవహరిస్తుంటారు. అయితే మ్యాజిక్ బూట్లు అన్ని కొండలు ఎక్కడానికి వుపయోగపడవు. వాతావరణం తడిగా వున్నప్పుడుగానీ, మంచుకొండలను అధిరోహించడానికి గానీ మ్యాజిక్ బూట్లు పనికిరావు. మంచుకొండలను ఎక్కడానికి గట్టిగా వుండే బూట్లనే ఉపయోగించాలి. అంతేకాక వాటి అడుగుభాగంలో మేకులను కూడా గుచ్చివుంచాలి. అలా చేయడంవల్ల సదరు బూట్లధారి మంచుబండలలో జారిపడే ప్రమాదం వుండదు.

శిరస్త్రాణం తప్పనిసరి

'ఇక్కడ రోడ్ల మీదే అనుకుంటే అక్కడ హిమాలయాలమీద కూడా హెల్మెట్టా' అనుకోకండి. ఇది తప్పనిసరి. దుస్తులు, బూట్ల తర్వాత పర్వతారోహకునికి ముఖ్యంగా వుండవలసిన మరో వస్తువు హెల్మెట్. లోపల మెత్తగా పాడింగ్‌లు వున్న దిట్టమైన హెల్మెట్‌ను పర్వతారోహకులు విధిగా ధరించాలి. పర్వతారోహణ ప్రయత్నంలో ఒకవేళ కిందపడినా తలకు దెబ్బతగలకుండా హెల్మెట్ కాపాడుతుంది. అంతేకాకుండా కొండలను ఎక్కుతున్నప్పుడు ఏ రాయో రప్పో పైనుండి జారిపడినా తలకు దెబ్బ తగలకుండా ఈ హెల్మెట్ కాపాడుతుంది. ఆ కారణంగా పర్వతారోహకులు హెల్మెట్‌లను తప్పనిసరిగా ధరించాలి.

దుస్తులు, బూట్లు, హెల్మెట్ తర్వాత పెట్టుకోవాల్సింది స్నోగాగుల్స్. కొండలెక్కేవారికోసం ప్రత్యేకంగా తయారు చేస్తారు స్నోగాగుల్స్ అనే కళ్లజోళ్లను.

ముఖ్యంగా మంచుకొండలలో ప్రతిఫలిస్తున్న సూర్యకాంతి మంచుబండల నుండి పరావర్తనం చెంది మిరుమిట్లు గొలుపుతూ కళ్లకు బైర్లు కమ్మిస్తుంది. ఈ ప్రమాదం జరగకుండా వుండాలంటే కొండలెక్కేవాళ్లు స్నోగాగుల్స్‌ను తప్పకుండా పెట్టుకోవాలి. ప్రత్యేకంగా రూపొందించిన ఈ కళ్లజోడు చలిగాలి జోరు నుండీ, మంచు తాకిడి నుండీ కళ్లను రక్షిస్తుంది కూడా.

ఇతర పరికరాలు

పర్వతారోహకులు తమవెంట తీసుకెళ్లాల్సిన ఇతర పరికారలలో ముఖ్యమైనవి తాడు, గొడ్డలి, గాలం వంటి ఇనుప పరికరం తదితరాలు. ప్రతి పర్వతారోహకుడూ తనదంటూ ప్రత్యేకంగా ఓ తాడును తయారుచేయించుకుని దగ్గర వుంచుకోవాలి. ఈ తాళ్లు ఎక్కువగా నైలాన్‌తో తయారుచేస్తారు. ఆ కారణంగా సాగే గుణాన్ని కలిగివుంటాయి. అంతేకాక ప్రమాదవశాత్తు ఆరోహకుడు జారినా పెద్దగా దెబ్బతగలదు.

ప్రారంభకులు పదకొండు మిల్లీమీటర్ల మందంలోవున్న తాడు ఉపయోగిస్తే చాలు. ఈ తాడు కూడా నలభై నుండి యాభై మీటర్ల పొడుగున్నదయితే సరిపోతుంది. కానీ మరీ ఎత్తయిన కొండలను ఎక్కదలుచుకున్నప్పుడు మాత్రం అంతకంటే పొడుగయిన తాళ్లను ఉపయోగించాల్సి వుంటుంది. ఈతాడును ఇతర పరికరాలను శరీరానికి అమర్చి వుంచుకోడానికి వీలుగా పర్వతారోహకులు ప్రత్యేకతరహా బెల్టును నడుముకు కట్టుకుని వుండాలి. ఈ బెల్టుకు "పైటన్స్", "కార్బనిర్" వగైరా పేర్లుగల లోహపు పరికరాలు వేలాడుతూ వుంటాయి. కొండలు ఎక్కేటప్పుడు రాళ్లపగుళ్ల మధ్యా, లేక మంచుగడ్డలకు ఈ పైటన్స్ అనే పరికరాలను గుచ్చి దానికి తాడుగట్టి పైకి ఎగబాకుతూ వుంటారు. ఈ పరికరాలన్నింటినీ ఆరోహకులు తామే శ్రద్ధగా చూసి ఎన్నిక చేసుకోవాల్సి వుంటుంది.

ఇలా సరంజామా అంతా కుదుర్చుకున్న తర్వాత ఇక పర్వతారోహణకు సిద్ధపడొచ్చు. పర్వతాలను ఎక్కడంలో మూడు పద్ధతులున్నాయి. వీటిని బిలేయింగ్, అబ్సెలింగ్, ప్రుస్కయింగ్ అని అంటారు. మొదటిదయిన బిలేయింగ్ పద్ధతిలో పర్వతాలను సులువుగా ఎక్కవచ్చు. ఇందులోనే స్టాటిక్‌బిలే వగైరా ఇతర పద్ధతులు కూడా వున్నాయి. ఈ పద్ధతులలో రాతిబండల మధ్యగా వున్న నెరియలలో పైటన్స్‌ను గుచ్చి దానికి తాడును వేలాడదీసి పైకి పాక్కుంటూ పోతారు. కొండ మరీ కోసుగా వున్నప్పుడు స్టాటిక్ బిలే పద్ధతిని ఉపయోగిస్తారు. ఈ పద్ధతిలోకానీ, ప్రుస్కయింగ్ పద్ధతిలోకానీ కొండల్ని ఎలా ఎక్కాలో మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లవారే శిక్షణ ఇస్తారు.

కొండల్ని దిగటాన్ని రాపెలింగ్ అంటారు. తాడును పట్టుకుని జర్రున కిందికి లాఘవంగా జారటాన్ని రాపెలింగ్ అంటారు. ఒక కోణంలో జారడం ద్వారా జారే వేగాన్ని అదుపు చేసుకుంటూ జాగ్రత్తగా కిందికి దిగాల్సివుంటుంది. మధ్యమధ్యలో అనువయిన చోట్ల కాలు మోపి ఆగుతూ మళ్లీ దిగుతూ వుంటారు పర్వతారోహకులు. రాపెలింగ్‌లో కూడా శిక్షణాలయాలవారు శిక్షణనిస్తూ వుంటారు.

పర్వతం లోకువే

ఈ పద్ధతులన్నింటిలో శిక్షణ పూర్తిచేసుకున్న ఉత్సాహవంతునికి ఇక పర్వతం లోకువగానే కన్పిస్తుంది. పర్వతాలు ఎక్కి దిగడంలో ప్రపంచ వ్యాప్తంగా సాహసికులు పోటీపడుతూనే వున్నారు. సహజంగా ఒకరు వెళ్లినదారికంటే క్లిష్టమైన మార్గంలో ప్రయాణం చేసి తమ ఆధిక్యతను రుజువు చేసుకోవాలని పర్వతారోహకులు పోటీలు పడుతూ వుంటారు. అంతేకాక లంగరువంటి పిటాన్సు పరికరాలను ఉపయోగించకుండా కొండలెక్కి తమ ఆధిక్యతను రుజువు చేసుకోవాలని కూడా ప్రయత్నిస్తుంటారు.

పర్వతారోహకులు ముఖ్యంగా మూడు విషయాలలో పోటీలు పడుతూ వుంటారు. అన్నింటికంటే ఎత్తైన శిఖరాన్ని అందరికంటే మనుముందు చేరుకోవాలనీ, మిగతావారికంటే క్లిష్టతరమైన మార్గంలో పయనించి గమ్యం చేరుకోవాలనీ, వీలయినంత వరకు తక్కువ పరికరాలను ఉపయోగించాలనీ. ఈ విషయంలోనే ఒకరితో మరొకరు పోటీపడుతూ తమ సాహసకృత్యాలకు మెరుగులు పెట్టుకుంటారు.

శ్రమ...ఖర్చు

పర్వతారోహణ శ్రమతోనే కాదు ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం కూడా. అందుకే సామాన్యంగా కొన్ని సంస్థలు ఇందుకు పూనుకొని పర్వతారోహణకు సిద్ధపడే బృందాలను ప్రోత్సహిస్తూ వుంటాయి. హిమాలయా, ఆల్ప్సు వంటి పర్వతాలను సామాన్యంగా ఒక్కరుగా ఎక్కడానికి ఎవరూ సాహసించరు. కొంతమంది ఉత్సాహవంతులు కలిసి బృందాలుగా ఏర్పడి ఇందుకు పూనుకుంటూ వుంటారు. ఏ ఎవరెస్టు శిఖరమో, కాంచనగంగో అధిరోహించదలచుకున్నప్పుడు పర్వతారోహక బృందాలవారు మధ్య మధ్యలో మజిలీలు చేస్తూ వుంటారు. ఇలా క్యాంపులు వేసుకోవడానికి అవసరమయ్యే గుడారపు సామాగ్రినీ, ఇతర వస్తువులనూ మోసుకెళ్లడానికీ, మార్గదర్శకంగా వుండడానికీ హిమాలయ పర్వతారోహకులు స్థానిక షెర్పాలను కూడా తోడుతీసుకెళ్తుంటారు.

పర్వతారోహణలో శిక్షణనిచ్చే మౌంటెనీరింగ్ సంస్థలు అమెరికా, యూరోప్ ముఖ్యంగా స్విట్జర్లాండ్ వంటి దేశాలలో చాలా వున్నాయి. మన దేశంలో హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ల పేరుతో కులూ లోయలోని మనాలిలోనూ, ఉత్తర కాశీలోనూ శిక్షణాలయాలున్నాయి. డార్జిలింగ్‌లో కూడా ఒక ఇన్‌స్టిట్యూట్ వుంది. అసలు డార్జిలింగ్‌లోని శిక్షణాలయమే మిగతా రెండింటికంటే పెద్దదని చెప్పొచ్చు. పర్వతారోహణ అంటే సరదా, ఉత్సాహం వున్నవారంతా ఈ శిక్షణాలయాలలో ట్రైనింగ్ అయి పర్వతాలపైకి సాగుతూ వుంటారు.

అనాదిగా ప్రకృతికీ మానవునికీ మధ్య ప్రచ్ఛన్నయుద్ధం కొనసాగుతూనే ఉంది. ఎన్నిటినో జయించానని మనిషి సంతృప్తి పడుతున్నా ఇంకా ఛేదించలేని ప్రకృతి రహస్యాలు అనేకం వున్నాయి. అలాగే మానవుడు ఎన్ని ఉన్నత పర్వత శిఖరాలను అధిరోహించినా తను ఇంకా అడుగుపెట్టని కొండకొమ్ములు కొన్ని మిగిలేవుండి వుండవచ్చు. వాటన్నింటినీ పరామర్శించే దాకా మనిషికి తృప్తి వుండదు. విశ్రాంతి వుండదు. అందాకా సాహసంతో కూడిన పర్వతారోహణ సరదాలకు అంతం వుండదు.

★

ఎవరెస్ట్ ఎక్కిన చిన్నోడు

కలలు అందరూ కంటారు. అయితే కొందరే వాటిని సాకారం చేసుకుంటారు. ఆ కొందరిలో ఒకడు పదహారేళ్ల అర్జున్ వాజ్‌పేయి. గత నెల 22వ తేదీన తన చిన్ననాటి కలను నిజం చేసుకొన్నాడీ చిచ్చరపిడుగు. భారతదేశంలో ఎవరెస్ట్‌ను అధిరోహించిన అతిపిన్న వయస్కుడు. నోయిడాలోని ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్లో 12వ తరగతి చదువుతున్నాడు. ఎవరెస్ట్ శిఖరాన్ని మూడుమార్లు ముద్దాడిన జ్యోత్ సింగ్ ధిల్లాన్ అంటే అర్జున్‌కు చాలా అభిమానం. ఆయన చేసిన సాహసాలను విని ఎంతగానో స్ఫూర్తి పొందాడు. ఉత్తరకాశీలో పర్వతారోహణ శిక్షణ పొందాడు. గత నెల 18న ఎవరెస్ట్ అధిరోహణ ప్రారంభించాడు. లక్ష్యాన్ని చేరుకునేలోపు కొన్ని ఇబ్బందులూ ఎదురయ్యాయి. పర్వత శిఖరం పైపైకి వెళ్లే కొద్దీ... వీపుమీదున్న సిలిండర్‌లో ఆక్సిజన్ తరిగిపోయే కొద్దీ... శ్వాస తీసుకోవడం కష్టమైంది. వణికించే మంచు, చలిగాలుల్లో పడుకునేసరికి వెన్ను నొప్పి పుట్టేది. అయినప్పటికీ ఏమాత్రం వెనుకంజ వేయక, వెరవక, బెదరక తనకు తాను ధైర్యం చెప్పుకుంటూ ... పైకి సాగిపోయాడు. 22 వతేదీ నాటికి లక్ష్యాన్ని పూర్తి చేశాడు. రికార్డు సృష్టించాడు. అక్కడి నుంచి ప్రపంచాన్ని చూస్తుంటే అర్జున్‌కు ఎంతో ఆనందం కలిగింది. ఎవరెస్ట్ పరిసరాల్లో వున్న చిన్న పర్వతాలన్నీ చిన్నచిన్నగా కనిపించాయి. ప్రపంచంలోకెల్లా ఎత్తైన ప్రదేశంలో వున్నంతసేపూ ఎంతో ఉద్విగ్నతకు లోనయ్యాడు. ఎవరెస్ట్‌ను ఎక్కేటప్పుడూ, దిగేటప్పుడూ ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. అయితేనేం అనుకున్నది సాధించాడు. ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, థైక్వాండో, మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యం సంపాదించిన అర్జున్ భవిష్యత్ లక్ష్యం ఎవరెస్ట్ తర్వాత ఎత్తైన పధ్నాలుగు శిఖరాలమీద కాలూనడమే.



అర్జున్ వాజ్‌పేయి



సారీ చెప్పేయ్...

'సారీ' అనేది ఎంతటి కోపాగ్నినైనా చల్లార్చే చల్లని పదం. పిల్లల నుండి పెద్దల వరకు స్నేహితులు, బంధువుల మధ్య ఎటువంటి తగాదాలు వచ్చినా, అభిప్రాయ బేధాలు ఏర్పడినా వాటిని ఇట్టే పోగొట్టగలిగే శక్తి సారీకి ఉంది. సారీ అనే పదం వినగానే మనసులో రగులుతున్న ఎంతటి కోపమైనా తగ్గి, ఎదుటివారి మీద సద్భావం కలుగుతుంది. కానీ పలకడానికి అతి కష్టమైన పదమేదని అడిగితే చాలా మంది నుండి వచ్చే సమాధానం సారీ. కారణం అహంకారం కావచ్చు. అతి ఆత్మాభిమానం కావచ్చు.



సారీ, థ్యాంక్స్, ప్లీజ్ అనే పదాలు సమాజ సంబంధాలను పెంపొందిస్తాయి. అవి ప్రత్యేకంగా ఎటువంటి సమాచారాన్ని ఇవ్వకపోయినా మనమంతా ఒకరిమీద ఒకరం ఆధారపడి ఉన్నామని చెప్తాయి. సారీ చెప్పడం నేర్చుకుంటే ఈ ప్రపంచమంతా శాంతియుతంగా ఉంటుంది. ఈ విషయం నాకు ఉపాధ్యాయులుగానీ, విద్వాంసులు గానీ చెప్పరు. చిన్నారులను పరిశీలిస్తే ఇట్టే తెలుస్తుంది.

★★★

ఒకరోజు సాయంత్రం లక్కీ స్కూలు నుంచి ఏడుస్తూ ఇంటికి వచ్చింది. ఏమైందని అడిగింది లక్కీ తల్లి మమత. అప్పుడు లక్కీ ఏడుస్తూ స్నేహితురాలు రోసీకి తనకు క్లాసులో గొడవైందని చెప్పింది. ఇంకెప్పుడూ రోసీతో మాట్లాడనని చాలా గట్టిగా, కోపంగా చెప్పింది. వారిద్దరి మధ్య గొడవ జరిగి స్నేహం దెబ్బతిన్నందుకు మమత కూడా చాలా బాధపడింది. మరుసటిరోజు ఉదయం లక్కీని స్కూలు దగ్గర దించడానికి వెళ్లింది మమత. రోసీ గేటు దగ్గర నిల్చొని ఉంది. ఇద్దరూ మాట్లాడుకుంటారో లేదో చూద్దామని కాసేపు అక్కడే నిల్చొని చూసింది తల్లి. లక్కీని చూడగానే పరిగెత్తుకొచ్చి 'సారీ రా' అని చెప్పింది. అప్పుడు వెంటనే లక్కీ 'సరేలే, ఫర్వాలేదు' అని తను కూడా సారీ చెప్పింది. ఇద్దరూ కలిసి ఒకరి చేతిలో మరొకరు చేయి వేసి వారి క్లాసుకు వెళ్లారు. ఒకరు క్షమించమని అడిగినప్పుడు మరొకరు ఒప్పుకుంటేనే వారిద్దరి మధ్యా స్నేహం కొనసాగుతుంది.

పిల్లలే కాదు పెద్దల విషయంలోనూ ఇది సహజం. నిజానికి పెద్దలే ఒక మెట్టు దిగిరావడానికి ఇష్టపడరు. గొడవను పెద్దది చేసుకుంటారే తప్ప సారీ అనే మాట చెప్పుకోరు.

ఏవో కారణాల వల్ల చిన్న చిన్న మనస్పర్థలు వచ్చి మాట్లాడుకోవడం మానేస్తుంటారు. ఆ సమయంలో ఒకరికొకరు సారీ చెప్పుకుంటేనే వారు తిరిగి స్నేహితులుగా ఉంటారు. 'నేనెందుకు మాట్లాడాలి? తనే ముందు మాట్లాడొచ్చు కదా' అని మొండికేసుకుంటే అలా గ్యాప్ పెరిగిపోయి స్నేహితులు విడిపోయే ప్రమాదముంది.

★★★

డిగ్రీ చదివేటప్పుడు రమ్య, భారతి మంచి స్నేహితులు. ఎక్కడికి వెళ్లినా ఇద్దరూ కలిసి వెళ్లేవారు. ఒకరినొకరు నొప్పించుకోకుండా చాలా స్నేహంగా ఉండేవారు. వారి మధ్య ఎప్పుడూ గొడవలు వచ్చేవి కావు. ఒకసారి ఏదో విషయం దగ్గర చిన్న గొడవ వచ్చింది. అదే మొదటిది చివరిది అయింది. ఒకరంటే ఒకరికి ఇష్టమున్నా మాట్లాడ్డానికి ఇద్దరికీ అహం అడ్డొచ్చింది. డిగ్రీ ఫైనలియర్ వరకు మాట్లాడుకోలేదు. ఫేర్‌వెల్ పార్టీ రోజు కూడా మాట్లాడుకోలేదు. చివరకు పార్టీ అయిపోయి ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోయారు.

ఇంటికి వెళ్లాక తాము మాట్లాడుకోనందుకు ఇద్దరూ బాధపడ్డారు. చివరకు భారతి ఫోన్ చేసి రమ్యకు సారీ చెప్పింది. అప్పుడు రమ్య కూడా ఎంతో సంతోషపడి తను కూడా సారీ చెప్పింది. ఆవిధంగా తమ ఇగోతో ఆ మూడు సంవత్సరాలు తమకు మాట్లాడుకోవాలని ఉన్నా మనసులోనే బాధపడ్డారు కానీ వారు విడిపోవడం వల్ల ఎంత ఆనందాన్ని కోల్పోతున్నారో గ్రహించలేకపోయారు.

స్నేహితులే కాదు, బంధువుల మధ్య కూడా ఏవైనా చిన్న చిన్న విషయాల్లో అభిప్రాయ భేదాలొచ్చినపుడు తమ తప్పుంటే సారీ చెప్పడం వల్ల పోయేదేం లేదు. బంధుత్వం గట్టిపడి సంబంధాలు కొనసాగుతాయి. ఎదుటివాళ్లు సారీ చెప్పేదాకా ఆగే కంటే అసలు కొన్ని విషయాల్లో చిన్న చిన్న వాటిని పట్టించుకోకపోవడమే మంచిది. సరదాగా మాట్లాడుతున్నప్పుడు అసలే పట్టించుకోవద్దు.

అయితే కావాలని తప్పు చేసే విషయంలో మాత్రం సారీ చెప్పినా లాభం లేదు. అనుకోకుండా తమకు తెలియకుండా పొరపాటున ఏదైనా పొరపాటు జరిగినప్పుడు మాత్రమే ఈ సారీ మంత్రం పనిచేస్తుంది. ★

క్రైమ్ కథ

మున్నా



ఆరోజు ఉదయం డ్యూటీలో జాయిన్ అయ్యాడు ఇన్‌స్పెక్టర్ అరవింద్. టేబిల్‌మీద ఒక ఫిర్యాదు సిద్ధంగా ఉంది. సీటులో కూర్చున్నాక ఆ ఫిర్యాదు అందుకున్నాడు. జడ్జిగారి ఫ్యామిలీ కారులో వస్తుంటే అటకాయించి నగలు వొలుచుకుని పోయాడు ఒక ముసుగు దొంగ. వెంటనే పట్టుకోవాల్సిందిగా పైఅధికారి ప్రత్యేక ఉత్తర్వులు. అరవింద్ రాణా రైటర్‌ను పిలిచాడు.

"ఇక్కడ అంతా నాకు కొత్త. ముసుగుదొంగ ఎవరు? లోకల్ నేరగాళ్లలో ఆ ముసుగుదొంగ ఉన్నాడా? మీరేమైనా దర్యాప్తు చేసి ఎవరినైనా అనుమానించారా? లేదా? నగల దోపిడీ జరిగి మూడురోజులు అవుతోంది" అనడిగాడు.

"సార్ మేము నేరగాళ్లను తెచ్చి ఇంటరాగేట్ చేసి వదిలేశాం. వారు కాదని తేలిపోయింది. ఎనిమిది తులాల బంగారం బ్యాగ్, ఒక లక్ష క్యాష్ దొంగపాలయ్యింది. అదీ జడ్జిగారిది కనుక ఎవరైనా దొంగను పట్టుకుని వాడే చేసినట్టు ఒప్పించేద్దాం సార్. వాడు పలు బంగారం షాపులను చూపించి ఇక్కడే అమ్మాను అని చెబితే ఆ షాపు యజమానులను తెచ్చి పిండేద్దాం. అలా అయితే పదహారు తులాల బంగారం, నాలుగైదు లక్షల క్యాష్ రికవరీగా పిండేస్తే మనకి కొంత ముదుతుంది. జడ్జిగారికి పోయినది దొరికినట్టే కదా సార్" గుక్కతిప్పుకుండా చెప్పాడు.

"వ్వాట్... ఇలాంటివి నాకు నచ్చవు"

"కొత్తగా వచ్చే సిఐకి చెప్పమని పైఅధికారే చెప్పారు సార్. మీరు జాయిన్ అయ్యాక వెంటనే గోల్డుషాపుల ఆపరేషన్ స్టార్టు చేయమన్నారు" అని చెప్పి నీళ్లనమిలాడు.

"నో. అలాంటివి చేయను. దోపిడీదొంగను వెతుకుదాం. ముందు జడ్జి గారింటికి పోదాం. ఎంక్వయిరీకి వారు సహకరిస్తారా?"

"లేద్సార్. వారు మనల్ని చూడగానే రికవరీ చేసి తెచ్చి ఇవ్వడానికే వచ్చారా అని అడుగుతారు. దోపిడీ గురించి అడిగితే ఇప్పటికి రెండు సార్లు చెప్పాం. మరి చెప్పేది లేదని గుర్రుమంటారు"

"ఆ రెండుసార్లు చెప్పినది నోట్ చేశారు కదా"

ఆ ఫైలు అందించాడు రైటర్. క్షుణ్ణంగా పరిశీలించాడు. దోపిడీ దొంగ కత్తిచూపాడు. కారులోని వారిని బెదరించాడు. కత్తితో నీవేం చేయగలవన్నట్టు వారున్నందున పిస్తోలు చూపించి 'ఆలీఫర్ పిస్తోలు చాలా ఫాస్టు' అని కారులో ఉన్నవారందరిపై పిస్తోలు గురిపెడుతూ హెచ్చరించాడు. దాంతో బెదిరిపోయి నగలు, క్యాష్ ఇచ్చేశారు. అప్పుడే ట్రయిన్ వచ్చేసింది. రైల్ గేట్ తెరిచాక జడ్జిగారి కారును వెనక్కి చూడకుండా పొమ్మన్నాడు. అప్పుడు ఆ రోడ్డులో ఎవరూ లేరు. అరవింద్ ఆలోచనలో పడ్డాడు.

దోపిడీ దొంగ పిస్తోలు గురించి గొప్పగా చెప్పాడు. "పిస్తోలు చూడగానే భయపడ్డారు. అందుకే నగలు ఇచ్చేశారు. ఇలా పిస్తోలు గురించి చెప్పే నేరగాడు ఒకడు గుర్తుకువచ్చాడు. లోగడ దారిదోపిడీకి పాల్పడిన దోపిడీదొంగల గురించి దర్యాప్తు చేసినపుడు ఆ దొంగల్లో ఒకడు నా వరకు పర్వాలేదు. అదిగో నాతో బాటున్నారే వారు కరడుగట్టిన నేరగాళ్లు. రక్తంతో ఆడుకుంటారు. నేను కత్తిని ఝుళిపిస్తాను. వారు ఆలీఫర్ పిస్తోళ్లతో మీ ఒళ్లు పేల్చేస్తారు. ఆ పిస్తోళ్లు యమ డేంజర్. మర్యాదగా వున్నవన్నీ ఇచ్చేయండి" అని నిలువు దోపిడీ చేశాడు.

వాడి పేరు మున్నా. వాడికి ఆ దోపిడి కేసులో మూడేళ్లు జైలు శిక్ష పడింది. వాడే ముసుగుతో ఒంటరిగా ఈ దోపిడి చేసుండాలి. వాడి జైలు జీవితం అయిపోయి రిలీజ్ అయ్యాడా? వాడే ఇలా పిస్తోలు గొప్పలు చెబుతాడని ఆలోచించాడు అరవింద్. అరవింద్ కళ్లుమూసుకుని మున్నా గురించి ఆలోచించాడు. పగలంతా తాగుతాడు. రాత్రి రెండు తర్వాత దోపిడీలలో ఉంటాడు.

కళ్లుతెరిచి రైటర్‌ను పిలిచి 'ఇక్కడ రెడ్‌లైట్' ఉందా అని అడి గాడు. లేద్సార్ ఒకవీధిలో ఈచీకటిపనులు జరుగుతాయని చెప్పాడు. వెంటనే వ్యాన్‌లో పోలీసులను నింపుకుని బయల్దేరి అన్ని ఇళ్లు గాలించేశారు. పదిమంది మగాళ్లను వ్యాన్‌ముందు నిలిపారు. వారిలో ఒకడు ఇన్‌స్పెక్టర్ ముందుకు వెళ్లి "సార్ కొత్తగా మీరు వచ్చారు. పాతవారికి ఇచ్చినట్టే మీకు ఇచ్చేస్తాం. నమ్మండి సార్" అని దగ్గరగా వచ్చి చెప్పాడు.

ఆమాటలు పట్టించుకోకుండా పదిమందిని గుచ్చిగుచ్చి చూసాడు. వారిలో ఒకడు తల దించేసుకుని మద్యం మత్తులో జోగుతుంటే లాఠీతో ముఖంపైకి ఎత్తి "మున్నా" అని పిలిచాడు.

అంతే పారిపోబోయాడు. పోలీసులు పట్టేసుకుని వ్యాన్ ఎక్కించారు. 'ఈమున్నా ఏ ఇంట్లోనుంచి తీసుకుని వచ్చారో ఆ ఇంట్లో వెతకండి' అని ఆదేశించాడు. మున్నాకు సంబంధించిన బ్యాగ్, సూట్ కేసు బయటికి తెచ్చారు పోలీసులు.

"ఇవే కదా నీవస్తువులు. మొన్న జడ్జిగారి కారులో దోపిడి చేసినవి ఈసూట్‌కేసులో ఉన్నాయా?" అరవింద్ మున్నా కళ్లలోకి చూస్తూ అడిగాడు.

"ఇన్‌స్పెక్టర్ నీకు దూరంగా వచ్చేశాను. అయినా ఇక్కడకీ దాపురించావు. మరి నాలాంటి వారు ఎలా బ్రతకాలి?" ముద్దముద్దగా వస్తున్న మాటలతో ప్రశ్నించాడు.

"నా నిజాయితీ ఇంతదూరం బదిలీమీద పంపేసింది."

"ఇప్పటికైనా నిజాయితీకి దండంపెట్టేసి నన్ను వదిలేయ్. ఆ సూట్‌కేసు తీసేసుకో! ఆజైలు జీవితం నాకు సరిపడదు" అని చేతులు జోడించాడు మున్నా.

వ్యాన్ కదిలింది. మున్నా రెండుచేతులకు పోలీసులు బేడీలు వేసారు. "మున్నా నీవాగుడే నిన్ను పట్టించింది. నువ్వు జడ్జిగారి కారులో పిస్తోలు చూపించి ఈ పిస్తోలు ఆలీఫర్‌ది. చాలాఫాస్టు అన్నావు. నువ్వు ఆయుధాలను. నేరగాళ్లను విపరీతంగా చూపే ప్రయత్నంలో ఉంటావు. అదే నిన్ను పట్టించింది. తేలిగ్గానే చిక్కావు"

ఆ మాటలకు మున్నా ముఖం జేవురించింది.

"సూటుకేస్ బరువుగా ఉంది"

"మరోరెండు దోపిడికేసుల్లో వస్తువులు కూడా ఉన్నాయి. అందుకే వాటిని తీసుకుని నన్ను వదిలేయమన్నాను"

వ్యాన్ ఠాణాముందు ఆగింది. అరవింద్ పైఅధికారికి ఫోన్‌చేసి చెప్పేశాడు. వారు ఆశ్చర్యపోయారు. ఇలా విధుల్లోకి చేరిన కొద్దిసేపటికే దోపిడీదొంగను పట్టేశాడు. అరవింద్‌లో అంకితభావముందని అనుకున్నాడా అధికారి. మున్నా మళ్లీ జైలుకు చేరాడు.

- యర్నాగుల సుధాకరరావు



ఆహారం అన్ని జీవులకీ అవసరమే. అది గడ్డి కావచ్చు, గడ్డి జాతి మొక్కల నుండి వచ్చిన వరిఅన్నం కావచ్చు. పాలు కావచ్చు, పాలిచ్చే జీవుల మాంసం కావచ్చు. కానీ జంతువులలో కొన్నింటికి మరీ వింత ఆహారపు అలవాట్లు ఉన్నాయి. కొన్ని మనకు తెల్సినవే అయినా... కొన్ని ఊహించడానికి కూడా సాధ్యం కాదు. వాటి గురించి విన్నా, చదివినా 'నిజమా' అనిపిస్తుంది. అలాంటి జీవులు కూడా వున్నాయా? అనిపిస్తుంది. మరి అంత విచిత్రమైన ఆహారపు అలవాట్లు ఏంటో చూద్దామా...

వింత ఆహారపు అలవాట్లు

అత్యంత వింత భోజనపు అలవాటు 'కానిబాలిజమ్'. స్పానిష్ భాషలో కానిబాలిజమ్ అంటే మానవ మాంసం తినటం. అయితే ఒక జాతి జీవులు తమ జాతి జీవులనే తినడం కూడా కానిబాలిజమ్ లోకే వస్తుంది. మంచి ఆకలితో ఉన్నప్పుడూ, దగ్గరలో ఏ ఆహారమూ కనిపించనపడూ మగపులి తన పిల్లలనే తినేయడం తెలిసిదే. కుక్కలూ, పిల్లులూ అయితే అప్పుడే పుట్టిన తమ పిల్లల్ని తినేస్తాయి. ఇలాంటి కానిబాలిజమ్ కేవలం మాంసాహారులలోనే కాదు శాఖాహారులైన కోతులూ, జింకలు, దుప్పులు, జిరాఫీలు, గినీపందులలో కూడా కనిపిస్తుంది.

మిడతల జాతికి చెందిన గొల్లభామల్లో మరో విచిత్ర అలవాటు ఉంది. ఆడ గొల్లభామలు మగవాటికంటే పెద్దవిగా ఉంటాయి. సంపర్కం జరిపిన తర్వాత గొల్లభామ మగజీవిని కొరికి తినేస్తుంది. ఇదే తంతు కొన్ని రకాల సాలెపురుగులలో కూడా సాగుతుంది.

ష్రూ అనే ఎలుకవంటి జంతువు చుంచు నిత్యం ఆకలి మీద వుంటుంది. అది ప్రతి మూడు గంటలకీ తన శరీర బరువు అంత మోతాదు ఆహారం తీసుకుంటుంది. దాని మామూలు జీవితకాలం 12 నెలలు. కానీ ఆహారం లేకపోతే అది కేవలం 20 గంటల్లో చనిపోతుంది. అది కూడా ఆకలిని తట్టుకోలేక తన పిల్లల్ని చంపితింటుంది.

ఒకే జాతికి చెందిన జీవుల్లో కూడా ఆహారపు అలవాట్లలో మార్పు ఉండవచ్చు. దోమల కుటుంబంలో ఆడదోమలు మాత్రమే రక్తాన్ని తాగుతాయి. మగవి పాపం చెట్ల, మొక్కల రసాలపై ఆధారపడతాయి. ఆడ దోమలకు గుడ్లు పెట్టడానికి ప్రొటీన్లు కావాల్సివుంటుంది. అందువల్ల అవి రక్తపు భోజనం చేస్తాయి.

గబ్బిలాలు సాధారణంగా శాకాహారులు. అందులో కొన్ని పురుగులనీ, ఇంకొన్ని చిన్న పక్షులనీ, కప్పలనీ, బల్లులనీ భోంచేస్తాయి. కానీ వాటిలో కొన్ని క్షీరదాల రక్తాన్ని తాగుతాయి. వాటిని వాంపైర్లు అంటారు. పశువులు, గుర్రాలు వాటికి సన్నని గాటు పెట్టి దాదాపు అరలీటరు రక్తాన్ని అలవోకగా జుర్రేస్తాయి. తాము రక్తం తాగుతున్న విషయం ఆ జీవులక్కూడా తెలియనంత సున్నితంగా తమ పని కానివ్వడం విశేషం. యుకేడార్ ప్రాంతంలో మోనోస్ ద్వీపాలపై నివసించే గబ్బిలాలు కేవలం చేపల్నే తింటాయి.

సరీసృపాలు పాములు, తాబేళ్లు, మొసళ్లు, బల్లులు వుండే జాతి సాధారణంగా తమ పాత చర్మాన్ని విడిచిపెడుతుంటాయి. పాములు కుబుసం విడుస్తాయి కదా అలాగే. కానీ ఊసరవెల్లి తాను విడిచిన చర్మాన్ని ఎంచక్కా తినేస్తుంది. అయితే అది మామూలు సమయాల్లో కీటకాన్ని తింటుంది. టర్మైట్లు (చెదపురుగులు) కూడా పెరిగే దశల్లో తాము విడిచిన చర్మాన్నే తింటాయి.

ఏ జంతువుకు సంబంధించినదైనా, శిశువుకు ప్రత్యేక ఆహారం అవసరం. గింజలు తినే పావురాళ్లు తమ పిల్లలకి పాలు ఇచ్చి పెంచుతాయి. కానీ ఈ పాలు క్షీరదాలు ఇచ్చే పాలవంటివి కాదు. తమ జీర్ణాశయంలో ప్రత్యేకంగా తయారైన పోషక పదర్థాలు. వాటిని తమ కడుపులో నుండి నోటిలోకి తీసుకువచ్చి, తమ పిల్లలకు నోట్లో పోస్తాయి. ఈ రకమైన పాలు ఆడ, మగ పావురాలు రెండూ ఇస్తాయి. తోడేలు పిల్లల్లో మాంసాన్ని జీర్ణం చేసే ఎంజైములు అప్పటికి తయారు కావు. అందువల్ల వాటి తల్లిదండ్రులు మాంసం తిని, అది కొంచెం జీర్ణమయ్యాక వాంతి చేస్తాయి. అలా పాక్షికంగా జీర్ణమైన మాంసాన్ని పిల్లతోడేళ్లు తింటాయి.

మరీ వింత ఆహారపు అలవాట్లకొస్తే మలభక్షక జీవుల గురించి చెప్పాలి. చాలా జంతువులు తమ జీవితంలో ఏదో ఒక దశలో మలభక్షకాలుగా ఉంటాయి. కుక్కలు, పందులు ఈ విధంగా చేయడం తెలిసిందే. 'హనీకోంబ్ మాత్' అని ఒక సీతాకోకచిలుక జాతికి సంబంధించిన కీటకం ఒకటుంది. అది తేనెపట్టుల మైనాన్ని తింటుంది. మైనం అయిపోతే దాని పిల్లలు తమ మలాన్నే ఆహారంగా తింటాయి. ఇలా 7,8 సంవత్సరాల పాటు ఎన్నో తరాల పురుగులు స్వమలభక్షకాలుగా జీవిస్తాయి.

టర్మైట్లలో సిపాయి కీటకాలు తమంతట తాము ఆహారం తీసుకోలేవు. కేవలం శ్రామిక కీటకాలు మాత్రమే తమ ఆహారం తాము తీసుకోవడంతో పాటు, ఇతరులకీ ఆహారం ఇవ్వగల శక్తి గలవి. ఆకలి వేసినప్పుడు సిపాయి కీటకాలు తమ తలని శ్రామిక కీటకాలకు రుద్దుతాయి. ఈ సంకేతంతో శ్రామిక టర్మైట్లు తమ నోటినుండి వాంతి చేసి, నేరుగా సిపాయిల నోట్లో ఆహారాన్ని వదులుతాయి. బీటిల్, మైట్ అనే పురుగులు అచ్చంగా పేడ (పశువుల మలం)నే ఆహారంగా తీసుకుంటాయి. పేడపురుగులు పేడని చిన్న చిన్న ఉండలుగా చేసి, తమ గూళ్లలోకి దొర్లించుకుంటూ వెళ్లడం చూసే వుంటారు. అవి తమ పిల్లలలకు ఆహారంగా పేడని దాచిపెడతాయి.

ఆస్ట్రేలియాలో యూకలిప్టస్ చెట్లపై నివసిస్తూ ఆ ఆకుల్నే తినే కోలా 'ఎలుగుబంటి' పసితనంలో మలభక్షక లక్షణాన్ని చూపిస్తుంది. 'కంగారు' జంతువుల్లాగే 'కోలా' కూడా తన పిల్లల్ని సంచుల్లో పెంచుతుంది. కాకపోతే కోలాలో సంచులు వీపుపై ఉంటాయి. అందులోని పిల్లలు పాలు తాగి, తమ తల్లి మలాన్ని తింటాయి. ఈ మలంలో జీర్ణమైన యూకలిప్టస్ ఆకులు అధిక పెప్టోన్ (ఒక పోషక పదార్థం) కలిగి వుంటాయి.

చాలా శాకాహారలు గడ్డి తిన్నా , దాన్ని అరాయించుకోడానికి చాలా తంటాలు పడుతుంటాయి. ఎందుకంటే మొక్కల్లోని సెల్యులోజ్ (ఇది జంతువుల్లో వుండదు) అనే పదార్థం అంత సులభంగా జీర్ణం కాదు (మానవుల్లో అసలే జీర్ణం కాదు). అందువల్ల శాకాహార జంతువుల తమ జీర్ణవ్యవస్థలో కొన్ని ప్రత్యేక బ్యాక్టీరియా చేత కాస్త జీర్ణమౌతుంది. అలా పాక్షికంగా జీర్ణమైన ఆహారం విసర్జింపబడుతుంది. అలా విసర్జించినదాన్ని కుందేళ్లు మళ్లీ తింటాయి. రెండవసారి ఆహారం పూర్తిగ జీర్ణమౌతుంది.

అయితే ఇతర శాకాహార జంతువులు ఈ ప్రక్రియని కాస్త 'మర్యాదపూర్వకంగా చేస్తాయి. ఆవులు, బర్రెలు, గొర్రెలు తమ జీర్ణాశయంలో 'రూమెన్' అనే ఒక గదిని ఏర్పాటు చేసుకున్నాయి. అందులో బ్యాక్టీరియా వుంటుంది. గడ్డిని తిన్నాక అది రూమెన్ లోకి వెళ్లి అక్కడి బ్యాక్టీరియా వల్ల కొద్దిగా మెత్తబడుతుంది. దాన్ని పశువులు మళ్లీ నోట్లోకి తెచ్చుకుని మళ్లీ నములుతాయి. దీన్ని నెమరువేయడం అంటాం.

చాలా జంతువులు జంతువుల్ని చంపి తింటే, కొన్ని సూక్ష్మక్రిముల్ని మాత్రం జంతువులు చనిపోయాకే తింటాయి. వీటిని విచ్ఛిన్నకారులు (డీ కంపోజర్స్) అంటారు. మృతకళేబరాలను తినేసి వాతావరణాన్ని శుభ్రంగా వుంచుతాయి! రాబందులు, తోడేళ్ల వంటివి కూడా చనిపోయిన వెంటనే తింటాయి.

చెదపురుగులు నిర్జీవమైన చెక్కని తింటాయి. వానపాములు మట్టిని తింటాయి. పావురాళ్లు గింజలని ముక్కలు చేయడానికి చిన్న చిన్న రాళ్లని తింటాయి. పుస్తకాల పురుగులు కాగితాన్ని, బట్టల్ని తింటాయి.

మనుషులు కూడా వింత ఆహారపు అలవాట్లు కలవాళ్లే! ఒక్క అలవాటు తప్ప మరేదీ మనిషిని ఏ పదార్థాన్నైనా తినకుండా ఆపలేదు. మనం అతి ప్రీతిగా తినే తేనె ఏమిటో తెలుసా? తేనెటీగలు పూలల్లో మకరందాన్ని తాగి, దాన్ని తమ కడుపులో రసాయనిక చర్య జరిపి తేనె పట్టులోకి వాంతి చేసి, రెక్కలతో గాలి విసిరి ఆరబెట్టిందే తేనె.

- యాజీవ్

బ్రసెల్స్ నగరం గోథిక్ తరహా శిల్పకళా నైపుణ్యానికి పెట్టింది పేరు. ఆ శిల్పాలను చూడాలని ఉవ్విళ్లూరేవాళ్లు - ఏ దేశంవారైనా సరే వెళ్ళాల్సింది మాత్రం బ్రసెల్స్ నగరమే. బెల్జియమ్‌లోని బ్రసెల్స్‌కు నాడీకేంద్రం అని అభివర్ణించదగ్గది అక్కడి గ్రాండ్‌ప్లేస్. అసలు బ్రసెల్స్‌లోని అందమంతా ఈ ప్రదేశంలోనే దాగి వుందా అనిపిస్తూ వుంటుంది ఇక్కడి సందడిని వీక్షించినవారికి. ముఖ్యమైన భవనాలు, షాపులు, హోటళ్లు అన్నీ గ్రాండ్‌ప్లేస్ కూడలిలోనే వున్నాయి. నగర మధ్యంలో వున్న ఈ కూడలి సందర్శకులను అయస్కాంతంలా ఆకర్షిస్తూ వుంటుంది. వారిక్కడి అందచందాలకు ముగ్ధులయిపోవడం కూడా మామూలే. అందుకే పైసా ఖర్చు లేకుండా ఈ వారం బ్రసెల్స్ చూసేద్దాం రండి.

అందాల నగరం బ్రసెల్స్

గోథిక్ శిల్పకళా చాతుర్యం, ఉట్టిపడే ద్వారాలు, ఆర్చిలు ఈ కూడలికి అపూర్వ సోయగాన్ని సంతరించిపెడుతుంటాయి. వీటిని తమ కెమెరాలలో బంధించని విదేశీయాత్రికుడు వుండంటే ఆశ్చర్యం లేదు. ఈ వీధిలో వున్న పెద్ద పెద్ద భవనాలన్నీ కూడా అందమైన శిల్పకళకు మారు పేర్లుగా భాసిస్తూ వుంటాయి. రాతిగోడలమీదే చెక్కిన లతలూ, ఇతర ఆకర్షణీయమైన డిజైన్లు చూడ రెండు కళ్లూ చాలవన్నట్లుంటాయి. ఈ చెక్కడాల నెరియలలో గూళ్లు కట్టుకుని నివసిస్తున్న పావురాళ్లు ఉండీవుండీ రివ్వున బయటకు ఎగిరివస్తూ సందర్శకులకు అలరింపచేస్తాయి. తమ కువకువలతో అందరినీ ఆకట్టుకుంటుంటాయి.

గ్రాండ్‌ప్లేస్ కూడలిని పదవ శతాబ్దంలో బ్రసెల్స్ మొత్తంలోకి ప్రధానమైన మార్కెట్‌గా తీర్చిదిద్దారు. అప్పటినుండీ అలానే అభివృద్ధి పొందుతూ వచ్చింది గ్రాండ్‌ప్లేస్. ముఖ్యమైన షాపులన్నీ ఇక్కడే వున్నాయి. వారానికొకసారి ఇక్కడ పూల సంత, పిట్టల సంత జరుగుతుంటాయి. ఆ రోజున అందమైన, మధురమైన సౌరభాలు వెదజల్లే పుష్పాలు, రకరకాల అందమైన పక్షులూ అమ్మకానికి దొరకుతాయి. గ్రాండ్‌ప్లేస్ నిర్మాణం మధ్యయుగాలలో జరిగినా 1695వ సంవత్సరంలో ఫ్రెంచివారు బెల్జియంపై దాడి జరిపినపుడు బ్రసెల్స్‌ను బాంబులతో దద్దరిల్లేలా చేశారు. అప్పటి బాంబుదాడిలో గ్రాండ్‌ప్లేస్ దాదాపు ధ్వంసమైపోయింది. ఒక్క టౌన్‌హాల్ తప్ప మిగతా భవనాలన్నీ ఈ దాడిలో కొద్దో గొప్పో దెబ్బతిన్నవే. తర్వాత వీటిని అదే తరహాలో పునర్నిర్మించారు. అంబరాన్ని చుంబించే అనేక సౌధాలలో సందర్శకులను ముందుగా ఆకర్షించేది టౌన్‌హాల్. గోథిక్‌శిల్ప వైభవానికి నేటికీ నిలిచివున్న మచ్చుతునక ఇది. సెయింట్ మైఖేల్ దుష్టశక్తి అయిన డ్రాగన్‌ను సంహరిస్తున్నట్లు వున్న పదహారు అడుగుల ఎత్తున్న ఓ శిల్పం టౌన్‌హాల్‌కే ప్రత్యేక ఆకర్షణగా ఈ నాటికీ భాసిస్తోంది. సందర్శకులు ఈ శిల్పాన్ని చూసి ముగ్ధులవుతుంటారు. టౌన్‌హాల్ అంతర్భాగం కూడా కళాన్వితమైన 18వ శతాబ్దంలో వేసిన చిత్ర యవనికలతోనూ, అందమైన అల్లికల తెరలతోనూ, ఇతర చిత్రకళాఖండాలలోనూ మెరిసిపోతూ వుంటుంది. మాయిసన్ దురాయ్ అనే చెక్కభవనం కూడా చూడవలసినదే. 13వ శతాబ్దానికి చెందిన ఈ భవనం కొన్నాళ్లు ఓ జైలుగా, మరికొన్నాళ్లు టాక్సు ఆఫీసుగా పనిచేసింది. ఫ్రెంచివారు బెల్జియంను ఆక్రమించుకున్నప్పుడు దీన్ని రాజభవనంగా ప్రకటించారు. అప్పట్లో ఫ్రెంచి గవర్నర్లు కొన్ని రాజరికపు కార్యక్రమాలను, విందులను ఈ భవనంలో నిర్వహించేవారు. ఈ భవనంతోపాటు ఈ కూడలిలో వున్న మిగతా భవనాలు కూడా చూడదగ్గవే.

కొంటెకుర్రవాడు మానెకెన్

గ్రాండ్‌ప్లేస్‌లోనే బీర్ మ్యూజియం కూడా వుంది. 18వ శతాబ్దంలో నిర్మించిన ఈ భవనంలో ఈనాటికీ రుచికరమైన అనేక రకాలయిన బీర్ పానియాలు తయారవుతూ వుంటాయి. మద్యం ప్రియులు ఈ మ్యూజియంలోకి అడుగు పెడితే తిరిగి తొందరగా బయటకు రాలేరు. వీటన్నింటి కారణంగానే బ్రసెల్స్‌ను “స్టయిల్ కాపిటల్ ఆఫ్ యూరోప్” అని అంటూ వుంటారు. నాటో కూటమి ప్రధాన కార్యాలయం కూడా ఈ నగరంలోనే వుంది. నగరంలో వున్న ముఖ్యమైన భవనాలు, శిల్పాలు అన్నీ కూడా సందర్శకులను ఆకర్షిస్తూ వుంటాయి.

గ్రాండ్‌ప్లేస్‌కు కేవలం వంద గజాల దూరంలో వున్న “మానెకెన్ – పిస్” అనే కొంటెపిల్లవాని కంచు ప్రతిమను చూసి ముచ్చటపడనివారుండరు. 17వ శతాబ్దానికి చెందిన ఈ కంచు ప్రతిమ మానెకెన్ అనే కొంటెకుర్రవాడు ఠీవీగా నిలబడి మూత్రవిసర్జన చేస్తున్నట్లుగా వుంటుంది. ఈ ప్రతిమకు విశ్వవిఖ్యాతి లభించింది. బ్రసెల్స్ వచ్చిన వాళ్లంతా ఈ బొమ్మను చూడాలని ఉవ్విళ్లూరుతుంటారు. రాజుగారి అధికార వసతిగృహమైన రాయల్ ప్యాలెస్, గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్ వగైరాలన్నీ చూడదగ్గవే. మ్యూజియం ఆర్ట్ ఏన్సెంట్‌లో ప్రసిద్ధి చెందిన ప్రాచీన చిత్రకారుల కళాఖండాలెన్నో వున్నాయి. చర్చిలకు కూడా బ్రసెల్స్‌లో లోటులేదు. నార్త్‌సీ నుండి అప్పటికప్పుడు వచ్చే తాజా మత్స్యాలతో రుచికరమైన వంటకాలు అందించే రెస్టారెంట్లు లెక్కకు మిక్కిలిగా వున్నాయి. యూరోప్ దేశాలు పర్యటించేవారు వదిలిపెట్టకుండా చూసి రావాల్సిన సుందర నగరం బ్రసెల్స్!

ప్రగతి సాధనలో మన

అన్నిరంగాల అ

అక్షర క్రమంలోనే కాదు, అన్ని రంగ
దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబ
పురోగమన దిశలో పరుగులు తీయించిన డ
ప్రగతి పగ్గాలను వై.ఎస్. తరువాత ఆ బాధ్య
సాధిస్తున్నారు. ఆయనకున్న అపార పా
పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో నేడు మన రాష్ట్ర



శ్రీ కె. రోశయ్య
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

రాష్ట్ర ప్రజలందరికీ సమున్న

రైతులకు ఉచిత విద్యుత్:

- రాష్ట్రమంతటా రైతులకు రోజుకు 7 గంటల ఉచిత వి
సరఫరా
- రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల పంపుసెట్లు
- నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం 2500 కోట్ల రూపాయ
అధిక ఓల్టేజి పంపిణీ వ్యవస్థ

జలయజ్ఞం:

- చేపట్టిన 81 ప్రాజెక్టులలో 12 ప్రాజెక్టులు పూర్తి, పాక్షిక
పూర్తయి నీటిని విడుదల చేస్తోన్న మరో 19 ప్రాజెక్టులు
- ఇప్పటి వరకు 22.74 లక్షల ఎకరాల ఆయకట్టు సాధన
- 2010-11 చివరికల్లా రూ.6900 కోట్లతో 39 ప్రాజెక్టుల
లక్ష్యం

పావలావడ్డీ:

- రాష్ట్రవ్యాప్తంగా 4,90,205 స్వయం సహాయక బృందాలు
ఇప్పటి వరకూ పావలావడ్డీపై రూ.583.86 కోట్ల సబ్సిడీ
- ఈ ఏడాది రూ. 10 వేల కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం
- 2015-16 కల్లా రాష్ట్రంలోని ప్రతి మహిళనూ లక్షాధిక
చేయడం లక్ష్యం

భూ పంపిణీ:

- 2004 నుండి ఇప్పటివరకు 7,09,228.81 ఎకరాల
పంపిణీతో దేశానికే ఆదర్శం.
- 5,04,09౩ మంది భూమిలేని నిరుపేదలకు లబ్ది
- ఇందిరప్రభ ద్వారా రూ.599 కోట్లతో 3.49 లక్షల ఎక



ే ప్రథమ స్థానం..
‌భివృద్ధితో దేశానికే ఆదర్శం

ల్లోనూ గణనీయమైన అభివృద్ధిని నమోదు చేస్తూ ప్రగతి నిండిన రాష్ట్రంగా, ుంది ఆంధ్రప్రదేశ్. తన వినూత్న పథకాలతో, సుదూర దార్శనికతతో రాష్ట్రాన్ని ంగత నేత డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అనూహ్య పరిస్థితులలో జారవిడిచిన ను అందుకున్న ముఖ్యమంత్రి కె.రోశయ్య చేపట్టి అదే శరవేగంతో అభివృద్ధిని నానుభవం, కర్తవ్యపాలనలోని నిబద్ధతలకు నిదర్శనంగా వ్యవసాయం, ం ముందంజలో ఉంది.

తిని సాధించి పెడుతున్న అభివృద్ధి పథకాలు :

పంపిణీ భూమి అభివృద్ధి.
- మహిళల పేరునే పట్టాలు

ఇందిరమ్మ ఇళ్ళు:
- గుడిసెల్లేని రాష్ట్రమే లక్ష్యం
- ఇప్పటి వరకు 64.69 లక్షల ఇళ్ళు మంజూరు
- 28.09 లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తి
- 2010-11లో గృహ నిర్మాణానికి రూ.1800 కోట్ల బడ్జెట్

పట్టణాభివృద్ధి:
- జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకం క్రింద రూ.12,525.45 కోట్లతో 268 ప్రాజెక్టులు
- రూ.1670 కోట్లతో పౌర సదుపాయాల అభివృద్ధి

విద్యాభివృద్ధి:
- విద్యారంగ బడ్జెట్ రూ.1500 కోట్ల నుండి 2,383 కోట్లకు పెంపు
- రాష్ట్రవ్యాప్తంగా 1000 పాఠశాలలో ఐ.టి. విద్యాబోధన ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ విద్యార్థుల ఫీజుల
- రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కొరకు రూ.931 కోట్ల విడుదల
- 24.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

పారిశ్రామిక అభివృద్ధి:
- దేశంలో మొత్తం 346 సెజ్‌లు ఏర్పాటు కాగా, 73 సెజ్‌ల ఏర్పాటుతో రాష్ట్రానిది అగ్రస్థానం.
- రాష్ట్రానికి రూ.14,700 కోట్ల పారిశ్రామిక పెట్టుబడులు రాక
- ఇప్పటి వరకు సెజ్‌ల ద్వారా లక్ష మందికి ఉపాధి, ఉద్యోగాలు
- రానున్న రోజుల్లో 25 లక్షల మందికి ఉద్యోగాలు
- 1300 ఐ.టి. సంస్థల ద్వారా 10.3 లక్షల మందికి ఉద్యోగాలు
- గత ఆర్థిక సంవత్సరం దేశ పారిశ్రామిక అభివృద్ధి రేటు 8.88%, రాష్ట్ర అభివృద్ధి రేటు 10.19%

జారీ చేసినవారు: సమాచార, పౌర సంబంధాల శాఖ

కొమ్ము బామ్మ

ఎవరినైనా కూసింత ప్రత్యేకంగా చూడాల్సి వస్తే ఏమంటాం. "ఏ వాడికేమైనా కొమ్ములు మొలిచాయా?' అని. కాకపోతే నిజంగానే ఒక చైనా బామ్మ నుదుటి మీద కొమ్ము మొలిచింది. నమ్మశక్యంగా లేకపోతే ఫొటోలో చూడండి. 101 ఏళ్ల బామ్మగారు మొదట ఈ విషయాన్ని అంత సీరియస్‌గా పట్టించుకోలేదు. తర్వాత ఏడాది నిండేసరికి సింపుల్‌గా 6 సెంటీమీటర్ల కొమ్ము తేలింది. సెంచరీ కొట్టిన బామ్మగా, కొమ్ము బామ్మగా ఈ అవ్వ గుర్తింపు పొందింది.

దిండే...

ఒక్కోసారి ఒక్కో ఆలోచన పుడుతుంది పుర్రెలో. అది విచిత్రంగానూ వుండొచ్చు. వింతగానూ అనిపించొచ్చు. అదిగో ఆకోవకు చెందిందే ఈ ఆలోచన. తన జీవన సహచరునికి / సహచరికి దూరంగా వుండాల్సి వచ్చినప్పుడు పాపం వారి ఆలోచనలతో నిద్ర పట్టదంట కొందరికి. వారు తమ చెంత లేకపోయినా వున్నట్టే అనిపించే దిళ్లు సృష్టించారు. ఇదిగో ఫొటోలో కనిపిస్తున్నవి మనం చెప్పుకున్న దిళ్లే. తన సహచరి వడిలో కమ్మని కలలు కంటున్నట్టు, తన సహచరుడి ఎదమీద హాయిగా వాలిపోయి కునుకు తీస్తున్నట్టు అనిపించేలా రూపొందించిన దిళ్లే ఇవి. ఐడియా బావుందా!

గుడ్ బాయ్!

రింగులు రింగులుగా పొగ వదులుతున్న ఈ ఇండొనేషియా చిన్నోడి పేరు రిజాల్. వయసు రెండేళ్లే. కానీ ఈ పసి వయసుకే ఈయనగారికి ఒక చెడ్డ అలవాటు వుంది. అదేనండీ సిగరెట్లు కాల్చడం. అదీ రోజుకి 40. ఇంత చిన్న పిల్లవాడు అలా ఎలా తాగుతాడండీ. మనం అలవాటు చేయకపోతే అనిపించొచ్చు ఎవరికైనా. నిజమే. రిజాల్ తండ్రి వాడికి 18 నెలల వయసులో తొలిసారిగా సిగరెట్ అలవాటు చేశాడు. అందులోని నికొటిన్ వాడికి తెగ నచ్చేసింది. దాంతో వాడు సిగరెట్లకు అలవాటు పడిపోయి ఏకంగా 4 పదులు కాల్చే లెవల్‌కు ఎదిగిపోయాడు. ఒకవేళ వాడు సిగరెట్ అడిగినప్పుడు ఇవ్వలేదో! అంతే సంగతులు!! తన తల గోడకేసి కొట్టుకుంటాడు. పెద్దగా ఏడుస్తాడు. నానా హంగామా చేసేస్తాడు. ఆనోటా ఆనోటా ఈ విషయం టీవీల వారికి తెలిసి ప్రపంచం మొత్తం పాకిపోయింది. పత్రికల్లోనూ వచ్చింది. దాంతో ప్రభుత్వం కలుగచేసుకోక తప్పనిసరైంది. రిజాల్‌కు ఆ దురలవాటు మాన్పించేందుకు ఒక వైద్య బృందాన్నే నియమించింది. అందులో ఒక సైకియాట్రిస్టు, పిల్లల వైద్యుడు కూడా వున్నారు. ఇప్పుడు వీళ్ల పుణ్యమా అని వాడు రోజుకు 14 సిగరెట్లు మాత్రమే ఊదుతున్నాడు. వాడు సిగరెట్లు అడిగినప్పుడల్లా ఆటబొమ్మలిచ్చి మాయబుచ్చి ఎలాగో అలవాటు మాన్పిస్తున్నారు. అందుకే గుడ్ బోయ్ అన్నాం. గతంలోనూ ఈ దేశానికి చెందిన ఓ నాలుగేళ్ల చిన్నారి కూడా ఇదే పద్ధతిలో సిగరెట్లు కాల్చి టీవీల్లో ప్రత్యక్షమయ్యాడు. వీరేకాదు. సిగరెట్లు తాగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి తెలియకపోవడం వల్ల ఆ దేశస్తులకు ఈ అలవాటు ఎక్కువగానే వుందట. ఏదేమైనా పిల్లలకు పెద్దలే దగ్గరుండి మరీ చెడు అలవాట్లు నేర్పితే పర్యవసానాలు ఇలాగే వుంటాయిమరి.



పనివాళ్ల స్వర్గం



మూలం: రవీంద్రనాథ్ టాగూర్

అనువాదం: ఆర్. శాంతసుందరి

వాడొక గొప్ప సోమరిపోతు, పనీపాటా లేదు కానీ బోలెడన్ని అభిరుచులు మాత్రం ఉన్నాయి వాడికి. వాటిలో ఒకటి మట్టితో రకరకాల వస్తువులను తయారుచేసి అలంకరించడం. చెక్క మూసల్లోకి మట్టినిపోసి ఆల్చిప్పలతో అద్భుతంగా అలంకరించేవాడు. ఒక్కోసారి అవి విశాలమైన మైదానంలో మేస్తున్న ఆవుల్లాగా, మరోసారి ఆకాశంలో నక్షత్రాల్లాగా కనిపించేవి. కానీ వాడి ఇంట్లోవాళ్లు వాడిని ఎప్పుడూ తిడుతూ ఉండేవాళ్లు. ఒక్కోసారి వాడికి కూడా తను చేస్తున్నది మతిలేని పని అనీ, దాన్ని వదిలెయ్యాలనీ అనిపించేది. కానీ ఆ పిచ్చే అతణ్ణి వదిలేది కాదు. ఇలా జీవితాంతం పనికిమాలిన పనులు చేసినవాడు చనిపోయాక స్వర్గానికి వెళ్లాడు. కానీ స్వర్గంలో కూడా వాడి తలరాత వాడి వెంటే వెళ్లింది. దేవదూతలు పొరపాటున వాడిని తీసుకెళ్లి ఎప్పుడూ పనిమీద ధ్యాస ఉంచేవాళ్ల స్వర్గంలో పడేశారు. అక్కడ అంతా దివ్యంగా ఉంది. కానీ విశ్రాంతి తీసుకునేందుకు తీరిక మాత్రం లేదు. అక్కడున్న ఆడా, మగా అందరూ 'క్షణం తీరిక లేదు' అనో 'ఊపిరి పీల్చుకునేందుకు కూడా సమయం ఉండడం లేదు' అనో 'నీతో తరవాత మాట్లాడతాలే, ఈ పని ముగించాక కానీ, మరేదీ చెయ్యలేను' అనో అనడం వాడు విన్నాడు. అక్కడి వాళ్లందరిదీ ఒకే పాట, 'పని చేసి అలిసిపోతున్నాను, విసుగొస్తోంది!'

మనవాడు అక్కడి వాళ్లెవరితోనూ కలవలేకపోయాడు. ఎటు పోవాలో తెలీక వీధుల వెంట తిరుగుతూ పనిలో తలమునకలుగా ఉన్నవాళ్ల కాళ్లకి అడ్డుపడడం మొదలుపెట్టాడు. నడిచి నడిచి, రోడ్డు మీద తన తువ్వాల పరుచుకుని కూర్చున్నాడో లేదో, 'నువ్వు పూల మొక్కలు పెరిగే చోట కూర్చున్నావు, అక్కడ మేం విత్తనాలు వేశాం' అన్నారు. ఒక్క క్షణం కూడా ఎక్కడా కూర్చోవడానికి వాడికి చోటు దొరకలేదు. ఒక అమ్మాయి రోజూ వచ్చి సరస్సులోని నీళ్లు పట్టుకుపోయేది. ఆమె నడకలోని హొయలు సితార తీగలు మీటినంత అందంగా ఉండేవి. ఆమె జడ వేసుకున్నప్పటికీ జడలో ఇమడని ముంగురులు నుదుటిమీద పడి ఆమె నల్లని కళ్లలోకి తొంగి చూసేందుకు ఆశపడుతున్నాయా అన్నట్టు ఉండేవి.

స్వర్గంలోని ఆ సోమరిపోతు సరస్సు పక్కనే చెట్టులా పాతుకుపోయి నిలబడేవాడు. ఒక రాకుమార్తె తన మహల్లోని కిటికీలోంచి బిచ్చగాణ్ణి చూసి జాలిపడ్డట్టు, ఒక రోజు ఆ అమ్మాయి వాడికేసి చూసి, 'అయ్యో, పాపం! నీకు చేసేందుకు పనేమీ లేదా?' అంది. వాడు గాఢంగా నిట్టూర్చి 'నాకు పని చేసే తీరిక లేదు' అన్నాడు. వాడేమంటున్నాడో ఆమెకు అసలు అర్థం కాలేదు. 'నీకు పని కావాలా? పని చెప్పనా?' అంది.

'అవును నీ చేతిలో పని కావాలి, అందుకే ఇక్కడ నిలబడ్డాను' అన్నాడు.

'ఏం పని చేస్తావు?'

నువ్వు నీళ్లు నింపే కుండలలో ఒకటి నాకు ఇవ్వగలవా?'

'దాంతో ఏం చేస్తావు? నీళ్లు మోస్తావా?'

'కాదు కాదు, దానిమీద బొమ్మలు వేస్తాను'

ఆమెకు కోపం వచ్చింది. 'నాకు ఆలస్యం అవుతోంది, నే వెళ్లాలి' అంది.

కానీ పని చేసేవాడు పని చెయ్యనివాడితో వాదించి గెలవలేడు. ప్రతిరోజూ వాడు ఆమె వెంటపడి కుండ ఇమ్మని పీడించసాగాడు. చివరికి ఆమె వాడి బాధపడలేక ఒక కుండనిచ్చింది. ఆ కుండ తీసుకుని వాడు దాని చుట్టూ రంగురంగుల అందమైన చిత్రాలు గీయసాగాడు. అతనా పని ముగించాక, ఆమె ఆ కుండని తీసుకుని అన్నివైపుల నుంచీ తిప్పుతూ ఆ చిత్రాలను చూసి, 'వీటి అర్థం ఏంటి?' అంది.

'వాటికి అర్థం ఏమీ లేదు' అన్నాడు

ఆ కుండ తీసుకుని ఆమె ఇంటికి వెళ్లిపోయింది.

ఒంటిగా ఉన్నప్పుడు మళ్లీ ఆ కుండని చేతుల్లోకి తీసుకుని రకరకాల కోణాల నుంచి దాన్ని చూసింది. ఇంట్లో అందరూ నిద్రపోయాక, దీపం వెలిగించి కుండని ముందర పెట్టుకుని కూర్చుంది. అర్థం లేని విషయాన్ని చూడడం ఆమెకి ఇదే మొదటిసారి. మర్నాడు ఆమె సరస్సు దగ్గరికి వచ్చినప్పుడు మునపటంత వేగంగా నడవలేదు. ఏదో ఆలోచనలో ఉన్నట్టు అర్థం లేని దాన్ని గురించి ఆలోచిస్తున్నట్టు అస్తవ్యస్తంగా పడ్డాయి అడుగులు. ఆరోజు కూడా మనవాడు సరస్సు పక్కనే ఉన్నాడు.

'ఏం కావాలి?' అని అడిగిందా అమ్మాయి.

'నువ్వు నాకింకా పనియ్యి' అన్నాడు వాడు.

'ఎలాటి పని?'

'నీకు కావాలంటే రంగురంగుల దారాలతో రిబ్బన్లు తయారుచేసి ఇవ్వగలను. వాటిని నువ్వు జడకి కట్టుకోవచ్చు'

'దానివల్ల ప్రయోజనమేమిటి?'

'ఎటువంటి ప్రయోజనమూ ఉండదు'

కొన్నాళ్లకు రిబ్బన్లు తయారయ్యాయి. రంగురంగుల రిబ్బన్లు, రకరకాల రిబ్బన్లు అప్పటి నుంచీ జడ వేసుకునేప్పుడు ఆ అమ్మాయికి ఎక్కువసేపు అద్దం ముందు నిలుచోవడం అవసరమైంది. గంటలు గడిచిపోయేవి, చెయ్యవలసిన పని అలాగే ఉండిపోయేది.

పనిపిచ్చివాళ్ల స్వర్గంలో, బోలెడంత పని ఉండగా, త్వరలో ఖాళీ జాగాలు ఏర్పడడం ప్రారంభమైంది. పాటలూ, ఏడుపులూ ఈ ఖాళీని భర్తీ చెయ్యసాగాయి.

అధికారులు ఆందోళన పడ్డారు. సమస్యని చర్చించేందుకు సమావేశమయ్యారు. 'ఇంతకు మునుపు ఎన్నడూ ఇక్కడ ఇలా జరిగినట్టు దాఖలాలు లేవు' అన్నాడు.

ఒక దేవదూత 'నేను పొరపాటున తప్పు మనిషిని తప్పు స్వర్గంలోకి తీసుకొచ్చాను' అన్నాడు.

ఆ తప్పు మనిషిని న్యాయస్థానంలో హాజరుకమ్మని కబురుపెట్టారు. అతను రంగురంగుల తలపాగా పెట్టుకుని, నగిషీలు చెక్కిన నడుంపట్టీ కట్టుకుని న్యాయస్థానంలో అడుగుపెట్టగానే అతణ్ణి అక్కడికి తీసుకురావడం ఎంత పెద్దపొరపాటో అందరికీ అర్థమైంది. న్యాయాధికారి, 'నువ్వు మళ్లీ భూలోకానికి వెళ్లిపోవాలి' అన్నాడు. మనవాడు తన రంగులూ, కుంచెలూ అన్నీ పట్టుకుని హాయిగా ఊపిరి పీల్చుకుని, 'సరే అయితే వస్తాను' అన్నాడు.

ఆమె వచ్చి 'నాక్కూడా వెళ్లాలనుంది' అంది. వయోవృద్ధుడైన న్యాయాధికారి నిర్ఘాంతపోయాడు. ఒక నిరర్థక విషయాన్ని ఆయన తన సుదీర్ఘస్వర్గ జీవితంలో మొదటిసారి చూస్తున్నాడు.

★

అట్టమీది కథ

కృత్రిమ అందాలు ఆనందాలు

సహజసిద్ధంగా లభించనది ఏదీ మానవుణ్ణి తృప్తి పరచదు. అది మొక్కైనా, కుక్కైనా, చివరకు తన ముక్కైనా సరే! తనకు నచ్చినట్టు, తోచినట్లు, తన మేథా సంపత్తి సాయంతో ఏదో ఒక చిన్న పాటి మార్పునైనా చేద్దామని ప్రయత్నించడం ముందునుండి మానవుడిలో వున్న గుణమే. దానికి తోడుగా సాంకేతిక పరిజ్ఞానం జోడయ్యేసరికి అనూహ్యమైన అద్భుతాలను ఆవిష్కరించడం ఆరంభించాడు. ఆ క్రమంలోనే కొత్త రకాల వంగడాలను, కొత్త రకాల శునకాలనూ, చివరికి తననే కొత్తగా చూపించుకోవడం మొదలైంది. అవసరం, ఆవశ్యకత అనే అంశాలను పక్కన పెట్టి పైపై అందాలతో ఆకర్షణీయంగా కనిపించే దిశలో మనిషి పురోగమిస్తున్నాడు.

వైద్యరంగంలో అనేకానేక అద్భుతాలను మానవుడు సృష్టించాడు. వాటిలో ప్లాస్టిక్ సర్జరీ ఒక మైలురాయిగా చెప్పకోవచ్చు. ప్రమాదవశాత్తు శరీర భాగాలు కోల్పోతే, ఆ పరిస్థితి నిజంగా తీవ్ర ఇబ్బందిని (నిత్య జీవితంలో) కలిగిస్తే, అటువంటి సమస్య నుండి గట్టెక్కించే వరం ప్లాస్టిక్ సర్జరీ. అయితే ఈ అద్భుత వైద్య విధానం వల్ల కొండకచో నష్టాలూ కలిగే ప్రమాదముంది. అయినా, మన అలవాట్లు, అభిరుచుల వల్ల హాని (మనకే) కలుగుతుందని చెబితే భయపడి వాటిని మానివేసే పిరికివాళ్లమా మనం? కానే కాదు. దేని దారి దానిదే.

- డా॥ కాకర్లమూడి విజయ్

నిజానికి ప్లాస్టిక్ సర్జరీ ఒక గొప్ప వరం. కాలిపోయిన చర్మం స్థానంలో మరో చర్మభాగాన్ని అతికించడం ఎంత విచిత్రం?! కాలిన చోట చర్మాన్ని అతికించడం, గాయాల తాలూకు మచ్చల్ని తొలగించడం, బట్టతలపై వెంట్రుకలని అమర్చడం వంటి వాటి నుండి తీవ్ర ప్రమాదాల్లో కోల్పోయిన అవయవాలూ, ఎముకలూ వంటివి తిరిగి పొందుపర్చి ఒక ఆకారాన్ని కల్పించడం వరకు ఈ ప్లాస్టిక్ సర్జరీలో భాగమే. వీటిలో అత్యవసరమైనవి కొన్ని వున్నా, కేవలం ఆకర్షణీయంగా కనిపించేందుకు చేసుకునే సర్జరీలే ఇటీవల ఎక్కువగా జరుగుతున్నాయి. అప్పట్లో సినీతార శ్రీదేవి తన లావుపాటి ముక్కును ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సన్నగా చేయించుకోవడం ఒక చర్చనీయాంశమైంది. ఇప్పుడైతే అనేకానేక మంది ముక్కు, కళ్ళు, పెదవులు, చెంపలు, స్తనాలు, పిరుదులు, ఉదరము, పళ్ళు... ఇలా అనేక శరీరభాగాలను తమకు కావలసిన విధంగా మలచుకుంటున్నారు.

అందం అనేది నిర్వచనాలకి అతీతమైంది. అందుకని దాని సంగతి పక్కన పెట్టి, ఆకర్షణీయత గురించి మాట్లాడదాం. కాలానుగుణంగా మనిషి ఆకర్షణీయ అంశాలు మారుతూ ఉంటాయి. పూర్వం బొద్దుగా వుంటే బావుంటుంది అనుకున్న వాళ్లు నేడు 'జీరో - సైజ్' కోసం తాపత్రయ పడుతున్నారు. లావుపెదాలు ఈనాడు మోటుకాదు. కొందరు బ్రెస్ట్‌లలో సిలికోన్ సంచులు నింపుకుని ఆకట్టుకునే ఆకృతి తెచ్చుకుంటుంటే, కొందరు వున్న కణజాలాన్ని కోసుకుని సైజు తగ్గించుకుంటున్నారు. వృద్ధాప్యపు లక్షణాలు (కళ్లకింద ముడతలు, దవడపై జారిన చెంపలు) కనిపించకుండా బొటాక్స్ ఇంజెక్ట్ చేసుకుంటున్నారు. సమకాలీన ఆకర్షణీయతతో జన్మించక పోతే పెద్దగా బాధపడవలసిన పనిలేదన్నది ప్రస్తుత భావన. కోరికకు సరిపడా డబ్బుంటే చాలు తమ శరీరాలను ప్లాస్టిక్ సర్జన్ల కత్తులు, కసరత్తులకు అందించి శిల్పంలా చెక్కించుకుంటున్నారు. సహజ 'లోపాల'ను సరిదిద్దుకుంటూ, 'నిత్యయవ్వన' కాంక్షతో వువ్విళ్లూరుతున్నారు. కొంతమందైతే నిరంతరం ఏదో ఒక మార్పు చేయించుకుంటూనే వుంటారు. గతించిన పాప్ రారాజు మైకేల్ జాక్సన్ అందుకు మంచి ఉదాహరణ. తన ముఖంపై అతను చేయించుకోని మార్పు లేదనుకుంటా!

ఎందుకీ తపన?

తమ దృష్టిలోకంటే, తాము ఇతరులకు అందంగా, ఆకర్షణీయంగా కనిపించడమన్నది అధికులలో కనిపించే తపన. తాము ఎదుటివారిని ఆకట్టుకునే విధంగా ఉన్నామనే భావన ఒక రకమైన ధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని ఇస్తుందంటారు. విద్య, జ్ఞానం, తెలివి తేటలు, కళలు వంటి అంశాలు ఇవ్వలేని ఆత్మ విశ్వాసాన్ని శరీర బాహ్యా సౌందర్యం ఇస్తుందంటారు. కేవలం ఈ గుణమే మానవుల, నాగరిక మానవుల కాలాన్ని చాలా భాగం హరాయిస్తుంది.

ఆర్థిక వెసులుబాటుతో పాటు సాంకేతిక పరిజ్ఞానం

అందుబాటులోకి రావడంతో బాహ్య రూపాన్ని నచ్చిన విధంగా మలచుకునే ధోరణి పెరిగింది. తొలిసారి ఇటువంటి ప్రక్రియకు వెళ్లడమే కష్టం. ఆ తర్వాత సర్జరీపై సర్జరీ మామూలైపోతుంది. అసలు ప్లాస్టిక్ సర్జరీల్లో 80శాతం ఇటువంటి రిపీట్ సర్జరీలే అని అంచనా. ఎక్కువ శాతం సినీ తారలు, ఇతర షో బిజినెస్ లలోనివారు ప్లాస్టిక్ సర్జరీల వైపు మొగ్గు చూపుతున్నారు. అలాగని అటువంటి రంగాలలో లేనివారు పెద్దగా వెనకబడి లేరు. యువతలో ఈ కృత్రిమ ప్రక్రియల పట్ల విపరీతమైన ఆసక్తి వుంది. కనుబొమలు షేప్ చేయించుకోవడం, ముక్కు, చెవులే కాక ఇతర భాగాల్లో రింగులు పెట్టించుకోవడం, పచ్చబొట్లు, పెట్టుడు పుట్టుమచ్చలు, మిరిమిట్లు గొలిపే రంగుల వెంట్రుకల వంటి స్థాయిని దాటి ప్లాస్టిక్ సర్జరీ కాస్మొటిక్ సర్జరీగా రూపాంతరం చెందింది.

నుదురు తగ్గించుకోవడం, కళ్లు విశాలంగా మార్చుకోవడం (కనుపాపలు కూడా సహజ రంగువి నచ్చక రంగు రంగుల కాంటాక్టు లెన్సులు పెట్టుకుంటున్నారు) బుగ్గల్లో, గడ్డంమీద సొట్టల ఏర్పాటు, ముక్కుని కోలగా మలచడమూ, పెదవులను నిండుగా దిద్దుకోవడం ఈనాటి సర్జరీల్లో సాధారణమై పోయాయి. మహిళల్లో వక్షాల దిద్దుబాటు అధికంగా వుంటే పురుషులలోనూ వెనుకబాటుతనం లేదు. పురుషులు కూడా ఛాతీ కండరాలు, ఉదరకండరాలు, పిక్క కండరాలు కావలసిన విధంగా మార్పు చేయించుకుంటున్నారు. ఆకర్షణీయంగా ఉండడమే ఆనందం అనుకునేవారి సంఖ్య పెరుగుతోంది. అటువంటి ఆనందం కోసం ఎంత దూరమైనా వెళ్లే వాళ్లు పెరుగుతున్నారు.

ఆనందమూ కృత్రిమమే

ఈ కృత్రిమ అందాలు తెచ్చిపెట్టే ఆనందమూ కృత్రిమమే. స్వల్పకాలికమే అన్న విషయం ఈ అందాల అన్వేషకులను ఆపడం లేదు. సహజ శరీరంలో బయటినుండి ఏది అమర్చినా, దాన్ని ఆ శరీర కణజాలం 'ఒప్పుకోవాల్సి' వుంటుంది. అలా గనక జరగని పక్షంలో ఆ కొత్త భాగాన్ని తిరస్కరిస్తుంది. ఆక్రమంలో వచ్చే సమస్యలు విషమంగా వుంటాయి.

సామాన్యమైన అలర్జీ రియాక్షన్ల నుండి నాడులు, రక్తనాళాలు, కండరాలు దెబ్బతినేంత తీవ్రమైన పరిణామాలు కూడా ఎదురుకావచ్చు. స్పర్శ కోల్పోవడం, తగ్గని నొప్పి, సుదీర్ఘ కాలం ఉండిపోయే గాయాలూ, మానని మచ్చలు వంటివి తరచూ కనిపించే దుష్ప్రభావాలు. వక్షోజాల మార్పులలో మరిన్ని అవాంఛనీయ ఫలితాలు పొడచూపుతున్నాయి. అందువల్ల ఇంప్లాంట్లను తిరిగి తీయించుకోవడం కూడా జరుగుతోంది. అయితే తిరిగి సర్జరీ చేయించుకోవడమూ రిస్కే.

ఇటువంటి రియాక్షన్లు కేవలం ప్లాస్టిక్ సర్జరీకే ఉంటాయిని కాదు. ఎటువంటి సర్జరీ అయినా రిస్కు వుంది. ఇతరుల మూత్రపిండాలు, కాలేయం అమర్చడంలోనూ ప్రమాదం పొంచి వుంది. కాకపోతే అటువంటి సర్జరీలు ఒక ప్రాణం నిలిపే ప్రయత్నాలు. ఆ కోణంలో ఆ మాత్రం రిస్కు అవసరమని భావించి చేసేవి. కానీ కేవలం తమ సంతృప్తి కోసమా, ఇతరులను ఆకర్షించడం కోసమా అన్నది సమాధానం దొరకని ప్రశ్న. తాత్కాలిక ఆనందాల కోసం అర్రులు చాచి, వాటికి బానిసలై జీవితాలనూ, ఆరోగ్యాన్ని పాడుచేసుకునేవారు కోకొల్లలు. మద్యం, పొగ వంటి వాటిలాగే ప్లాస్టిక్ సర్జరీలకూ 'బానిస'లయ్యే అవకాశాలు అధికమని అంటున్నారు నిపుణులు.

అయితే, అన్ని ప్లాస్టిక్ సర్జరీ ప్రక్రియలకూ కచ్చితంగా దుష్పరిణామాలు ఉంటాయని కాదు. కానీ ఒక్కొక్కరి శరీర తత్వం ఒక్కోలా వుంటుంది. కాబట్టి ప్రతి చర్యా వేరుగా వుంటుంది. కొందరికి తొందరగా బయటపడితే ఇంకొందరికి కొంత సమయం తీసుకుంటుంది. వేరొకరికి అసలు కనిపించకపోవచ్చు. పైగా, సమస్యలు పేషెంటు శారీరక స్థితిని బట్టి వుంటాయి. సర్జరీ విజయవంతమైనా, ఆ తరువాత పరిస్థితులు ప్రాణాంతకం కావచ్చు. ఈ మాత్రం ప్రమాదం ప్రతి సర్జరీ ప్రక్రియలోనూ (కేవలం ప్లాస్టిక్ సర్జరీకే కాదు) వుంటుందని వైద్యులు అంటున్నారు.

ప్లాస్టిక్ సర్జరీ కోసం వచ్చేవారి వైఖరి కూడా వేరుగా

ప్లాస్టిక్ సర్జరీ ఏనాటిదంటే?

ఎప్పుడో క్రీస్తుపూర్వం 600 సంవత్సరాల నాడే శుశ్రుతుడు ముక్కుకి ప్లాస్టిక్ సర్జరీ చేశాడు. ఆశ్చర్యపోకండి. ఇది నిజం. అప్పట్లో బ్యూటీక్లినిక్ కాదుకదా కనీసం నర్సింగ్ హోం కూడా వుండేది కాదు. అటువంటిది ఆ రోజుల్లోనే శుశ్రుతుడు ప్లాస్టిక్ సర్జరీ చేశాడంటే నిజంగా అద్భుతమే. ఆ రోజుల్లో తప్పుచేసిన వారికి దండనగా ముక్కు కోసేవాళ్లు. అటువంటి వారికి ప్లాస్టిక్ సర్జరీతో తిరిగి ముక్కును నిర్మించేవాడు శుశ్రుతుడు. వైద్యపితామహుడిగా పేర్కొనే హిపోక్రాట్స్ కంటే 150 సంవత్సరాల ముందే శుశ్రుతుడు జన్మించడం ఈ సందర్భంగా గమనార్హం. ఆ విధంగా చూస్తే శుశ్రుతుడిని మొట్టమొదటి కాస్మొటిక్ సర్జన్‌గా చెప్పవచ్చు. నేటికాలంలో డాక్టర్లు ప్లాస్టిక్ సర్జరీ చేయడానికంటే చాలా ముందుగానే ఆయన విజయవంతంగా చేసిచూపాడన్నమాట. అంతేకాదు అధ్యయన పత్రాలను కూడా రూపొందించాడు. అందులో ఆయన సర్జరీ విధానం చూస్తే... సర్జరీకి ముందు మత్తుమందు ఇచ్చేవాడు కాదు. దానికి బదులుగా బాధితులతో వైన్ తాగించేవాడు. దాంతో చర్మానికి స్పందన గుణం తగ్గుతుందని ఆయన పరిశీలించిన విషయం. ఆ తర్వాత బాధితుల చెంపభాగంలో కొంత చర్మాన్ని సేకరించి ముక్కు స్థానంలో ఏర్పాటు చేసేవాడు. ట్యూబుల సహాయంతో ముక్కురంధ్రాలను ఏర్పాటుచేసేవాడు. ఆ విధంగా సర్జరీని పూర్తి చేసేవాడు.



ప్లాస్టిక్ సర్జరీకి ముందు



ప్లాస్టిక్ సర్జరీకి తర్వాత

ప్లాస్టిక్ సర్జరీ పుట్టింది ఇక్కడే!

సర్జరీ ద్వారా అవయవ పునర్నిర్మాణం జరపడం క్రీస్తు పూర్వం 2000 లోనే మనదేశంలో వుండేది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దిలో శుశ్రుతుడు కంటిలో కాటరాక్ట్ సర్జరీకి దోహదపడ్డాడు. శుశ్రుత, చరకుడి వైద్య ప్రక్రియలు అరబిక్‌లోకి తర్జుమా కాబడి ఐరోపాలో ప్రాచుర్యం పొందాయి. మనదేశంలో రైనోప్లాస్టీ (ముక్కుపై ప్లాస్టిక్ సర్జరీలు)లను చూడడం కోసం బ్రిటీష్ వైద్యులు వచ్చేవారట. శుశ్రుత సంహితలో వివరించిన వైద్య పరికరాలను పశ్చిమ దేశస్థులు మరింత మెరుగు పరుచుకున్నారు. క్రీస్తుపూర్వం మొదటి శతాబ్దిలో రోమన్లు దెబ్బతిన్న చెవులను సరిచేసేవారని తెలుస్తోంది. అయితే ప్లాస్టిక్ సర్జరీకి ప్లాస్టిక్‌కీ ఎటువంటి సంబంధం లేదు. గ్రీకు భాషలో ప్లాస్టికోస్ అంటే మూస, ఆకృతి అని అర్థం. ఈ పదాన్ని వాడుకలోకి తెచ్చింది కార్ల్ ఫెర్డినాండ్ వాన్ గ్రేఫి అనే జర్మన్ వైద్యుడు. పద్దెనిమిది, పంతొమ్మిదవ శతాబ్దంలో జీవించిన గ్రేఫె అంగిలి పై ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించాడు. నాసికను సరిచేసే ప్రక్రియను విజయవంతంగా రూపొందించాడు.

వుంటుంది. తమ ముక్కుని ఫలానా నటి ముక్కులాగా మార్చమనో, తమ వక్షోజాన్ని ఫలానా సైజుకి పెంచమనో వచ్చేవారు ఎక్కువ అని అంటున్నారు. వేరొకరిలా కావాలనుకోవడంతోనే సమస్య ప్రారంభమౌతుంది. అలా కాకుండా వున్న ఆకారాలని మెరుగు పరచుకోవడం అన్నది సరైన వైఖరి. అటువంటప్పుడు సమస్యలను నియంత్రించే వీలుకలుగుతుందని నిపుణుల మాట.

ఏదేమైనా, ప్లాస్టిక్ సర్జరీల వల్ల వచ్చే అవకాశమున్న సమస్యలు, గుండె కొట్టుకోవడంలో మార్పు, రక్తపోటు, పక్షవాతం వంటివి. ఇవి రావడం అరుదైనా, వచ్చే అవకాశం వుందని అంటారు.

ఇక చర్మం చనిపోవడం, అసమ ఫలితాలు, గాయాలు మానకపోవడం, స్పర్శ కోల్పోవడం, అతి సున్నితత్వం, చర్మం కింద నీరు నిలవడం, అవాంఛనీయ గాయాలు అయి చర్మం మీద మచ్చలు ఏర్పడడం, లోపల అమర్చిన ఇంప్లాంట్లు జారడం... వంటివి సర్వ సాధారణంగా వచ్చే సమస్యలు. వీటిని సరిదిద్దుకునే ప్రయత్నంగా మళ్లీ సర్జరీ చేయడం వల్ల కొన్నిసార్లు పరిస్థితి ఇంకా జటిలమౌతుంది.

అయితే రోజురోజుకీ మెరుగవుతున్న వైద్య ప్రక్రియా పరిజ్ఞానం కొంతమేరకు అవాంఛనీయ ప్రభావాలను అరికడుతున్నా అటువంటి ప్రక్రియ నిర్వహించవలసిందీ, చేయించుకునేదీ మానవులే కాబట్టి పొరబాట్లు, సమస్యలూ సంపూర్ణంగా నివృతమయ్యే అవకాశం లేదు.

అందంగా, ఆకర్షణీయంగా వుండడం మంచిదే. అవసరమే. అయితే అందుకోసం ప్రమాదాలను కొని తెచ్చుకోవడం ఎంత వరకు సబబు? బాహ్య సౌందర్యం అశాశ్వతమైనదనీ, అంతర్ సౌందర్యమే అనంతమనీ నొక్కి వక్కాణించడం, ఎత్తు పళ్లు, మెల్లకన్నూ అదృష్టరూపాలని సమాధానపరుచుకుని మోసపుచ్చుకోవడమే అంటారు సౌందర్య పిపాసకులు. జుట్టున్నామె ఎన్ని కొప్పులైనా పెట్టుకోవచ్చునట్లు, అవకాశం వున్నవాళ్లు అందాలను అరువు తెచ్చుకోవచ్చు. కొత్తవాటిని అతికించి, వున్నవి



శ్రీదేవి



మైకేల్ జాక్సన్



శిల్పాశెట్టి

చెరుపుకోనూవచ్చు.

సహజంగా పెరుగుతున్నాయని గోళ్లను అలాగే వదిలేస్తామా? డెబ్బయ్యో పడిలోనూ ఉన్న నాలుగు తెల్లవెంట్రుకలను నల్లబరుచుకోమా? పళ్లూడితే సక్రమంగా అమర్చుకున్నట్టూ, ప్లాస్టిక్ సర్జరీని ఏదో దుష్టప్రక్రియగా చూడవలసిన అవసరం లేదన్నది చాలామంది అభిప్రాయం. ఎవరి పరిధిలో వారు తమను తాము మెరుగ్గా కనిపించేలా ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. తలకి నూనె రాసుకోవడం సంప్రదాయమనేవారు 'జెల్'లు రాసుకోవడం తప్పు అనకూడదు. ముఖ సౌందర్యానికి పసుపు పులుముకునేవారు 'ఫేషియల్ ఎక్స్‌ఫాలియేషన్' ని తప్పుపట్టకూడదు. ఎవరి పద్ధతుల్లో వారు అందంగా కనిపించడం కోసం పరితపిస్తూనే వుంటారు. కాలానుగుణంగా ఆ తపన స్థాయి పెరిగి ప్లాస్టిక్/కాస్మొటిక్ సర్జరీ వరకు వచ్చింది. ఇంకా మున్ముందు ఏ దిశలో పెరగనుందో!

అందంగా కనిపించాలనుకోవడం సహజం. అందుకోసం కృత్రిమంగా తయారవ్వాలనుకోవడం మానవ నైజం. అటువంటి ప్రయత్నాలలో దాగివున్న ప్రమాదాలను పరిగణించడం జ్ఞానం. ఆ జ్ఞానం అత్యవసరం.

సినీనటి శ్రీదేవి ప్రజాదరణ పొందింది ముక్కు సన్నగా చేయించుకోవడం వల్ల కాదు, నటన వల్ల. తన అసలు తలలో ప్రతి భాగాన్ని అనేక ప్లాస్టిక్ సర్జరీలతో మార్చుకుని 'విచిత్రంగా' తయారైన మైకేల్ జాక్సన్ వెంట ప్రపంచం చిందులేసింది అతని 'అందం' చూసి కాదు. అపూర్వమైన అతని చిందుల నైపుణ్యం చూసే!

★

కొత్త పుస్తకాలు

కొత్త సమాజాన్ని కాంక్షించే పుస్తకాలు



ఈ సమాజం ఎందుకిలా ఉంది? ఏటేటా పోగుపడుతున్న సంపదల మధ్య కొంతమందీ, దుర్భర దారిద్ర్యం నడుమ ఎంతో మంది ఎందుకుంటున్నారు? భారత దేశం ఏటా 8-9 శాతం అభివృద్ధి సాధిస్తుంటే ఈ దారిద్ర్యం ఎందుకు ఇంకా ప్రజలను పీడిస్తోంది? ఈ అన్నార్తుల ఆర్తనాదాలు ఎందుకు ఇంకా మిన్నుముడుతున్నాయి? సమాజంలో ఈ అశాంతి, హింసా, దౌర్జన్యాలు దాష్టీకాలు ఎందుకుంటున్నాయి?.... జీవితంలో ప్రతి ఒక్కరికీ ఎప్పుడో ఒకప్పుడు వచ్చే ప్రశ్నలివి. వారి వారి సామాజిక దృక్పథాలను బట్టి ఎవరికి వారు సమాధానాలు చెప్పుకుంటారు. కొందరు వీటిని రూపుమాపాలని అనుకుని వదిలేస్తారు. మరికొందరు కార్యాచరణలోకి ఉరుకుతారు. కార్యాచరణకు పూనుకునేవారుకూడా అనేక రకాలు. జీవితాలనే త్యాగం చేసేవారు కొందరైతే అవకాశమున్న మేరకు, తమకు తోచిన పద్ధతిలో మార్పుకోసం కృషి చేసేవారు మరికొందరు.

ప్రపంచ వ్యాపితంగా సోషలిజం ఎదురుదెబ్బలు తిన్న తరుణంలో, మన దేశంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమం ఇబ్బందుల్లో ఉన్న తరుణంలో సమాజం మారాలనీ, కొత్త సమాజం రావాలనీ, అది సోషలిజమే కావాలని ప్రచారం చేస్తూ ఒక్క వ్యక్తి ఒక్క ఏడాదిలో మూడు పుస్తకాలు వెలువరించడం విశేషం కాగా ఆ వ్యక్తి రాష్ట్రంలో పేరెన్నికగన్న ఒక పారిశ్రామికవేత్త కావడం మరింత విశేషం. అలా సమాజ మార్పును మనసారా కోరుకున్న వ్యక్తీ, కోరుకుని ఊరుకోకుండా తనదైన శైలిలో ప్రచారం చేస్తున్న వ్యక్తి పాపులర్ షూ మార్టు అధినేత చుక్కపల్లి పిచ్చయ్యగారు. 2009 ఏప్రిల్ నుండి 2010 ఏప్రిల్ వరకు ఏడాది కాలంలో ఆయన మూడు పుస్తకాలు ప్రచురించారు. "ఏది సామాజిక న్యాయం? పరిశీలించండి", "వ్యవస్థలో అవస్థలు ఎందువల్ల?", "సమసమాజం ఎలా ఉంటుంది?"... ఈ మూడు చిరు పుస్తకాల్లోనూ ఆయన ఈ వ్యవస్థ ఎందుకు మారాలో, సోషలిజం ఎందుకు రావాలో చెప్పారు. నేటి సమాజంలో పేదరికం, అసమానతలు, ఇతర అనేక సమస్యలకు "మూలకారణం పంచభూతాల్లో ఒకటైన భూమినీ, అందులోనుంచి ఉద్భవించిన పరిశ్రమలనూ, మానవులందరి శ్రమనుంచి జరుగుతున్న అభివృద్ధినీ కొందరు ఆధీనంలో పెట్టుకోవడమే"నని ఆయన రాశారు. ఈ పరిస్థితి మారాలంటే పైపై సంస్కరణలు పనికి రావని స్పష్టంగా చెబుతూ "భూమినీ, భూమికి సంబంధించిన ఖనిజాలు, పరిశ్రమలను వ్యక్తిగత యాజమాన్యాన కాకుండా పూర్తిగా సమాజ ఆధిపత్యానికి మార్చడమే" పరిష్కారమని పేర్కొన్నారు. తన మూడు పుస్తకాల్లోనూ ఆయన మానవసమాజం ఆదిమ సమాజం నుండి ఎలా మార్పు చెందుతూ వచ్చిందో వివరించారు. సంపద పెరుగుదలకు శ్రామికుల శ్రమశక్తి కారణమని పేర్కొన్నారు. "మనం మార్పు చెందుతున్న సమాజాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడంలో వెనుకబడే ఉన్నాము. దీనికి కారణం మన నమ్మకాలు, ఆచారాలు, ఆలోచనలు" అని అంటారు. ఒకప్పుడు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి తరువాత పారిశ్రామిక వేత్తగా మారిన పిచ్చయ్యగారు తన, తన కుటుంబ ఆస్తుల గురించి చెబుతూ "నా కుటుంబం, నా బంధుమిత్రుల కుటుంబాల్లోనే కాక సమాజంలోని ఆర్థికంగా అభివృద్ధి కాబడిన కుటుంబాలలో కూడా ఈ తారతమ్యాలు ఏర్పడడానికి ఈనాటి వ్యవస్థే కారణమని నేను దృఢంగా నమ్ముతున్నాను" అని పేర్కొన్నారు.

అయితే "సమాజం ఇలాగే గడుస్తూ పోతుందనుకోవడం పొరపాటే అవుతుంది" అని పేర్కొంటూ మార్పు అనివార్యం అనీ, "ఉత్పత్తి శక్తుల పెరుగుదలే నూతన వ్యవస్థకు దారితీస్తుందనీ" మొదటి పుస్తకంలో చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పన్నమవుతున్న సామాజిక సమస్యలను వివరిస్తూ సోషలిజంలో ఈ సమస్యలు ఎలా పరిష్కారమవుతాయో ఇందులో పేర్కొన్నారు. "వ్యవస్థలో అవస్థలు" అనే పుస్తకంలో సోషలిజం అనివార్యతను గురించి చెప్పారు. సోషలిస్టు వ్యవస్థలో వివిధ రంగాలు ప్రజానుకూలంగా ఎలా తీర్చిదిద్ద బడి ఉంటాయో "సమసమాజం" అనే మూడో పుస్తకంలో వివరించారు. అయితే మార్పు రావాలనీ, మార్పువస్తుందనీ చెప్పిన రచయిత మార్పుకు దారితీసే వర్గ పోరాటం గురించి పుస్తకాల్లో ఎక్కడా పేర్కొనలేదు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి కట్టుగా కృషి చేస్తే మార్పు తేవచ్చంటారు. "దేశ వ్యాపితంగా అన్ని రాజకీయ పార్టీలలో ప్రధాన పాత్ర వహిస్తున్న నాయకులు, సుమారు 10,15 వేలకు పైగా ఉండి ఉండవచ్చు. వారు కోట్లాది ప్రజల అవసరాలు, లక్షలాది జఠిల సమస్యలు పోగొట్టడానికి త్యాగపూరితంగా ఆలోచించినట్లయితే కొద్ది మంది కోటీశ్వరుల సంపదను కోట్లాది ప్రజల సమస్యలు తీరడానికి చట్టబద్ధత కావించడం ద్వారా అందరికీ మేలు జరిగే అవకాశం ఏర్పడుతుంది" అంటారు. "అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఈ దిశగా ఆలోచన చేయడం మంచిది" అని సలహా ఇస్తారు. మార్క్సిస్టు అవగాహనకు భిన్నమైన ఈ వాదన పుస్తకాలన్నిట్లో అంతర్లీనంగా కనిపిస్తుంది.

చుక్కపల్లి పిచ్చయ్యగారు తను రాసిన పుస్తకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా వివిధ పబ్లికేషన్స్ వారు ప్రచురించే సైన్సు, అభ్యుదయ రచనలను తక్కువ ధరలకు తన పాపులర్ షూమార్టు సంస్థలద్వారా అమ్మిస్తున్నారు. కమ్యూనిజాన్ని విమర్శించడం, సోషలిజాన్ని తూలనాడడం ఫ్యాషన్‌గా మారిన ఈ రోజుల్లో వాటిని సమర్థిస్తూ, వాటి అనివార్యతను నొక్కి చెబుతూ సరళమైన భాషలో వచ్చిన ఈ పుస్తకాలు ఉపయోగ కరమైనవని వేరుగా చెప్పనవసరం లేదు.

-ఎస్.వెంకట్రావు



THE GREAT BETRAYAL
sirgapur vidya sagar reddy
peges : 349, Rs120/-
for capies :
navodaya book house,
3-3-865,
opp. aryasamaj mandir,
kachiguda, hyd-500027
ph.no.24652387

THE MYTHS OF
ECONOMIC THEORIES
sirgapur vidya sagar reddy
pages:75, Rs40/-
for capies :
navodaya book house, 3-3-865.
opp. aryasamaj mandir
kachiguda, hyd-500027
ph.no.24652387



కథ

ఓ కుమారి కథ

- జోగిమహంతి సుధాకరరావు పట్నాయక్

రోజు వలె ఆరోజు కూడా తెల్లవారింది, జీవన పోరాటం మొదలైంది! మురుగుకాలవలపై దోమలు, ఆకాలువలలో కప్పలు పర్యావరణాన్ని, పరిశుభ్రతను భంగపరచాలని చూస్తూ పిచ్చిగా బెకబెకమంటున్నాయి. ఆ సిటీలో ఓ సినిమా థియేటర్ దగ్గర కొత్త సినిమాకి టిక్కెట్లు ఇస్తున్నారు. బ్లాకులో అమ్ముకునేవాళ్ళ క్యూలోకి అక్రమంగా చొరబడుతున్నరు. ఒకరికొకరు బాదుకోవడం, తిట్లు, కేకలు... అసభ్యమైన మాటలు, తోపులాటలు ఆరంభమయ్యాయి.

ఆంధ్రా పిండివంటకాలు! నాలుగు చక్రాల బండిమీద పొయ్యిపెట్టి మూకుడు, కళాయి మొదలైన వంట పాత్రలతో తాజాతాజాగా తయారుచేస్తూ అమ్మకం ప్రారంభించింది బూరెమ్మ!! పొంగడాలు, పోకుండలు, అరిసెలు, పూర్ణంబూరెలు, బొబ్బర్లు, చల్లగుత్తులు, మసాలా వడలు, జంతికలు, చేగోడీలు వగైరా వగైరా తినుబండార సరుకులు వేడివేడిగా పొగలు కక్కుతూ ఊరిస్తున్నాయి ఆ దారిన వెళ్లే ఎందరినో.

....అంతలో ఒక ఆవును గాబరా పెడుతూ పరుగుపెట్టిస్తున్న ఆంబోతు! బీభత్సం! అక్కడ జనం కొద్ది క్షణాల్లో చెల్లాచెదురయ్యారు. బూరెమ్మ పిండివంటకాల బండి తిరగబడిపోయేదే కానీ త్రుటిలో అలాంటి ప్రమాదం తప్పింది. లేకుంటే ఆవంటకాలు నేలపాలు అయ్యేవి. కొన్ని రకాల ప్రమాదాలు చెప్పిరావు. చిన్న ప్రమాదాలు ఐనప్పటికి మృత్యుదేవత వరిస్తూ వుంటుంది.

రోడ్లు విశాలం చేయవలసిన ప్రాంతాల్లో ఇప్పటికీ జరగడం లేదు. ఏమిటో ఈ రోడ్డు ఎప్పటికి విశాలం అవుతుందో ఏమో? పల్లెల నుండి జనం జీవనోపాధి నిమిత్తం ఈ మధ్యకాలంలో సిటీలోకి వస్తున్నారు. ప్రభుత్వం సిటీబస్‌లు నడపాలని ఎందరో కోరుకుంటున్నారు. ట్రాఫిక్ సమస్య దినదినగండం నూరేళ్ల ఆయుష్షు సామెత.... జనాలకు రోజూ గుర్తుకొస్తూ వుంటుంది. ఒక సీనియర్ సిటిజన్ గొణుక్కుంటూ వుండగా ఒక ఆటోలోంచి అక్కడకు దిగిన పాణి మాస్టారు,

"హలో వీరభద్రం గారూ! బాగున్నారా? ఈ మధ్య కొన్ని కవితలు రాశాను వింటారా?" అని బుక్ తెరిచారు.

"చూడండి పాణి మాస్టారూ! మీరు ఎన్నో సమస్యలు చూస్తున్నారు. అలాంటి సమస్యలు విశేషాలు జోడించి కళాత్మకంగా రాసి కవితలు జనాలకి వినిపించండి. సరళమైన భాషలో మీరు కవితలు రాస్తున్నందుకు నాకు చాలా సంతోషం. మరోసారి కలుద్దాం. నాకు అర్జెంట్ పనివుంది" వీరభద్రం ఆటో ఎక్కాడు.

పాణి మాస్టారు వీరభద్రం చెప్పిన మాటలు బుర్రలో గుర్తుపెట్టుకున్నారు. కవితలు రాసే మూడ్‌కోసం బస్టాండ్‌కు వెళ్లడానికి ఆటో ఎక్కేశారు (ఆయన రాసేవి చాలా వరకు గాంధేయవాద సిద్ధాంత కవితలు).

ఉదయం పన్నెండు గంటల సమయం అయింది. బూరెమ్మ పిండి వంటకాల బండిదగ్గర కాస్త సద్దుమణిగింది. అక్కడే తిరుగుతున్న కుమారి హేండ్‌బ్యాగులోంచి సెంట్ బాటిల్ తీసింది. రెండు భుజాలకు రెండు చుక్కలు రుద్దుకుంది. గులాబి సెంటువాసన గుప్పుగుప్పుమని గాలిలో ఆహ్వానంలా

వుంది. మల్లెపూలు అమ్మే మల్లేశ్వరరావు దగ్గర ఒక దండ కొనుక్కుని తల్లో పెట్టుకుంది.

అక్కడ సినిమా థియేటర్‌కు వచ్చి వెళ్లే కుర్రాళ్లను ఆకర్షించడానికి హాట్ హాట్ హిట్ సినిమా పాటల పల్లవులు... ముసిముసి నవ్వులు నవ్వుతూ లోస్వరంలో పాడుతూ వుంది. ఆ సమీపంలో సాంబారు ఘుమఘుమలు ఓహోటల్ నుండి వస్తున్నాయి. ఆ సువాసనను ఆస్వాదించిన ఆమె ఆకలి బాధ రెట్టింపయింది.

మార్నింగ్‌షో, మ్యాటనీ, ఫస్ట్‌షో రోజుకు మూడు ఆటల కోసం వచ్చి వెళ్లే యువ విటుల కోసం... ఆమె ప్రయత్నం చేస్తూ వుంటుంది. రోజుకు రెండు వందల నుండి నాలుగు వందల వరకు సంపాయిస్తూ వుంటుంది. సంపాదనలో మూడువంతులు ఆమె తాగుబోతు మొగుడుకు అప్పగిస్తూ వుంటుంది. ఆమె తల్లిదండ్రులు ఒకసారి తుఫాన్ ఉప్పెనలో జాడ తెలియకుండా కొట్టుకుపోయారు. అప్పటి నుండి ఆమె దూరపు బంధువు మేనమామ (అమ్మ తమ్ముడు) ఆమెను పెంచాడు. ఆ మేనమామ కొడుకు వీరన్న తిరుగుబోతు, తాగుబోతు ఆమెను పెళ్లి చేసుకున్నాడు. మంచి మాటలతో ఆమెను నమ్మించాడు. నెమ్మదిగా డబ్బుకోసం ఆమెను వ్యభిచార వృత్తిలోకి దించాడు. ఆ తాగుబోతు మొగుడంటే ఆమెకు ఎందుకో చెప్పరాని భయం. ఒక్కొక్కసారి ఆ మొగుడితో తెగతెంపులు చేసుకుని తొమ్మిదేళ్ల కూతురిని వెంటపెట్టుకుని ఎటైనా వెళ్లిపోదాం అనుకుంటుంది. తనలాగా తన కూతురి జీవితం కూడా వ్యభిచార బతుకైతే తను ఎంతమాత్రం భరించలేదు. తన కూతురు మంచిగా ఎదగాలి. బాగా చదువుకోవాలి. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహకారం అందుకోవాలి. తన బిడ్డను ఒక లాయరుగా చూడాలి. కానీ ఆమె వీధుల్లో తిరిగే వ్యభిచారిగా ముద్రపడింది.

ఆమెకు రక్త పరీక్షలు వగైరా చేయించి ఆమెలో మంచి మార్పు తీసుకురావాలని సాంబయ్య మాస్టారు ప్రయత్నం మొదలుపెట్టారు. కానీ ఆమె మనసు అటుఇటుగానే వుంది.

కరివేపాకు, కాయగూరలు తొట్టి రిక్షాలో వేసుకుని ఇంటింటికీ అమ్మకం సాగించే రాములు కూడా కుమారిలో మంచి మార్పు తీసుకురావాలని ఆలోచన చేశాడు. తనతోపాటు కాయగూరలు, కరివేపాకు, కొత్తిమీర, ఆకుకూరలు అమ్మడానికి చాలాసార్లు పిలిచాడు.

ఏదోరోజు కుమారి తనతోపాటు రిక్షాలో కూరలు కరివేపాకు అమ్మడానికి రాగలదని ఎదురుచూడసాగాడు.

కానీ కుమారి స్నేహితురాలు రమణమ్మ రాములు మీద లేనిపోనివి కల్పించి చెప్పింది. ఆమె ఒక సీనియర్ వ్యభిచారిణి. "ఆ రాములు మాటలు నమ్మావంటే నిలువునా నిన్ను ఉప్పుటేరులో ముంచేస్తాడు. నీకో సంగతి తెలుసోలేదో! వాడు పెట్టే బాధలు భరించలేక వాడిని వదిలేసి మరొకడితో వాడి పెళ్లాం ఎటో వెళ్లిపోయింది. కుమారి! మనం ఏపని చేస్తున్నామో ఆ పనిలోనే వుందాం" అని నచ్చచెప్పింది రమణమ్మ.

మార్నింగ్ షో మొదలయింది. ఆ థియేటర్ బయట జనం ఇద్దరు కూడాలేరు. విటుల వేటలో వున్న కుమారికి కడుపునొప్పి ఆరంభమయింది. ఆమెలో వున్న సుఖవ్యాధులు తరచూ ఆమెను తెగ బాధపెడుతున్నాయి. రోగం బాధ మరీ ఎక్కువగా వున్నప్పుడు కూడా ఆమె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవడం లేదు. నాటు వైద్యులను ఆశ్రయిస్తుంది. ఒక్కొక్క పర్యాయం ఆమె ఒళ్లంతా చెమటలు పడుతున్నాయి. దుర్వాసన కొడుతుంది. తల తిరుగుతుంది. ప్రాణం గిలగిల కొట్టుకుంటుంది. రాత్రిపూట విపరీతమైన దగ్గు, క్షయ లక్షణాలు కూడా

ఆమెలో మొదలయ్యాయి.

ఆమె నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్లి సత్రం అరుగుమీద కూర్చుంది. ఆమె పాత ఖాతాదారుడు 'ఏమిటి కుమారి బాగున్నావా?' అని పలకరించాడు వెంకన్న.

"ఏదో బాగున్నానులే బావా" అంత ఆకలిలోనూ హుషారుగా నవ్వుతూ అతన్ని కవ్విస్తూ అంది కుమారి.

"మీ అమ్మాయి పెద్ద మనిషి అయిందా?"

"ఇంకా లేదు బావా"

"జాగ్రత్త సుమా! పిల్లను మాత్రం నీలాగా వీధుల్లో తిప్పకు"

కొంత ఆలోచనా జ్ఞాన లోపం, మూఢనమ్మకాలు... ఇంకా ఎందరో మనుషులను పట్టి పీడిస్తున్నాయి. సామాజిక వ్యవస్థ అవస్థ పాలవుతూ మానవ జీవనరాగం అపశ్రుతులు పలుకుతూ వుంది. తన బిడ్డను స్కూల్‌కి పంపితే... తెలివి తేటలు అబ్బుతాయని తనకూ ఆ ఆలోచన ఎప్పుడో కలిగింది. కానీ మొగుడు వీరన్న బిడ్డను స్కూల్‌కు పంపుతానంటే అడ్డుపడుతున్నాడు. కుమారికి దుఃఖం ముంచుకొచ్చింది.

అక్కడ రోడ్ పక్కన ఊరకుక్కలు, విసిరేసిన ఎంగిలాకుల కోసం కాట్లాడుకుంటున్నాయి. ఒక ఊరపంది తన పిల్లలతో అక్కడ బురద కాలువలో దొర్లుతూ తనదైన ఆనందం అనుభవిస్తుంది. ముక్కుపుటాలు పగిలినంత దుర్వాసన. అలాంటి కాలువ సమీపంలోనే మొక్కజొన్న పొత్తులు కాలుస్తూ ఓ వృద్ధుడు అమ్ముతూ వున్నాడు. అతనికి సమీపంలోనే బియ్యం ఏరుకునే చేటలో మూడునెలల శిశువును పెట్టి యాచిస్తోంది ఓ అనాకారి తల్లి.

కుమారి చెరువు సెంటర్‌కు వచ్చింది మూడు కిలోమీటర్ల దూరంలో వున్న మరో పెద్ద సెంటర్‌కు వెళ్లాలని. బస్‌గానీ, ఆటోగానీ వస్తే వెళ్దామనుకుంది. ఆ సమీపంలోనే ఇద్దరు యువకులు ప్రపంచం గురించి ముచ్చటించుకుంటున్నారు.

"ఒరేయ్! ఇప్పుడు ప్రపంచం ఎంత మారిపోయిందంటే పుట్టే నెలల బిడ్డలకు మాటలు నేర్పే తల్లిదండ్రులు అమ్మా నాన్నా అని గానీ, మమ్మీ డాడీ అని గానీ మొదటి పదాలు చెప్పడంలేదు. బాలు, బ్యాటు, సిక్సర్ వగైరాలు నేర్పుతున్నారురా! అవునురా!"

"ఇంక లవర్స్ పరిస్థితి చాలా విచిత్రంగా వుంటోంది. మన కాలేజీలో చదివే అమ్మాయిలు, అబ్బాయిలకు లవర్స్ తరచూ మారుతుంటారు. ఎప్పుడు ఏ ఇద్దరు సన్నిహితంగా వుంటారో తెలియడంలా"

"అవునురా! చూశావా రోజులు ఎలా వున్నాయో! మొత్తమ్మీద ప్రపంచంలో రకరకాల వ్యవస్థలు అవస్థల పాలవుతున్నాయి"

"ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం అవగాహనకోసం, ఎయిడ్స్ పేషెంట్లలో జీవించే జీవిత కాలప్రమాణాన్ని పెంచడానికి మన ప్రభుత్వం, ఇతర దేశాల ప్రభుత్వాలు 24 గంటలు నిర్విరామ కృషి చేస్తున్నాయి. కానీ ఇప్పటికీ ప్రపంచంలో అక్రమ సంబంధాలు నడుస్తున్నాయిరా!"

"చాలా జాగ్రత్తగల కుర్రాళ్లు! తన వెంట ఎందుకు పడతారు? అనుకుని ముందుకు కదిలింది కుమారి.

జనరల్ హాస్పిటల్ ఏరియాలో మరో పాత విటుడు ఆమెను పలకరించాడు. "భోజనం చేశావా?!" అడిగాడు.

"ఇంకా భోజనం ఎక్కడ? బోణికాలేదు" అంది. అతడు వయసులో వున్నప్పుడు చూసిన చింతామణి నాటకం గుర్తొచ్చింది.

"పద భోజనం చేద్దాం. బోణీ కూడా చేస్తా!" అన్నాడు. ఆమె, ఆ విటుడు... సమీపంలోని భోజనం హోటల్‌కి వెళ్లారు. కడుపారా భోజనం చేశారు. ఆ హోటల్ భోజనం (నాన్ వెజిటేరియన్) విందు భోజనం లా వుంది. ఒక్కసారి కుమారికి నీరు కారిపోయిన నిరాశ, నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది.

మనసా వాచా కర్మణా తన వృత్తి ధర్మాన్ని నిర్వహించింది కుమారి (గుట్టు చప్పుడు కాని ఏటి ఒడ్డున పూరిపాకలో).

"సరే వెళ్లొస్తా. మళ్లీ కలుద్దాం" అతడు వెళ్తూ ఆమె చేతిలో రెండు వంద నోట్లు పెట్టాడు. అతను ఒక లారీ డ్రైవర్.

"గుడ్డిలో మెల్ల... పరవాలేదు సంపాదన" అనుకుంది ఆమె.

రోజులు తరబడి లారీలను నడిపే డ్రైవర్లు, వారికి సహాయకారులుగా వుంటున్న క్లీనర్లు ఇళ్లకు వెళ్లే అవకాశం లేక దారిలో ఇంద్రియనిగ్రహం పాటించలేక వ్యభిచారులను ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి వారిలో త్వరితగతిన సుఖవ్యాధులు ప్రబలి అవి హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను చేస్తున్నాయి. ఎయిడ్స్ అంటువ్యాధి కాదు. అంటించుకునే వ్యాధి అని అనుభవనీయులు చెప్పింది అక్షరాలా వాస్తవం.

కుమారిలో హెచ్.ఐ.వి లక్షణాలు కొన్ని ఆరంభమయ్యాయి. కానీ ఆమె నిర్లక్ష్యంగా వుంది. స్వచ్ఛందంగా మనసుపెట్టి ఆసుపత్రిలో రక్తపరీక్ష చేయించుకోవడానికి అటుఇటుకాని ఆలోచనలో వుంది. తాను ఉంటున్న సమీప గ్రామానికి ఆటోరిక్షా ఎక్కింది. ఆ ఆటోరిక్షాలో డ్రైవర్‌తో సహ తొమ్మిది మంది వున్నారు. ఓవర్‌లోడ్. ఆటో నడుపుతున్నది అనుభవం లేని కుర్రోడు. ఆ ఆటోరిక్షాకు బ్రేకులు కూడా సరిగా లేవు. ఆ ఆటోఎక్కిన పాసింజర్లు నిరక్ష్యరాస్యులు. స్పీడు పెంచాడు ఆటోవాలా. సుమారు గంట గడిచే సరికి నేషనల్ హైవే ఎక్కింది ఆటోరిక్షా. ఒకచోట ఒక స్వచ్ఛంద సేవా సంస్థవారు ఆటోను ఆపి నిరోధ్ పాకెట్లు పంచిపెట్టారు. ముఖ్యంగా నేషనల్ హైవేమీద ప్రయివేటు వాహనాలలో ప్రయాణం చేసే ప్రయాణీకులు విచ్చలవిడి శృంగారానికి పాల్పడుతున్నట్లు ఆ స్వచ్ఛంద సంస్థ సర్వేలు అంచనాలు తెలియజేస్తున్నాయి.

ఒక పక్క పేదరికం. మరోపక్క ప్రాణాలను అర్థాంతరంగా మట్టుపెట్టే హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వంటి రోగాలు ముందు జాగ్రత్త లేని మనుషుల జాబితాలో కుమారి వంటి వాళ్లు ఎందరో.

ఈరోజు రెండు వందల సంపాదనలో వంద మొగుడికి ఇవ్వాలి. మిగతా వందలో రోజువారి అప్పు చెల్లింపు చీటీ పద్దుకు ముప్పై రూపాయలు కట్టాలి. ఇంక మిగిలిన 70 రూపాయలలో బియ్యం, కాయగూరలు, వంటచెరుకు కొనాలి. కుమారి దారిపొడవునా లెక్కలు వేస్తూనే వుంది. నిలకడలేని కాయగూరల ధరలు, కిరాణా దినుసులు.

ఆటో ఆమె గ్రామం సమీపించింది. ఆటో రిక్షా కిరాయి చెల్లించడం కోసం బొడ్డులో దోపిన కొంగుముడిని బయటికి తీసింది. కానీ ముడి విడిపోయి వుంది. రెండువందల రూపాయలు గల్లంతు. ఆమెకు ఒక్కసారి ముచ్చెమటలు పట్టాయి.

"అయ్యో ధనలక్ష్మి ఎక్కడో జారిపోయింది, బాబూ నీకు ఆటో కిరాయి రేపు ఇస్తా" అంది బాధగా.

అలాగే డబ్బులు వున్నప్పుడు ఇవ్వమ్మా అంటూ ఆటోవాలా ముందుకు సాగాడు.

ఆ ఆటోలోనే చిల్లర దొంగ ఎక్కాడు. లాఘవంగా కుమారికి లోకాభిరామాయణం చెపుతూ ఆమె కొంగుముడి విప్పి రెండు వందలు కాజేశాడు. ఆ సంగతి ఆమె గమనించలేకపోయింది (ఆతడి మాటల మైకంలో పడిన ఆమె కొంగుముడిలో వున్న రెండు వందల సంగతి తాత్కాలికంగా మర్చిపోయింది).

"అయ్యో ఇప్పుడు ఎలా ఇంటికి వెళ్లాలి. చేతిలో ఒక్క రూపాయి కూడా లేదు. సంపాదించిన డబ్బు దారిలో పోయిందంటే తాగుబోతు మొగుడు నమ్మడు. కూతురు నీలిమ ఎదురుగా వచ్చింది.

"ఏంటమ్మా ఏం జరిగింది? ఎందుకు ఏడుస్తున్నావ్?" అని అడిగింది.

అనుకోని సంఘటన ఆమెను బాగా ఒత్తిడికి గురిచేసింది. నడిరోడ్డుమీద సొమ్మసిల్లిపడిపోయింది. జనంలో ఒకరు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు.

కొద్ది క్షణాల్లో అక్కడకు అంబులెన్స్ వచ్చింది. కుమారిని జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఆసుపత్రి సిబ్బంది ఆమెకు సకాలంలో తగిన వైద్యం చేశారు. చేసిన రక్త పరీక్షల్లో ఆమెకు హెచ్.ఐ.వి వుందని వైద్యులు గమనించారు. అంతలో విషయం తెలుసుకున్న ఆమె భర్త ఆసుపత్రికి చేరుకున్నాడు. పరిస్థితి అతనిలో పరివర్తన కలిగించింది. అతను కూడా స్వచ్ఛందంగా రక్తపరీక్ష చేయించుకున్నాడు. కూతురు నీలిమకు రక్తపరీక్ష చేయించాడు. వీరిలో కూడా హెచ్.ఐ.వి పాజిటివ్ వున్నట్లు వైద్య సిబ్బంది పరీక్షల్లో తెలుసుకున్నారు.

వైద్య సిబ్బంది సలహా మేరకు వారు ముగ్గురు ఎయిడ్స్ పునరావాస కేంద్రానికి పంపటానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పొట్టకూటి కోసం అక్రమసంబంధాలు, విచ్చలవిడి శృంగారానికి స్వస్తి పలకడానికి అవకాశం కలిగినందుకు కుమారి, ఆమె భర్త అంత బాధలోనూ మరోపక్క సంతోషించారు.

★

సొరంగమార్గం

చరిత్రకు సాక్షి హోచిమిన్ సిటీ

- సీతారాం ఏచూరి

గతంలో సైగాన్‌గా పేరొందిన హోచిమిన్ సిటీలో మొట్టమొదటిసారిగా నేను గత నెల 14న పర్యటించాను. ఇది మరపురాని స్మృతిగా నిలిచిపోతుంది. సరిగ్గా 35 సంవత్సరాల రెండు వారాల క్రితం, సైగాన్ పతనమైందన్న (విముక్తి పొందింది) బిబిసి వార్తను ధ్రువీకరించుకునేందుకై జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జెఎన్‌యు) విద్యార్థులమైన మేము ఉత్తర వియత్నాం రాయబార కార్యాలయానికి ప్రతినిధులను పంపాలని నిశ్చయించాము.

1975 మేడే నాడు జెఎన్‌యు అంతా రాయబార కార్యాలయానికి తరలివెళ్ళింది. ఈనాడున్నట్లు ఆనాడు సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్‌లు లేవు. అందువల్లనే బిబిసి వార్తను ధ్రువీకరించుకునేందుకై రాయబార కార్యాలయానికి వెళ్ళాము. అమిత శక్తిమంతమైన అమెరికన్ సామ్రాజ్యవాదంపై వియత్నాం సాధించిన విజయం మహత్తరమైనది, అంతేకాక యావత్ప్రపంచంలోని పురోగామి శక్తులను మహదానందంలో ముంచింది. అప్పటికప్పుడే సామ్రాజ్యవాద వ్యతిరేక, అమెరికా వ్యతిరేక నినాదాలు మిన్నుముట్టాయి. 'హమారా నామ్ తుమారా నామ్ వియత్నాం వియత్నాం". ఈ వార్తను రాయబార కార్యాలయానికి చెందిన అధికారులు ధ్రువపరిచిన తరువాతనే ఉత్సవాలు జరిగాయి. ఓహ్, ఎలాంటి మేడే అది!

తన కీలుబొమ్మ ప్రభుత్వం కోసం అమెరికా నిర్మించిన ఒకప్పటి దక్షిణ వియత్నాం అధ్యక్ష భవనంపై (ప్రస్తుతం ఇది పురావస్తు ప్రదర్శనశాలగా ఉన్నది) నిల్చి ఆనాటి విముక్తి సైన్యం కదలికల దృశ్యాలను, విశాలమైన రహదారుల్లో యుద్ధ ట్యాంకులు దూసుకు వెళ్ళటాన్ని ఊహించుకోవచ్చు. పారిపోవటానికి సిద్ధంగా ఉన్న దేశాధ్యక్షుడిని మోసుకుపోవటానికి ఒక హెలికాప్టర్‌ను అక్కడే సిద్ధంగా ఉంచారు. రానున్న పరిణామాలను ముందుగానే ఊహించిన అతగాడు వారం రోజుల ముందే పరారయ్యాడు. దక్షిణ వియత్నాం నుంచి చిట్టచివరిగా ఎగిరింది అమెరికన్ రాయబారిని తీసుకు వెళ్ళిన హెలికాప్టర్. మరి కొన్ని గంటల్లో సైగాన్ విముక్తి చెందుతుందనగా ఆయన రాయబార్థ కార్యాలయం పైనుంచి హెలికాప్టర్‌లో ఎగిరి పోయాడు.

గత శతాబ్ది ఆరు, ఏడు దశాబ్దులకు చెందిన యువతీ యువకులకు అప్పటిలో వరదలా ముంచెత్తిన భావోద్వేగాలు ఇంకా గుర్తుండే ఉంటాయి. హో హో హోచిమిన్ మనం పోరాడుతాము, మనం గెలుస్తాము అన్న నినాదాలు నల్దిక్కులా మార్మోగాయి. ఈనాడు ఇక్కడ నాతో వుండి నాకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తున్న వియత్నాం కామ్రేడ్స్ అందరూ 1975 తరువాత జన్మించిన వారే. అయినప్పటికీ వారు తమ దేశ ఔన్నత్యానికి గర్విస్తూ, దేశ భక్తి భావాలతో అలరారుతున్న వారే. "మహా శక్తివంతమైన అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ఓడించాము, ఫ్రెంచి వారిని ఓడించాము, అంతకుముందు జపాన్‌ను మట్టికరిపించాము", అన్న భావన వారిలో ఉన్నది. అయితే నేటి కాల పరిస్థితులలో జీవిస్తున్నవారు ఆ కాలాన్ని తలచుకుని స్ఫూర్తిని పొందడం కష్టంగానే ఉంటుంది.

ఆనాడు అలాంటి బ్రహ్మాండమైన విజయాన్ని

అమెరికన్ రాయబారి పరారయిన యుద్ధవిమానం మోడల్

సొరంగమార్గం

ఎలా సాధించగలిగారు? ఈ యుద్ధంలో అమెరికా ఏజంట్ ఆరెంజ్, నాపామ్ బాంబులు, పెద్దయెత్తున మందుగుండు సామాగ్రిని ఉపయోగించినప్పటికీ దాదాపు 60,000 అమెరికా సైనికులు మరణించారు, మూడు లక్షలమందికి పైగా తీవ్రగాయాల పాలయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రయోగించిన బాంబులకన్నా ఐదు రెట్లు ఎక్కువగా బాంబులను వియత్నాంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రయోగించారు. సైగాన్‌కు 70 కి.మీ దూరంలోగల సుప్రసిద్ధ కు ఛి సొరంగాన్ని చూసినపుడు బహుముఖ యుద్ధంలోని (గెరిల్లా యుద్ధం) ఒక ప్రధానమైన అంశం బోధపడింది. దాదాపు 700 కి.మీ పొడవున్న నాలుగు అంతస్తుల సొరంగాలను 20 ఏళ్ళపాటు కష్టపడి నిర్మించారు. అది కూడా అమెరికన్ సైన్యం ఆక్రమణలో ఉన్న ప్రాంతాలకు దగ్గరలోనే ఈ నిర్మాణం జరిగింది. గెరిల్లా దాడులను జయప్రదంగా ముగించుకున్న వియత్నాం వీరులు క్షణాలలో అదృశ్యమయ్యేవారు. దిక్కుతోచని అమెరికా, స్థానికంగా ఉన్న అడవులను తగులబెట్టటం కోసం నాపామ్ బాంబులను వినియోగించేది. జనాల ప్రాణాలను తీయటానికి ఏజెంట్ ఆరెంజ్‌ను ఉపయోగించింది. నిర్జనమైన సైగాన్‌ను అదుపులోకి తెచ్చుకోవాలన్నదే దాని వ్యూహం. అయితే సొరంగాలలో దాగున్న వియత్నామీయులు అమెరికా బాంబుదాడుల నుంచి తమను తాము రక్షించుకున్నారు. అంతేకాక అమెరికా ప్రయోగించిన బాంబుల్లో పేలని వాటిని తిరిగి అమెరికన్ దళాలపై ప్రయోగించి వారిని హతమార్చే వారు.

సొరంగాలలో వంట చేసినపుడు వచ్చే పొగ ఆధారంతో శత్రువుకు తమ ఉనికి తెలియకుండా ఉండేటందుకుగాను ఆ పొగను మూడు అంతస్తుల నుంచి బయటకు పంపేవారు. ఇది వృక్ష మూలాల నుంచి బయటకు వచ్చే ఏర్పాటు చేశారు. అమెరికన్ సైనికులకు చెందిన కుక్కలు పసిగట్టకుండా ఉండేటందుకై ఆ వేరులపై కారం పొడి చల్లేవారు.

సొరంగాల ప్రవేశ మార్గాన్ని ఈనాడు గుర్తించటం నాకు సాధ్యమయ్యే పనిలా కన్పించలేదు. లోపలకు వెళ్ళే త్రోవ చాలా ఇరుకుగా ఉన్నది. నాబోటి వారు లోపలకు వెళ్ళటం వీలు కాదు. అయితే ఎలానో కష్టపడి మూడు చోట్ల లోపలకు వెళ్ళగలిగాను. ఈ సొరంగాలను వియత్నాంవాసుల శరీరాకృతులకు తగ్గట్లుగా నిర్మించారు. స్థూలకాయులైన అమెరికన్లు వీటిల్లో సంచరించడం సాధ్యం కాదు. ఒకవేళ అమెరికన్ సైనికులు ఏదో ఒక విధంగా సొరంగంలోకి ప్రశించినట్లయితే దానిని మూసివేసే వారు. దానితో వారు తప్పించుకునే అవకాశం ఉండేదికాదు. రెండు గంటలపాటు సొరంగాలను చూడటం ఎంతో ఆసక్తిగా ఉన్నది. నాపామ్ బాంబులతో తగులబడిన అడవి స్థానంలో ప్రస్తుతం కొత్త అడవి పెరిగింది.

ఈ అంశాలన్నిటినీ, మాకు స్వాగత సత్కారాలు అందచేసిన హోచిమిన్ పార్టీ కమిటీ ఉప నాయకురాలు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలూ అయిన హ్యూన్హ్ థి హన్ వివరించారు. ఆమె వియత్ కాంగ్‌కు చెందిన విప్లవకారిణి. ఆమెతో చర్చించినపుడు, హోచిమిన్ సిటి, కోల్‌కతాలు ఎదుర్కొంటున్న సమస్యల మధ్య సారూప్యమున్నట్లుగా అనిపించింది.

హనోయ్‌కన్నా హోచిమిన్ సిటీ రెండింతలు పెద్దదైన పారిశ్రామిక ప్రాంతం. ఆర్థిక, పారిశ్రామిక మండలమైన బిన్హ్ డువాంగ్‌లో పర్యటించాను. సింగపూర్‌తో పొత్తు కారణంగా ఇక్కడ అత్యున్నత స్థాయి సాంకేతిక విజ్ఞానంతో పరిశ్రమలు నడుస్తున్నాయి. 2020 నాటికి పారిశ్రామిక దేశంగా తయారు కావాలని వియత్నాం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇంతకుముందు విద్యా, ఆరోగ్య సదుపాయాలు అందరికీ వర్తించేవి. ప్రస్తుతం దీనిని మార్చి ఖర్చు చేయగలిగిన స్థోమత ఉన్నవారి నుంచి రుసుము వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇతర సోషలిస్టు దేశాలలోవలెనే సంస్కరణల క్రమం కారణంగా ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. అయితే పరిస్థితిని చక్కదిద్దడానికిగాను వియత్నాం కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వమూ పలు చర్యలు తీసుకుంటున్నాయి. దారిద్ర్యాన్ని తగ్గించిన ఐదు ప్రధానమైన దేశాలలో వియత్నాం ఒకటి. ఒకప్పుడు బియ్యాన్ని దిగుమతి చేసుకున్న వియత్నాం నేడు బియ్యాన్ని ఎగుమతి చేసే దేశాలలో రెండవ స్థానంలో ఉన్నది.

సుసంపన్నమైన సోషలిస్టు వియత్నాం నిర్మాణానికి కృషి చేస్తున్న దేశ ప్రజలకూ, కమ్యూనిస్టు పార్టీకీ మనం సంఘీభావాన్ని ప్రకటిస్తున్నాము. సామ్రాజ్యవాద శక్తుల జోక్యం కారణంగా సోషలిస్టు ఫలాలు అందటంలో జాప్యం జరిగింది. మూడు రకాలైన సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా సాహసోపేతమైన విజయాల ద్వారా సాధించిన ప్రయోజనాలను సుదృఢం చేసుకోవలసి ఉంది. ★


కుఛి సొరంగమార్గం



చేసేద్దాం

సీమ కోడి కావాలా!



హాయ్ చిన్నారులూ... మీ ఇంట్లో కోడి పిల్ల వుంటే బావుండని ఎప్పుడైనా అనుకున్నారా? అనుకున్నారుగానీ ఆ కోరిక తీరలేదా? అయితే ఇవాళ మీకు చక్కటి సీమ కోడిబొమ్మ తయారుచేయడం ఎలాగో నేర్పిస్తాం. మరి రెడీనా?

ఏమేం కావాలంటే...

ఏదైనా పాత బట్ట, కత్తెర, సూది, దారం, స్కెచ్ పెన్ను, రంగు రంగుల ఈకలు.

ఎలా చేయాలంటే...

ముందుగా మీ చిన్ని చేతిని పాత బట్ట మీద పెట్టాలి. దాని చుట్టూ స్కెచ్ పెన్నుతో గీయాలి. అంటే మీ చేతి ఆకారాన్ని గీస్తున్నారన్నమాట. ఇప్పుడు దాన్ని చక్కగా కత్తిరించుకోవాలి. ఇలా మరొక ప్రింటు కూడా తీసుకొని కత్తిరించుకోవాలి. ఈ రెండు చేతి ముద్రల బట్టను ఒక దాని మీద ఒకటి వుంచాలి. ఇప్పుడు చక్కగా సూది దారంతో రెండు ప్రింట్లు కలుపుతూ కుట్టాలి. అయితే మీ మణికట్టు దగ్గర మాత్రం ఖాళీగా ఒదిలేయాలి. ఇప్పుడు రెండు ముద్రలు కలిపి కుట్టిన చేతిలోకి మీ చిట్టి చేతులు పొనిచ్చి తిరగతిప్పాలి. చేతి ఆకారం చక్కగా కనిపిస్తోందా? ఇప్పుడు దూదిని/ పాత బట్ట ముక్కలను ఆ చేతిలోకి దూర్చాలి. చూడ్డానికి ఒక ఆకారం వచ్చిందా? చివరికి చేతి మణికట్టు దగ్గర కూడా కలిపి కుట్టేయాలి. లోపల దూది వుంది కాబట్టి నిలబెడితే చక్కగా వుంటుంది. ఇప్పుడు చేతి ముద్రలో మన బటన వేలిని సీమకోడి తల లాగా చేయాలి. దీనికి కాగితంతో చిన్న ముక్కు, కళ్లు అతికించాలి. చిన్న చిన్న బట్ట ముక్కలతో కూడా ఈ పని చేయొచ్చు. ఇంక సీమ కోడి రెక్కలు తయారుచేయాలికదా. చేతి ముద్రలో మన వేళ్ల దగ్గర పక్షి ఈకలు అతికించాలి. అంతే సీమ కోడి రెడీ. దీన్ని చక్కగా షోకేస్‌లోనో, టేబుల్ మీదో పెడితే సూపర్‌గుంటుంది. మరి చేసేస్తారా!

దీని పేరేంటి?

ఫ్రెండ్స్! మీకు కనిపిస్తున్న విచిత్ర ప్రాణిని ఎక్కడినుంచి తెచ్చామో చెప్పకోండి? తెలీదా? పోనీ ఈ ప్రాణిలో ఏమేం జంతువుల శరీర భాగాలు కనిపిస్తున్నాయో చెప్పకోండి!



రంగులు వేసేద్దాం

ఎక్కడ దాక్కున్నాయో

నేస్తాలూ! ఇవాళ మీకు ఒక కఠిన పరీక్ష పెడదామనుకుంటున్నాం. అదేంటంటే ఈ బొమ్మలో 10 జీవులున్నాయి. అవి ఎక్కడున్నాయి? వాటి పేర్లేంటో చెప్పాలి. మరి రెడీనా.

జవాబు: కోడి, పావురం, ఖడ్గమృగం, సీతాకోకచిలుక, ఉడుత, కుక్క, కంగారూ, గద్ద, ముంగిస, తాత.

తేడాలు కనిపెట్టాలోచ్



రెండు బొమ్మల్లోనూ ఆరు తేడాలున్నాయి. వాటిని గుర్తించండే.



హ్హా...హ్హా

నా వెనుక...



ఏనుగు: మిత్రమా నన్ను వేటగాళ్లు తరుముతున్నారు. నేనెలా తప్పించుకునేది. మార్గం చెప్పవా?

చీమ: నువ్వేం భయపడకు. నేనున్నాను కదా. నా వెనుక దాక్కో.

100 రూపాయలు!

రాజు: నీ పుట్టిన రోజును ఏమేం గిఫ్టులొచ్చాయి.

రవి: నా పుట్టిన రోజుకు నా ప్రాణ మిత్రుడు డ్రమ్ ప్రజెంట్ చేశాడు. నాకు అదంటే చాలా ఇష్టం.

రాజు: ఎందుకు?

రవి: ఎందుకంటే వాటిని వాయించకుండా ఉండేందుకు మా నాన్న నాకు వారానికి వంద రూపాయలు ఇస్తున్నాడు.



రివైజ్

తండ్రి: ఏంట్రా? ఎందుకు చేతులు పైకెత్తావు?

కొడుకు: నువ్వేకదా స్కూల్లో ఏం చేసినా రివైజ్ చేసుకోమని చెప్పావు.

నిజమైన స్నేహం

ఒకసారి ఒక చీమ ఒక నది ఒడ్డున వెళ్తూ జారి ఆ ప్రవాహంలో పడిపోయింది. ఒడ్డుకు చేరుకోవడానికి విశ్వప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రవాహ ఒరవడికి కొట్టుకుపోసాగింది. అదంతా అక్కడే చెట్టుమీద వున్న ఒక పావురం చూసి ఒక ఆకు తెంపి దాని దగ్గరగా వెళ్లి దానిముందు వదిలిపెట్టింది. ఆ చీమ అతి కష్టంమీద ఆ ఆకు మీదికి ఎక్కి అది ఒడ్డుకు చేరినపుడు తాను కూడా దిగింది. అప్పటి నుండి ఆ రెండూ మంచి స్నేహితులయ్యాయి. కలిసి మెలిసి, ఆడుతూ పాడుతూ, తింటూ తిరుగుతూ హాయిగా వుండసాగాయి. అలా వుండగా ఒకసారి ఒక వేటగాడు అడవిలోకి వచ్చి చెట్టుమీది పావురాన్ని చూసి, దాన్ని చంపడానికి తుపాకి ఎక్కుపెట్టాడు. తన మిత్రునికి కలగబోయే ఆపదను గుర్తించిన చీమ ఆ వేటగాని కాలిమీద కుట్టింది. వాడు "అబ్బా" అని కిందికి చూసేటప్పటికి తుపాకి గురి తప్పింది. తుపాకి మోగిన శబ్దానికి పావురం అక్కడి నుండి ఎగిరిపోయింది.

ఆ తర్వాత చీమ, పావురం అడవిలోపల చాలా దూరంగా, సురక్షిత ప్రదేశానికి వెళ్లిపోయాయి.

మనం ఇతరులకు సాయం చేస్తే మనకు ఎవరైనా సహాయం చేస్తారు.

- మేకల మదన్‌మోహన్





మాటల కోట - 5

రూపకల్పన: వెంకట సుబ్బారావు కావూరి

1		2	3	4		■	5	6
	■	7			■	8	■	
9	10			■	11		■	
12			■	13	■		15	14
■		■	16			■	17	
18		19	■		■	20	■	■
	■		■	■	21		22	
23	24		25	■	26			■
■	27				■	28		

నిలువు

1. ఆరు రుతువుల్లో గజగజ కాలం (4)
2. తీగకు మారు పేరు. ఆమెను గౌరవించి పిలవండి (4)
3. శాంతికి దృశ్యం (3)
4. బాపి ఎగిరిపోయిన ఒకనాటి చిన్నారుల పత్రిక బొమ్మరిల్లు సంపాదకుడు (2)
6. విద్యలేనివాడికి వింతైన తిట్టు (5)
8. ముందస్తుగా, తదుపరి కార్యరూప అంచనా(2)
10. అనురాగమయిని తుంచండి (4)
13. రాత్రి తర్వాత, కక్ష (3)
15. కట్టుబాటు తిరగబడింది (2)
18. చేత రెండు కర్రపుల్లలు పట్టి ఆట, కమ్మని జానపదం పాట (3)
19. బడికి ప్రకృతి చెల్లాచెదురయింది (4)
20. నమ్రత (4)
21. మౌనం కాదు. వినికిడి లోపం కారణంగా కిందనుంచి అసలే లేకపోవటం (2)
22. నిర్దేశిత కాలం (3)
24. చూచు, ప్రసవించు (2)
25. తీరని కోరికల ప్రతిరూపం. నిద్ర తొలిదశలో కనేది. కొందరు నిద్ర పోకుండానూ కిందనుంచి కంటారనుకోండి (2)

అడ్డం

1. శాస్త్రవేత్తలు దీన్ని కిల్‌డ్రింక్ అని తేల్చారు (6)
5. మంది చేసే భోజనంబే అటు ఇటయింది (2)
7. పొట్టు సూక్ష్మదశ, దీనితో సహా తింటే ఎన్నో రోగాలకు విరుగుడు (3)
9. నేరస్తుల నిలయం (4)
11. బాధ (2)
12. ఒడ్డుకు చేరిన ఓడలకు వేసే లంకె (3)
14. కుక్కగారు (3)
16. మంట (3)
17. అమ్మ తర్వాత ఇదే. అదేనండి, తెలుగు ఒకటో తరగతికి వెళ్లండి (2)
18. కాకమ్మ గూట్లో జనించేది. ఉగాది వేళ కూసేది (3)
21. అదిగో, వినపడలా! బడికి వేళయింది (4)
22. నాణాల పుట్టుక ఇక్కడే. కాకపోతే కుంటిదిపోయి, మెలిక వచ్చింది (4)
26. పాత్రపైన ఉండేది (3)
27. కంటిలో బొమ్మ, కకావికలయింది (4)
28. వరుడుకి సహజీవి. ఎందుకో ఎటెటో పోయింది (3)

జవాబు - మాటలకోట 4

1 పు	చ్ఛ	2 ల	3 ప	ల్లి	■	4 మం	దా	5 రం
ల	■	6 క్ష	క	■	7 గ	ది	■	డు
8 కిం	9 ద	■	11 ప	12 న	స	■	13 న	గ
14 త	రి	■	15 క	ల్ల	■	16 పా	ర	■
■	17 ద్రం	18 భ	■	■	19 కం	ద	కం	■
20 భ	■	21 క్ష	మ	■	22 సా	లు	■	23 ట
24 స	డు	కు	■	25 మ	లి	■	26 పా	పా
య	■	డు	■	లి	■	27 మ	ర	ల
28 మ	హా	■	29 స్థా	నం	ప్ర	■	30 డి	జో

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూ్కడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1,
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: డి. సన్ని
చదువు: 4వ తరగతి
వయస్సు: 9 సం॥
స్కూలు: అరవింద పబ్లిక్ స్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు:క్రికెట్, షటిల్ ఆడడం, కలంస్నేహం
చిరునామా: డి. సన్ని
సన్నాఫ్ డి. ప్రభాకర్, ఇం.నెం.10-166, కాలేజి రోడ్, మార్కాపురం, ప్రకాశం.

పేరు: వి. సాయినాథ్
చదువు: 9వ తరగతి
వయస్సు: 14సం॥
స్కూలు: చైతన్య హై స్కూల్
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, కలంస్నేహం చేయడం
చిరునామా: వి. సాయినాథ్
సన్నాఫ్ వి. లక్ష్మీ నరసింహ, ఇంద్రనగర్ కాలనీ, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్

పేరు: డి. ట్వింకిల్ తేజ
చదువు: 7వ తరగతి
వయస్సు: 12సం॥
స్కూలు: జి.పి.గరల్స్ హైస్కూల్
లక్ష్యం : డాక్టర్ కావడం
హాబీలు: పేపర్ చదవడం, కలంస్నేహం చేయడం
చిరునామా: డి. ట్వింకిల్ తేజ
డాటరాఫ్ డి. ప్రభాకర్, ఇం.నెం.10-166, కాలేజి రోడ్, మార్కాపురం, ప్రకాశం.

పేరు: టి. కవిత
చదువు: 5వ తరగతి
వయస్సు: 9సం॥
స్కూలు: ప్రాథమిక పాఠశాల
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: టీవీ చూడడం, పుస్తకాలు చదవడం
చిరునామా: టి. కవిత
డాటరాఫ్ టి. పెంచలమ్మ, కోదండరామపురం, మనుబోలు - 524405, నెల్లూరు.

పేరు: ఎస్. సుష్మ
చదువు: 6వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు : మాస్టర్స్ కాన్వెంట్
లక్ష్యం : డాక్టర్ కావడం
హాబీలు: కోకో, చెస్ ఆడడం, టీవీ చూడడం
చిరునామా: ఎస్. సుష్మ
డాటరాఫ్ ఎస్. గణేష్‌బాబు, మెట్‌పల్లి, కరీంనగర్.

పేరు: ఆర్. పంచారాం
చదువు: 10వ తరగతి
వయస్సు: 15సం॥
స్కూలు: అజాంగంజ్ హైస్కూల్
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: జోక్స్ చదవడం, కలంస్నేహం చేయడం
చిరునామా: ఆర్. పంచారాం
సన్నాఫ్ అంబర్‌సింగ్, ఇంనెం.5-32, ఊట్‌పల్లి, బోధన్, నిజామాబాద్.



ఉప్పు కొటార్లు...

ఉప్పులేని వంటను, హాస్యంలేని జీవితాన్ని ఊహించుకోగలమా!! అసాధ్యం. మనతో అంతగా మమేకమైన పదార్థమది. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలోనూ దీనికి ప్రత్యేకమైన స్థానముంది. ఉప్పుకోసమే దండి సత్యాగ్రహం చేశాం... అలాంటి ఉప్పును తయారు చేసేప్పుడు తీసిన ఫొటోలే ఇవి.